ఆదివారం వార్త ఇంటిల్లిపాదికి వినోదం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha Digital
Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam
21-5-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 109 పేజీలు: 10+4 వెల: 6.50

గాజాలో మారణహోమం: 60 మంది పైగా మృతి
5లో
వక్ఫ్‌సవరణ చట్టంపై 3 అంశాలపైనే విచారణ!

# త్వరలో తెలుగు వర్సిటీ



మంగళవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం దృశ్యం

## హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీని ఎపికి తరలించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం

## స్టడీ సెంటర్ల ఏర్పాటుకు ఓపెన్ వర్సిటీకి అనుమతి

## న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్

## రూ. 30వేల కోట్ల పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు కేబినెట్ ఆమోదం

## రైతుకు గిట్టబాటు ధరపై కేబినెట్ సబ్‌కమిటీ నిరంతర పర్యవేక్షణ: సిఎం చంద్రబాబు

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో సర్వతోముఖాభివృద్ధి పర్చేదిశలో తీసుకునేనిర్ణయాన్ని అమలుచేసే దిశలో కార్యాచరణ ఉండాలని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన కేబినెట్ భేటీలో పలు అంశాలపై చర్చించారు. సచివాలయంలో మొదటి బ్లాక్‌లో మంగళవారం జరిగినసమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చ జరిగింది. నెల్లూరు జిల్లా ముత్తుకూరులో ఎపిఐఐసికి ఉచితంగా 615 ఎకరాల భూ కేటాయింపునకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పారిశ్రామిక పార్కు ఏర్పాటుకోసం ఎపిఐఐసికి భూ కేటాయింపు చేసేప్రతిపాదనకు మంత్రివర్గం అమోదం తెలిపింది. సత్యసాయి జిల్లా తాడిమర్రిలో అదానీ పవర్‌కు 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ హైడ్రోపవర్ ప్రాజెక్టుకు, కడప జిల్లాలోని కొండాపురంలో 1000 మెగావాట్ల పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు ఏర్పాటుకు భూ కేటాయింపునకు నిర్ణయం తీసుకున్నారు. ఎకరా 5 లక్షల రూపాయల చొప్పున భూ కేటాయింపునకు నిర్ణయించారు. 2260 స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ల నియామక నిర్ణయానికి ర్యాటిఫై చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయాన్ని ఎపికి తరలించే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఎపిలోని విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు స్టడీ సెంటర్ల ఏర్పాటుకు అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకీ అనుమతి ఇచ్చారు. అమరావతిలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ద్వారా లీగల్ యూనివర్సిటీ ఏర్పాటు ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపారు. ఎండీయూ వాహనాలను రద్దు చేసి రేషన్ దుకాణాల ద్వారా బియ్యం ఇతర సరుకులు ఇచ్చే ప్రతిపాదనకు కేబినెట్‌లో చర్చించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వద్ద సిటీసైడ్ డెవలప్మెంట్ కోసం 500 ఎకరాలు కేటాయించేలా జీఓఎం చేసిన సిఫార్సుకు కేబినెట్ అమోదం తెలిపింది. ఎపి లెదర్ >>2

# విద్యాభివృద్ధికి పెద్దపీట



మంగళవారం మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు పార్థసారథి, నాదెండ్ల మనోహర్

## రాజమహేంద్రవరంలో తెలుగు వర్సిటీ, ఏలూరు వద్ద ఓపెన్ వర్సిటీ

## ప్రజా పంపిణీ వ్యవస్థలో మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్లు మూసివేత

## కేబినెట్ నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు నాదెండ్ల, పార్థసారథి

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటవుతుందని రాష్ట్ర సమాచారశాఖా మంత్రి కొలుసుపార్థసారథి, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్‌లు తెలిపారు, ఎపి ప్రచార,ప్రసార మాధ్యమాల సమాచార సమావేశ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడతూ పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ చట్టం, 1985 లోని సెక్షన్ 3(2) ప్రకారం ఆంధ్రప్రదేశ్లోని రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికై నోటిఫికేషన్ జారీచేసేందుకు రాష్ట్ర ఉన్నత విద్యా శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పిందని వివరించారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ చట్టం, 1985 (1985 చట్టంనం.27) లోని సెక్షన్ 3(2) ప్రకారం, ఆంధ్రప్రదేశ్ లోని రాజమహేంద్రవరంలో పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేయబడింది, తద్వారా ఈ విషయంలో గతంలో జారీ చేసిన ఆదేశాలను భర్తీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దాని కార్యకలాపాలను ప్రారంభించడానికి వీలు కల్పిస్తుంది.

ప్రధానంగా తెలుగు భాష మరియు సాహిత్యం మరియు ఇతర లక్ష్యాలను అభ్యసించడానికి విద్యార్థుల అవసరాలను తీర్చడానికి ఎపిలో ఉన్న 3 కేంద్రాలను నిర్వహించడానికి పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం అనే పేరు, ఉప శీర్షికతో ఒక తెలుగు విశ్వవిద్యాలయం ఉండాలని రాష్ట్రం కోరుతోందన్నారు. తెలుగు భాషా సాహిత్యం మరియు సంస్కృతిలో ఉన్నత స్థాయి పరిశోధనా కేంద్రంగా పని చేస్తుంది. ఏలూరు సమీపంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేయడానికి నోటిఫికేషన్ జారీ చేసేందుకు రాష్ట్ర >>2

# ఎపిఐసెట్‌లో 95.86% ఉత్తీర్ణత

## క్వాలిఫైయర్స్‌లో బాలికలదే హవా

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఎంబిఎ, ఎంసిఎ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఎపిఐసెట్2025 ఫలితాలు విడుదలయ్యాయి. ఐసెట్ పరీక్ష 34,131 మంది విద్యార్థులు రాయగా 32,719 మంది క్వాలిఫై అయ్యారు. ఈ పరీక్షలో 95.86శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. ఐసెట్‌లో అర్హత సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. విద్యార్థుల ఉజ్వల విద్య భవిష్యత్తుకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఐసెట్‌కు మొత్తంగా 37,572మంది దరఖాస్తు చేసుకున్నారు. తెలుగు రాష్ట్రాల్లో 94 పరీక్ష కేంద్రాల్లో మే 7న ఐసెట్ నిర్వహించగా.. 34,131మంది పరీక్షకు హాజరయ్యారు. ఐసెట్‌లో 32,719మంది క్వాలిఫైఅయ్యారు. వీరిలో 15,176మంది అబ్బాయిలు, 17,543మంది అమ్మాయిలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.ఫలితాలు సంబంధిత వెబ్‌సైట్.వాట్సప్ గవర్నెన్స్ నం. 9552300009లో అందుబాటులో ఉన్నాయి. మనోజ్ మేకా (విశాఖ) అత్యధిక మార్కులతో ఒకటో ర్యాంకు సాధించగా.. ఆ తర్వాత ర్యాంకుల్లో ద్వారకచర్ల సందీప్ రెడ్డి (వైఎస్ఆర్ కడప), ఎస్. కృష్ణసాయి (ఎన్‌టీఆర్ జిల్లా), వల్లూరి సాయిరాం సాత్విక్ (హైదరాబాద్), రేవూరి మాధుర్య (గుంటూరు), షేక్ బషీరున్నీషా (అనకాపల్లి), వి. అజయ్ కుమార్ (తిరుపతి), భీశెట్టి హరి వెంకటప్రసాద్ (తూర్పు గోదావరి), ఎస్. గణేశ్‌రెడ్డి (విశాఖ), మహేంద్ర సాయి చామా (తిరుపతి) సాధించారు.



మంగళవారం హోస్పేటలో హక్కుదారులకు భూమి పట్టాలు వితరణ చేస్తున్న రాహుల్‌గాంధీ, కర్ణాటక సిఎం సిద్ధరామయ్య, ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, డిసిఎం డి.కె.శివకుమార్లు

# 6వ గ్యారెంటీగా భూపట్టాల పంపిణి

## హోస్పేట సమర్పణ సంకల్ప సమావేశంలో రాహుల్‌గాంధీ

**బళ్లారి, మే20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయినసందర్భంగా విజయనగర జిల్లా హోస్పేటలో సమర్పణ సంకల్ప సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎఐసిసి అధినేత రాహుల్‌గాంధీ, ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, డిసిఎం డి.కె.శివకుమార్‌లుహాజరయ్యారు. బళ్లారి, విజయనగర, కొప్పళ, దావణగెరె జిల్లాల నుంచి లక్షలాది సంఖ్యలో ప్రజలు హాజరుకావడం విశేషం. ఈ సమావేశంలో మాట్లాడిన లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ రాష్ట్రంలో పంచగ్యారంటీ యోజనలను సమర్థవంతంగా ఆచరణలోకి తెచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 6వ గ్యారంటీ యోజనగా భూ హక్కును కల్పించే భూమిగ్యారంటీని జారీలోకి తెచ్చిందన్నారు. సుమారు లక్షమందికి భూహక్కుదారులకు ఈ సమావేశంలో వారి పేరిట పట్టాలుగా చేసి పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. అలాగే >>2

# అన్యమత ఉద్యోగులకు విఆర్‌ఎస్

## రూ.5లక్షలు అదనంగా చెల్లించేందుకు ఆమోదం

## ఆ 29మందిని సాగనంపేందుకు టిటిడి నిర్ణయం

## రూ. 10కోట్లతో అనంతవరం వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధి



మంగళవారం అన్నమయ్యభవనంలో ధర్మకర్తలమండలి సమావేశం దృశ్యం

**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో తిరుమల,తిరుపతిలోని పలు కీలకవిభాగాల్లో పనిచేస్తున్న హిందూయేతర (అన్యమతస్తుల)ఉద్యోగులను స్వచ్ఛంద పదవీవిరమణ చేయించాలని సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటికే ప్రాథమికంగా గుర్తించిన ఉద్యోగులు గాక ప్రధానంగా పద్ధతి మార్చుకోని అన్యమతం ఆచరిస్తున్న 29మంది ఉద్యోగులను స్వచ్ఛంద పదవీవిరమణ చేయాలని, దీనికి అంగీకరించే వారికి అదనంగా 5లక్షలరూపాయలు చెల్లించడానికి నిర్ణయించారు. ఇందుకు అంగీకరించని వారిని అలా విఆర్‌ఎస్ ఇవ్వకుంటే రానున్న బోర్డు సమావేశంలో చర్చించి తదుపరి చర్యలు తీసుకునేందుకు అడుగేయనున్నారు.అంతేగాక ఈ విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునుండి అందే ఆదేశాల మేరకు తగిన నిర్ణయం ఉంటుందనేది టిటిడి అధికారుల వెల్లడించారు. మంగళవారం ఉదయం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, దేవాదాయశాఖ కార్యదర్శి వి.వినయ్‌చంద్, బోర్డు సభ్యులు పాల్గోన్నారు.తిరుమల,తిరుపతిలోనేగాక ఇతర ప్రాంతాల్లోని టిటిడికి చెందిన పలు విభాగాల్లో సుమారు 300మందివరకు అన్యమతస్తులు సేవలందిస్తున్నారనేది సమాచారం. గతంలో విజిలెన్స్ విభాగం అందించిన నివేదికలు. అయితే ఇందులో ప్రధానంగా 29మందిని గుర్తించిన టిటిడి అధికారులు ఆ దిశగా వారిని సాగనంపేందుకు తుదినిర్ణయం తీసుకున్నారు.ఆయా ఉద్యోగులను ఏకంగా ఇళ్లకే పంపించాలని బోర్డు సంచలన నిర్ణయం తీసుకుని ఆమోదించింది. ఇక భక్తుల సేవలో తిరుమలలో వ్యాపారాలు చేసుకుంటున్న హోటళ్లు,ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల నిర్వాహకులు ఆహారపదార్థాలు నాణ్యత లేకుండా తయారుచేస్తూ వడ్డిస్తున్నారనే భక్తులఫిర్యాదులపైకూడా టిటిడి బోర్డు స్పందించింది. లక్షమంది వరకు రోజువారీగా తిరుమలకు వస్తున్న భక్తులు చాలావరకు కొండపై హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల్లో తయారుచేసి వడ్డించే ఆహారపదార్థాలు స్వీకరిస్తున్నారు. ఏదో ఒకరోజు ఇలా వచ్చాంకదా అని యాత్రికులు కూడా ధరలతో సంబంధం లేకుండా ఇష్టమొచ్చిన, నచ్చిన ఆహారపదార్థాలు భోంచేస్తున్నారు. యాత్రికులు ఒకపూట భోంచేసి వెళ్లిన వాళ్లు మళ్లీ ఏడాదికో, రెండేళ్లకో తిరుమలకు వస్తారు. ఇక్కడ యాత్రికులకు రుచికరంగా, నాణ్యతతో ఆహార పదార్థాలు, తినుబండారాలు తయారుచేయాలనేది టిటిడిఅదనపు ఇఒ వెంకయ్య చౌదరి తీసుకున్న కీలక నిర్ణయం. ఆ దిశగా ఉత్తరభారతదేశ ఆహారపదార్థాలైన చైనీస్‌వంటకాలను కూడా నిషేధించారు. కొండపై హోటళ్లలో నూడిల్స్, గోబీ, చైనీస్ వంటకాలు లేకుండా ఆదేశాలిచ్చారు. ఈ నేపథ్యంలో ఇప్పుడు తిరుమలలో హోటళ్లు నాణ్యతగా ఉన్న ఆహారపదార్థాలు వడ్డించేలా, రుచిగా శుచిగా ఉండేలా చూడాలని సూచించారు. హోటళ్ళలో వండిన అల్పాహారం ఇడ్లీ,దోస,పూరీలు, పులిహోర, లెమన్‌రైస్, వడలు, సాంబారు తదితర >>2

# రోహింగ్యాల వలసలతో నిరుద్యోగం



## అంతర్గత భద్రతకు ప్రమాదం: డి.సిఎం పవన్

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** సరిహద్దుల్లో సైనికులు ఎంత భద్రంగా దేశాన్ని రక్షిస్తున్నారో, దేశం లోపల అంతర్గత భద్రతలో పోలీసుశాఖ కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండటం కీలకమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. దీనిపైనే రాష్ట్ర పోలీసులను, పరిపాలన సిబ్బందిని అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేస్తూ లేఖ రాశానన్నారు.దక్షిణాది రాష్ట్రాలు ఉగ్రవాదుల సున్నితమైన లక్ష్యం అని గతంలో జరిగిన కిరాతక దాడుల్లో తేలింది. కోయంబత్తూరు, హైదరాబాద్ ప్రాంతాల్లో జరిగిన ఉగ్రదాడులు తల్చుకుంటే ఇప్పటికీ గుండె తరుక్కుపోతుందని చెప్పారు. సరిహద్దుల్లో భద్రతా సిబ్బంది ఎంత అప్రమత్తంగా ఉంటారో, రాష్ట్ర పోలీసులుకూడా అంతర్గత భద్రతపై అంతే సీరియస్‌గా దృష్టి సారించాలని స్పష్టం చేశారు. మంగళవారం ఉపముఖ్యమంత్రి పవన్ విజయవాడ విమానాశ్రయంలో జాతీయమీడియాతో మాట్లాడారు.



# త్వరలో విజయవాడ - బెంగళూరు మధ్య వందేభారత్ రైలు

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రయాణికులకు ఇండియన్ రైల్వే.. గుడ్ న్యూస్ చెప్పింది. త్వరలో విజయవాడ - బెంగళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ నడిపేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే ప్రతిపాదనలను సిద్ధం చేసింది. షెడ్యూల్‌తోపాటు ప్రయాణ సమయం తొమ్మిది గంటలుగా రైల్వే శాఖ నిర్ణయించింది. దీంతో ప్రయాణికులకు దాదాపు మూడు గంటల ప్రయాణ సమయం ఆదా అవుతుంది.. ఈ వందే భారత్ రైలు బెంగళూరు వెళ్లేవారితో పాటు తిరుపతి వెళ్లే ప్రజలకూ ఉపయోగపడనుంది. మొత్తం 8 బోగీల్లో 7 ఏసీ ఛైర్‌కార్, ఒకటి ఎగ్జిక్యూటివ్ ఛైర్‌కార్ ఉండనున్నాయి. విజయవాడ - బెంగళూరు మధ్య వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలు (20711) మంగళవారం మినహా వారానికి ఆరు రోజులు రాకపోకలు సాగించనుంది. ఈ రైలు విజయవాడలో ఉదయం 5.15 గంటలకు బయలుదేరి తెనాలి 5.39, ఒంగోలు 6.28, నెల్లూరు >>2

# రాష్ట్రంలో విలువల్లేని పాలన

## యధేచ్ఛగా సాగుతున్న కేసులు, అరెస్టుల పర్వం

## ప్రజా ప్రతినిధుల సమావేశంలో మాజీ సిఎం జగన్



**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిది:** రాష్ట్రంలో రాక్షస పాలన సాగుతోందని మనం రాక్షస యుగంలో ఉన్నామని మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆరోపించారు.చంద్రబాబు పాలనలో రాజకీయాల నైతికంగా పతనం అయ్యాయని స్పష్టం చేశారు. చంద్రబాబు పరిపాలనలో యథేచ్ఛగా కేసులు, అరెస్టుల పర్వం కొనసాగుతోందన్నారు. వాటికి భయపడాల్సిన అవసరం లేదని.. అలాంటి వారే ఇప్పుడు రాజకీయాలు చేయగలరని, రాజకీయాల్లో మనుగడ కొనసాగించగలరని ఆయన తెలిపారు. కోనసీమ జిల్లా రామచంద్రాపురం మున్సిపాలిటీ, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మున్సిపాలిటీ, పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం యలమంచిలి మండలం, శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలం, గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ (జివిఎంసి)కి చెందిన వైఎస్సార్సీ ప్రజాప్రతినిధులతో వైయస్ జగన్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మీ అందరితో ఈరోజు సమావేశంకావడం ఎంతో సంతోషకరం. ఎలాంటి పరిస్థితుల మధ్య మనం ప్రయాణం చేస్తున్నామో నాకంటే మీకే బాగా తెలుసు. మనం రాక్షసయుగంలోఉన్నాం. కలియుగంలో అంటే చంద్రబాబు యుగంలో రాజకీయాలు చేయాలంటే.. కేసులు వేసినా భయపడొద్దు. జైళ్లకు పంపినా, చంద్రబాబు నిన్ను ఎదుర్కొంటాం అని గట్టిగా అంటేనే, అలా ఉండగలిగినప్పుడే రాజకీయాల్లో ఉండగలం. రాజకీయాలు చేయగలం. అదే ఈ కలియుగంలో మనం నేర్చుకుంటున్న పాఠం. ఆ విధంగా ఈరోజు రాజకీయాలు తయారయ్యాయి. నాడు ఏనాడూ గతి తప్పలేదున్నారు.చంద్రబాబు ఈరోజు చేస్తున్న రాజకీయంలో కనీసం ఒక శాతం కూడా మనం చేయలేదు. ఏ ఒక్కరినీ ఇబ్బందిపెట్టే ప్రయత్నంచేయలేదు. నాడు స్థానిక ఎన్నికల్లో >>2



మంగళవారం షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో టెన్త్‌లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులతో మంత్రి లోకేష్

# స్కూలు పరీక్షలా! అసెంబ్లీలో ప్రశ్నలా?

## ఏది కష్టం?: ప్రశ్నించిన విద్యార్థులు

## ఆసక్తికరమైన జవాబిచ్చిన మంత్రి లోకేష్

## చంద్రబాబు స్ఫూర్తితోనే రాజకీయాల్లోకి

## ఉన్నత స్థానం చేరాలంటే కష్టపడి పనిచేయాలి

**విజయవాడ,మే20, ప్రభాతవార్త ప్రతినిధి:** విద్యార్థులేప్పుడు చురుకుగా,చలాకీగా ఆలోచించాలని మానవ వనరుల శాఖా మంత్రి నారా లోకేష్ అన్నారు. షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో పదోతరగతి ఉత్తమ విద్యార్థులకు సత్కార కార్యక్రమం సందర్భంగా విద్యార్థులు అడిగిన పలు సరదా ప్రశ్నలకు మంత్రి లోకేష్ ఉత్సాహంగా సమాధానాలిచ్చారు. మీకు స్కూలులోపరీక్షలు కష్టంగా ఉండేవా, అసెంబ్లీలో సభ్యులు అడిగే ప్రశ్నలు కష్టమా అని చీరాలకు చెందిన సంతోష్ ప్రశ్నించగా, >>2

## తిరువూరు మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు కీలక ఆదేశాలు

**విజయవాడ,మే20,ప్రభాతవార్త ప్రతినిధి:** తిరువూరు మున్సిపల్ ఎన్నికపై హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అరగంటలో భద్రతా ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. డిసిపి స్థాయి అధికారితో కౌన్సిలర్లకు భద్రత కల్పించాలని సూచించింది. తిరువూరు మున్సిపల్ ఎన్నికపై వైసిపి హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేసింది. వైసిపి కౌన్సిలర్లకు భద్రత కల్పించాలని పేర్కొంది. ఈ పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు అరగంటలో డిసిపి స్థాయి అధికారితో వైసిపి కౌన్సిలర్లకు భద్రత కల్పించడమే కాదు, తక్షణమే ప్రశాంత ఎన్నికలకు చర్యలు చేపట్టాలని ఆదేశించింది.



సరస్వతీ పుష్కరాల సందర్భంగా తెలంగాణలోని కాళేశ్వరంలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

## నేటినుండి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ వద్ద పిసిసి ఛీఫ్ షర్మిల ఆమరణ దీక్ష

**విజయవాడ, మే 20, ప్రభాతవార్త :** విశాఖ ఉక్కుఫ్యాక్టరీ వద్ద ఎపిసిసి ప్రెసిడెంట్ షర్మిలమ్మ నేడు చేపడుతున్న ఆమరణ దీక్షకు మద్దతు పలకాలని ఎపిసిసి పత్రికాముఖంగా పౌరసమాజం, వివిధ రంగాల ప్రజలను కోరింది. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీలో ఇప్పటికే తొలగించిన 2వేల మంది కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని, పర్మినెంట్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన 8నెలల జీతాలు చెల్లించాలని తాము పలుమార్లు రాష్ట్ర ముఖ్యమంత్రికి తీసుకొచ్చినా ఎటువంటి ప్రయోజనం లేకపోవడంతో తాము ఈ దీక్ష చేపడుతున్నట్లు ఎపిసిసి ఉపాధ్యక్షుడు కొలనుకొండ శివాజి తెలిపారు.

## టిడిపి మహానాడుకు 19 కమిటీల ఏర్పాటు

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** మహానాడు నిర్వహణకు తెలుగుదేశం పార్టీ 19 కమిటీలను నియమించింది. పార్టీలోని ముఖ్య నేతలతో కమిటీని ఏర్పాటు చేసింది. పల్లా శ్రీనివాస్, బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో ఆహ్వాన కమిటీ నారా లోకేశ్ నేతృత్వంలో సమన్వయ కమిటీ ఏర్పాటు చేశారు. యనమల ఆధ్వర్యంలో తీర్మానాలు, అచ్చెన్న నేతృత్వంలో వసతి ఏర్పాటు రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో సభ నిర్వహణ, బీసీ జనార్ధన్‌రెడ్డి నేతృత్వంలో భోజనాల కమిటీలను ఏర్పాటుచేశారు. ఒక్కో కమిటీలో 10నుంచి 20మందినేతలకు చోటు కల్పించారు. కడప వేదికగా ఈనెల 27,28, 29 తేదీల్లోమహానాడు నిర్వహించనున్నారు.

## ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులకు సిఎం ఘన నివాళి

**విజయవాడ,మే20,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆంధ్ర కేసరి, దివంగత సిఎం టంగుటూరి ప్రకాశం పంతులుకు నివాళి అర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు సిఎం చంద్రబాబు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, ఆంధ్ర రాష్ట్ర ప్రథమ ముఖ్యమంత్రి టంగుటూరి ప్రకాశంపంతులు వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. నిరుపేద కుటుంబంలో పుట్టి రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగావెలుగొంది ఆంధ్రకేసరిగా కీర్తిప్రతిష్ఠలు పొందిన ఆ మహనీయుడు మనందరికీ స్ఫూర్తి ప్రదాత. మద్రాసులో సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలో పాల్గొని బ్రిటీష్ తుపాకీకి గుండెను చూపిన ఆయన సాహసం ఎన్నటికీ మరువలేం. టంగుటూరి ప్రకాశం పంతులు త్యాగం ఆదర్శవంతం. ఆయనకుమరొక్కమారు ఘననివాళి ఘటిస్తున్నాను అని సిఎం చంద్రబాబు తెలిపారు.



మంగళవారం న్యూఢిల్లీలోని భారత్ మండపంలో సిసిఐ వార్షికోత్సవాలలో పాల్గొన్న కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# త్వరలో తెలుగు వర్సిటీ

>> ఫుట్ వేర్ పాలసీ 4.0కి కేబినెట్ ఆమోదం తెలిపింది. పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డులో ఆమోదించిన 11 సంస్థలకు సంబంధించిన పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం లభించింది. 30 వేల కోట్ల వరకూ పెట్టుబడులు, 35 వేల ఉద్యోగాల కల్పనకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేబినెట్‌లో రైతుల సమస్యలపై సుదీర్ఘ చర్చజరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది వివిధ పంటల దిగుబడులు పెరిగాయని అధికారులు వివరించారు. అంతర్జాతీయ పరిణామాలు, దేశవిదేశాల్లో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల కారణంగా వివిధ పంటల ధరలపై ప్రభావం పడిందని మంత్రివర్గం అభిప్రాయపడింది. మిర్చి, పొగాకు, ఆక్వా, కోకో, చెరుకు, మామిడి వంటి పంట ఉత్పత్తుల ధరలు తగ్గడానికి గల కారణాలు అధికారిక నివేదికలను అనుసరించి వ్యవసాయమంత్రి అచ్చెన్ననాయుడు వెల్లడించారు. ఇందులో ప్రధానంగా పొగాకు ధర పతనం కావడంపై ముఖ్యమంత్రి అసహనం వ్యక్తం చేశారు. గిట్టుబాటు ధర వచ్చేలా చూసి, రైతుల్లో అధికారులు నమ్మకం నింపాలని, ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురాకుండా చూడాలని స్పష్టం చేశారు. పొగాకును నాణ్యత ఆధారంగా క్వింటాల్‌కు రూ.12,500కు కంపెనీలు కొనుగోలు చేయాలి. రైతుల ఇళ్లల్లోనూ, పొలాల్లోనూ ఎక్కడా పొగాకు నిల్వలు కొనుగోళ్లు జరగకుండా మిగిలిపోకూడదని.. తక్షణం కంపెనీలు కనీస మద్దతు ధరకు కొనుగోళ్లు చేసి అవసరమైతే గోడౌన్లలో నిల్వ ఉంచుకోవాలని సూచించారు. కొనుగోళ్లు ఏస్థాయిలో జరుపుతున్నారు, ఎంతమేర ధర చెల్లిస్తున్నారు... అనే నివేదిక సోమవారం కల్లా ఇవ్వాలని ఆదేశించారు. అత్యధిక ధరలు ఆశ చూపించి రైతులు పొగాకు సాగు చేసేలా చేస్తున్న కంపెనీలు, తీరా పంట చేతికి వచ్చేసరికి అమాంతం ధరలు తగ్గించడం సరికాదన్నారు. ప్రస్తుతం నెలకొన్న సమస్యను అధిగమించాలంటే బైబ్యాక్ పాలసీ ఉత్తమమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అలాగే క్రాప్ రీషెడ్యూల్ చేయాలని, దీనికి యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. కోకో పంట గిట్టుబాటు ధరపైనా మంత్రిమండలిలో ముఖ్యమంత్రి చంద్రబాబు చర్చించారు. కోకో గింజలను కిలోకు రూ.500 ధరకు తగ్గకుండా కొనుగోలు చేయాలని మాండలీజ్ సంస్థకు సూచించారు. రైతుల్ని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. వ్యవసాయ దిగుబడులు, గిట్టుబాటు ధరలు, నిత్యావసరాల ధరలపై ఆరుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ నిర్ణయించింది. రైతులకు గిట్టుబాటు ధర దక్కేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేబినెట్ సబ్ కమిటీ నిరంతర పర్యవేక్షణ చేయనుంది. కేబినెట్ సమావేశంలో 45 నిమిషాలు వ్యవసాయరంగం, అన్నదాతల కష్టాలు, మార్కెటింగ్‌పై చర్చ జరిగింది. రైతులకు స్వాంతన చేకూరేలా, క్షేత్ర స్థాయిలో ఫలితాలు కనిపించేలా ప్రభుత్వ చర్యలు ఉంటాయని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇటీవల 6వ ఎస్ఐపిబి సమావేశంలో 19 ప్రాజెక్టులకు ఆమోదం తెలిపారు. వీటికి సంబంధించి రూ. 33 వేల కోట్లకు పైగా పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. ఎనర్జీ, టూరిజం, ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో ఈ పెట్టుబడుల ద్వారా దాదాపు 35 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

**లిక్కరు స్కామ్ ఎవ్వరు మాట్లాడ వద్దు**

మద్యం కుంభకోణం దర్యాప్తులో ఎవరు మాట్లాడవద్దని.. అనవసరంగా మాట్లాడితే మరో రకంగా వెళ్తుందని మంత్రులకు సీఎం తెలిపారు. సిట్ నిష్పక్షపాతంగా దర్యాప్తు చేస్తోందని... వాళ్ళ పని వాళ్లని చూసుకోనివ్వాలన్నారు. మద్యం కుంభకోణంపై పత్రికల్లో వచ్చిన వార్తలు చూసి ఎవరు మాట్లాడవద్దని సిఎం స్పష్టం చేశారు.

వచ్చే కేబినెట్ సమావేశంలో ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తి అవుతున్న సందర్భంగా సాధించిన విజయాలు, ప్రజలు మనోభావాలపై చర్చిద్దామని సీఎం అన్నారు. పంటలకు ఈ సారి ధరలు తగ్గాయని.. మానిటర్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. వైజాగ్ డిప్యూటీ మేయర్ ఎన్నిక వాయిదా పడటంపై మంత్రి స్వామిని సీఎం ప్రశ్నించారు. అలా జరగకుండా చూడాలని సీఎం కోరారు. రేషన్ సరఫరాకు ఎండీయూ వాహనాలను కేబినెట్ రద్దు చేసింది. వీటిపై తీసుకున్న రుణాలను ప్రభుత్వం చెల్లించి వాహనాల యజమానులకు ఇచ్చేయాలని నిర్ణయించింది. బియ్యం ఇచ్చే రోజు మినహా మిగతా రోజుల్లో వాళ్ళే వాడుకుంటున్నారని... ఇకపై రేషన్ బియ్యం రేషన్ దుకాణాల్లోనే ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. వికలాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు ఇంటికి వెళ్ళి బియ్యం ఇవ్వాలని సిఎం ఆదేశించారు. రేషన్ స్థానంలో నగదు ఇస్తే ఎలా ఉంటుంది అనే అంశంపై కూడా కేబినెట్‌లో చర్చకు వచ్చింది. విశాఖ డిప్యూటీ మేయర్‌తో పాటు పలు చోట్ల ఛైర్మన్,ఉప ఛైర్మన్ ఎన్నిక వాయిదా సరికాదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. మంత్రి వర్గ సమావేశం అనంతరం తాజా రాజకీయ అంశాలపై మంత్రులతో చంద్రబాబు చర్చించారు. బియ్యం ఇచ్చే రోజు తప్ప రేషన్ వాహనాల వల్ల ఉపయోగం లేదని మంత్రులు అభిప్రాయపడ్డారు. వికలాంగులు, వృద్ధులకు ఇళ్ళ వద్దనే రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. మిగిలిన వారికి రేషన్ దుకాణాల ద్వారానే ఇకపై బియ్యం పంపిణీ చేయాలని ఆదేశించారు.వాహనాల ద్వారా రేషన్ సరఫరా వల్ల స్మగ్లింగ్‌కు అవకాశం ఇస్తూ పథకం దుర్వినియోగం జరుగుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. దుకాణంలో ఎప్పుడు కావాలంటే అప్పుడు రేషన్ తీసుకునే అవకాశం ఉంటుందని మంత్రులు తెలిపారు.

# వందేభారత్ రైలు

>> 7.43, తిరుపతి 9.45, చిత్తూరు 10.27, కాట్పాడి 11.13, కృష్ణరాజపురం 13.38, ఎస్ఎంవీటీ బెంగళూరు 14.15 గంటలకు చేరుతుంది. తిరుగు ప్రయాణంలో అదే రోజు (20712) బెంగళూరులో మధ్యాహ్నం 14.45 గంటలకు ప్రారంభమై కృష్ణరాజపురం 14.58, కాట్పాడి 17.23, చిత్తూరు 17.49, తిరుపతి 18.55, నెల్లూరు 20.18, ఒంగోలు 21.29, తెనాలి 22.42, విజయవాడ రాత్రి 23.45 గంటలకు చేరుకోనుంది.

# విలువల్లేని పాలన

>> అన్నీ మనం గెల్చాం. కేవలం రెండు మున్సిపాలిటీల్లో మనం ఓడిపోయాం.తాడిపత్రి మున్సిపాలిటీలో మనకు 16 మంది కౌన్సిలర్లు ఉంటే, టిడిపికి 18 మంది ఉన్నారు. ఇద్దరిని లాగుదామని, మన ఎమ్మెల్యే అంటే, నేను వద్దన్నాను. ఎమ్మెల్యేను హౌజ్ అరెస్టు చేయించి, ఛైర్మన్ ఎన్నిక నిర్వహించాను. అదీ మనం చేసిన విలువలతో కూడిన రాజకీయం. జగనన్నకు చెబుతాం అని కార్యక్రమం పేరుతో ఒక నెంబర్ ఇచ్చాను. దానికి ఎవరు ఫోన్ చేసినా, వెంటనే స్పందించి, సమస్యలు పరిష్కరించాం. అలాగే స్పందన అనే కార్యక్రమం వారం వారం నిర్వహించాం. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాం. కలెక్టర్లు, మండల స్థాయిలో కూడా ఆ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా, నేరుగా సిఎంఒ ఫాలోఅప్ చేసేది. అప్పుడు ఎక్కువ సమస్యలు టిడిపి వారివే పరిష్కారమయ్యాయి. పట్టపగలు ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందన్నారు. ఆరోజు కులం, మతం, రాజకీయం చూడకుండా మనం పాలించాం. అదే ఈరోజు పట్టపగలు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. ఈరోజు తిరువూరు చూసినా, ఎక్కడైనా అదే రాజకీయం. తిరువూరులో 20 మంది కౌన్సిలర్లలో 17 మంది వైయస్సార్సీకి చెందిన వారు. టిడిపి నుంచి ముగ్గురే ఉన్నా, బలవంతంగా లాగే ప్రయత్నం చేస్తున్నారు. 5గురిని లాగారు. అయినా ఆ ఎన్నికలో మనమే గెలవాలి. ఎందుకంటే మన బలం 12. టిడిపికి కేవలం 8 మంది మాత్రమే ఉన్నారు. టిడిపికి బలం లేకపోయినా, పదవి కోసం దారుణంగా వ్యవహరిస్తున్నారు. అదికూడా జరగకుండా పోలీసుల సహాయంతో ఎన్నిక జరగకుండా చూస్తున్నారు. మన నాయకులను హౌజ్ అరెస్టు చేశారు. టిడిపి వారందరినీ రోడ్ల మీదకు వదిలారు. ఈరోజు కోర్టులో హౌజ్ మోషన్ మూవ్ చేశాం. పోలీసు బందోబస్తు కోరాం. ఎన్నికల జరగకుండా చూస్తున్నారు. నరసారావుపేటలో మొత్తం 17 గెల్చాం. కానీ వారిలో కొందరిని లాక్కున్నారు. దీంతో మనకు 13 మంది సభ్యులుఉండగా, టిడిపికి కేవలం ముగ్గురే ఉన్నారు. ఒకరు చనిపోయరు. కోరం లేకపోయినా గెల్చామని ప్రకటించుకున్నారు. కారంపూడిలో మొత్తం 14 వైయస్సార్సీ గెలిస్తే, ఆరుగురిని లాగారు. అయినా అక్కడ మన బలం 8 కాగా, టిడిపికి ఆరుగురు మాత్రమే ఉన్నారు. అయినా అక్కడా కోరం లేకపోయినా గెల్చినట్లు ప్రకటించారు. చివరకు కుప్పంలోనూ అదే పరిస్థితి. కుప్పం మున్సిపాలిటీ, రామకుప్పంలోనూ అదే పరిస్థితి.రాప్తాడు నియోజకవర్గంలోని రామగిరిలో వైయస్సార్సీ 9 గెలిస్తే, టిడిపి 1 మాత్రమే గెల్చింది. అయినా ఛైర్మన్ ఎన్నికలో అక్రమాలు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ఎందుకీ రాజకీయాలు? సిఎం స్థాయిలోనే అక్రమాలు చేస్తే ఎలా? ఒక పార్టీ మీద గెల్చినప్పుడు, వారిని లాక్కోవడం ఏమిటి? సిఎంగా ఉన్న వ్యక్తే ప్రజాస్వామ్యాన్ని కాపాడకపోవడం, పోలీసులను పెట్టి భయపెట్టడం ఏమిటి? మన పార్టీ నుంచి ముగ్గురిని లాక్కున్నారు. అయినా మనకు ఇంకా ఆరుగురు ఉన్నారు. మనదే మెజారిటీ. ఎన్నిక పెడితే మనమే గెలుస్తాం. అయినా దౌర్జన్యం చేసి, కోరం లేదని చెప్పి, ఎన్నిక గెల్చే ప్రయత్నం చేస్తున్నారు.పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గం, యలమంచిలి. అక్కడ వైయస్సార్సీ 14. టిడిపి 4గెల్చింది. ఒకరిని లాక్కున్నారు. మిగతావారు గట్టిగా నిలబడడంతో, ఏంచేయలేక వదిలేశారు. మామూలుగా ప్రభుత్వ వ్యతిరేకత అనేది ఏడాది తర్వాత కొంత వస్తుంది. కానీ, చంద్రబాబు ప్రభుత్వానికి ఏడాదిలోనే ప్రజా వ్యతిరేకత చాలా తీవ్ర స్థాయిలో ఉంది. ప్రజలు ఆయన్ను తీవ్రంగా ద్వేషిస్తున్నారు. కారణం, ఎన్నికల ముందు అడ్డగోలు హామీలు ఇచ్చాడు. జగన్ ఇచ్చినవన్నీ ఇవ్వడమే కాకుండా, ఇంకా మూడు ఎక్కువ ఇస్తానన్నాడు. కానీ, ఏదీ నిలబెట్టుకోలేదు. ఇప్పటికీ సంవత్సరం అయిపోయింది. అందుకే ఆయన ప్రభుత్వంపై అంత వ్యతిరేకత వచ్చిందని జగన్ అన్నారు. ఎవరు మాట్లాడినా,గొంతు విప్పినా, వారి గొంతు నొక్కుతున్నారు. మ్యానుఫ్యాక్చర్ విట్నెస్ సృష్టిస్తున్నారు. అంటే నేరంతో ఒక మనిషికి సంబంధం ఉండదు. వారు ఏం చేస్తున్నారంటే.. వారికి సంబంధించిన ఒక వ్యక్తిని ఏర్పాటు చేస్తున్నారు. ఆయన్ను అప్రూవర్ అంటున్నారు. ఆయనతో ఇష్టం వచ్చినట్లు మాట్లాడిస్తున్నారు. ఒక మ్యానుఫ్యాక్చర్ ఎవిడెన్స్ క్రియేట్ చేస్తున్నారు. ఆ మనిషితో, ఈ మనిషి పేరు చెప్పిస్తున్నారు. ఈ మనిషిని అరెస్టు చేస్తున్నారు. చరిత్రలో గతంలో ఏనాడూ ఇలాంటివి జరగలేదు. ఒక తప్పుడు సంప్రదాయానికి ఈ పెద్దమనిషి చంద్రబాబునాయుడు ఈరోజు బీజం వేస్తున్నారు.ప్రతి నియోజకవర్గంలో పాత కేసులు తిరగ తోడుతున్నారు. మన ఎమ్మెల్యే అభ్యర్థిని ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. చురుగ్గా పని చేస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులను ఇరికిస్తున్నారు. ఎవ్వరినీ వదిలి పెట్టకుండా తప్పుడు కేసులు పెడుతున్నారు. కచ్చితంగా ప్రజలు ఇందుకు తగిన గుణపాఠం చెబుతారన్నారు అన్నారు.

# స్కూలు పరీక్షలా! అసెంబ్లీలో ప్రశ్నలా?

>> పరీక్షలు రాయడం, అసెంబ్లీలో సమాధానాలు చెప్పడం రెండూ కష్టమైనవే. అయితే అసెంబ్లీ ప్రశ్నలను ఎదుర్కోవడం పూర్తిగా భిన్నమైనది. ప్రతిపక్షం సభలో లేకపోయినప్పటికీ అధికారపక్షం సభ్యులు ప్రతిపక్షం కంటే కష్టమైన ప్రశ్నలు అడుగుతున్నారని అన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ప్రతిరోజూ తనకు మూడు ప్రశ్నలు వచ్చాయని, వాటికి సమాధానం చెప్పేందుకు ఎంతో ప్రిపేర్ కావాల్సి ఉంటుందని తెలిపారు. స్కూల్ డేస్‌లో నేను లాస్ట్ బెంచి అని, తమది అల్లరి బ్యాచ్ అని సరదాగా సమాధానమిచ్చారు. మీకు ఇష్టమైన కొటేషన్ ఏమిటని ఒక విద్యార్థి ప్రశ్నించగా చంద్రబాబుగారి "డేర్ టు డ్రీమ్... స్ట్రైవ్ టు ఎచీవ్" అనే కోట్ తమకు ఇష్టమైనదని చెప్పారు. రాజకీయాల్లో ఎవరి నుంచి స్ఫూర్తి పొందారని మరో విద్యార్థి అడిగిన ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ..."ఓటమి తర్వాత 2005లో చంద్రబాబుగారితో హైదరాబాద్‌లో ఓ ఫంక్షన్‌కి వెళ్లాను... బాబుగారిని చూడగానే ఆయన గౌరవార్థం అక్కడ ఉన్న 5వేలమంది లేచినిలబడ్డారు. రాజకీయాల్లో మంచిచేస్తే ప్రజల్లో గౌరవం ఎల్లప్పుడూ ఉంటుందని తెలుసుకున్నా. ఆనాడే రాజకీయాల్లోకి రావాలని నిర్ణయించుకున్నా"నని చెప్పారు. మీరు అదృష్టాన్ని నమ్ముతారా, హార్డ్ వర్క్‌ను నమ్ముతారా అన్న ఓ విద్యార్థి ప్రశ్నకు లోకేష్ సమాధానమిస్తూ... జీవితంలో ఉన్నతస్థానాలకు చేరాలంటే కష్టపడి పనిచేయడం ఒక్కటే మార్గం, కష్టానికి ప్రత్యామ్నాయం లేదు, ఈ విషయంలో నేను చంద్రబాబునాయుడు, నరేంద్రమోడీ ద్వారా ప్రేరణ పొందాను. 226రోజుల యువగళం పాదయాత్రలో ఎంతో నేర్చుకున్నానని చెప్పారు. ప్యాసివ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్ కు! ఈ సందర్భంగా ప్రభుత్వ స్కూళ్లలో నెలకొన్న సమస్యలపై విద్యార్థుల నుంచి మంత్రి లోకేష్ ఫీడ్ బ్యాక్ తీసుకున్నారు. శ్రీకాకుళానికి చెందిన రౌతు హారిక మాట్లాడుతూ... వందరోజుల యాక్షన్ ప్లాన్ తమలో ఆత్మవిశ్వాసాన్ని పెంచిందని తెలిపింది. కేవలం విద్యాభ్యాసం మాత్రమే కాకుండా లైబ్రరీకి, ప్రాక్టికల్ లెర్నింగ్ కు సమయం కేటాయించాలని కోరింది. దీనికి లోకేష్ సమాధానమిస్తూ... దీనిపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించాం, ప్యాసివ్ లెర్నింగ్ నుంచి యాక్టివ్ లెర్నింగ్‌కు తేవాలన్నదే తమ లక్ష్యమని అన్నారు.

పల్నాడు జిల్లా ఒప్పిచర్లకు చెందిన పావని మాట్లాడతూ... తమ గ్రామంలో రోడ్డు సరిగా లేదని, టీచర్లు, విద్యార్థులు స్కూలుకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని చెప్పగా, వెంటనే రోడ్డు వేయించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు. తమ స్కూలులో లైబ్రరీ, ల్యాబ్, ప్లేగ్రౌండ్ సౌకర్యం కల్పించాలని ఆమె కోరింది. సాత్విక అనే విద్యార్థినిమాట్లాడుతూ... తాము మంచి మార్కులు సాధించడానికి డిజిటల్ క్లాస్‌రూమ్స్ బాగా ఉపయోగపడ్డాయని తెలిపింది. ఒకేషనల్ విద్యార్థులకు ల్యాబ్‌ఫెసిలిటీస్ పెంచాలనికోరింది. అనంతపురం జిల్లా అమరాపురానికి చెందిన అక్షిత మాట్లాడుతూ... కెజిబివి స్కూళ్లలో అమలుచేస్తున్న పంచతంత్ర విధానం బాగుందని తెలిపింది. సౌకర్యాలు మెరుగుపర్చి గ్రామీణ ప్రాంత విద్యార్థులను ప్రోత్సహించాలని విజ్ఞప్తిచేసింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంతోపాటు అందించే వెజిటబుల్ బిర్యానీతో పాటు రాగిజావ సరిగా ఉండటం లేదని పలువురు విద్యార్థులు మంత్రి దృష్టికి తెచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 21-05-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
వైశాఖ మాసం, ఉత్తరాయణం,
వసంత ఋతువు, కృష్ణ పక్షం
నవమి రా.3.20
శతభిషం సా.6.53
వర్జ్యం రా.9.36-10.17
దు.ఉ.11.39-మ.12.31
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** కొత్తపనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. సంఘంలో మీమాటకు విలువ పెరుగుతుంది.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు.

**మిథునం:** కుటుంబంలో వివాదాలు ఏర్పడిన పరిష్కరించుకుంటారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి.

**కర్కాటకం:** ముఖ్యమైన పనులలో జాప్యం పెరిగినా నిదానంగా పూర్తిచేస్తారు. ఋణ బాధలు తప్పవు. అనారోగ్య సూచనలు.

**సింహం:** చిరకాల మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

**కన్య :** ఆర్థిక పరిస్థితి మెరుగు పడుతుంది. విందు, వినోదాలలో పాల్గొంటారు. వాహనయోగం.

**తుల :** వ్యవహారాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. ప్రయాణాలలో తొందరపాటు వద్దు.

**వృశ్చికం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. సేవాకార్యక్రమాలలో పాల్గొంటారు.

**ధనుస్సు:** కుటుంబసభ్యులను కలిసి ఆనందంగా గడుపుతారు. సన్నిహితులు నుండి విలువైన సమాచారం అందుకుంటారు.

**మకరం:** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ప్రయాణాలు.

**కుంభం:** ఆర్థికపరిస్థితి మెరుగు పడుతుంది. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. దైవదర్శనాలు.

**మీనం :** కొత్త మిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. నూతన వస్తులాభాలు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# విద్యాభివృద్ధికి పెద్దపీట

>> ఉన్నత విద్యా శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెల్పిందని వివరించారు. ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించడం ద్వారా, ప్రభుత్వం ఉన్నత విద్య. జీవితాంతం నేర్చుకునే అవకాశాలను మరింత సమ్మిళితమైన మరియు జ్ఞానవంతమైన సమాజాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుంది. ఈ చొరవతో నాణ్యమైన విద్య అందరికీ అందుబాటులోకి రావడమే కాకుండా విభిన్న వర్గాల అవసరాలను తీరుస్తుంది మరియు రాష్ట్రంలోని రాష్ట్ర లేదా ప్రైవేట్ విశ్వవిద్యాలయాలలో సులభంగా ప్రవేశం లేని విద్యార్థులను శక్తివంతం చేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 70 అధ్యయన కేంద్రాలను నిర్వహించడానికి, తద్వారా ఆంధ్రప్రదేశ్ అంతటా విద్యార్థుల విస్తృత విద్యా ప్రయోజనాలకు సేవ చేయడానికి, ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీని ఏర్పాటుచేస్తున్నది. హైకోర్టులో వివిధ కేటగిరీ లలో 245 పోస్టుల కల్పనకు న్యాయ శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది.

ప్రజా పంపిణీ వ్యవస్థకు సంబంధించి ప్రస్తుతం అమల్లో ఉన్న మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్ల ద్వారా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని నిలిపివేస్తున్నామని మంత్రి నాదెండ్ల సమావేశంలో వివరించారు. గతంలో మాదిరిగానే చౌక ధర దుకాణాల ద్వారా నేరుగా సరుకులను పంపిణీ చేసే విధానాన్ని పునరుద్ధరించేందుకు వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ చేసిన ప్రతిపాదనకు రాష్ట్ర మంత్రి మండలి ఆమోదం తెలిపింది. రేషన్ కార్డుదారులు ఇచ్చిన ఫీడ్బ్యాక్ ప్రకారం 25 మంది నిత్యావసర సరుకులు అందకపోవడం, 26 మంది ఆపరేటర్లు అధిక ధరలు వసూలు చేయడం వంటి ఫిర్యాదులు చేశారు. ఈ నిర్ణయం వలన ప్రభుత్వానికి రూ.353.81 కోట్లు ఆదా అవుతాయి. దీపం 2 పథకం క్రింద మొదటి ఫేజ్ లో దాదాపు 99,700 మంది లబ్దిపొందాయ ఉచిత గ్యాస్ సిలిండర్ సౌకర్యాన్ని వినియోగించుకోవడం జరిగింది. దీపం2 ఫేజ్ టూ అమల్లో భాగంగా ఇప్పటికే దాదాపు 70 లక్షల మంది ఉచిత గ్యాస్ సిలిండర్ కోసమై బుక్ చేసుకోవడం జరిగింది. ఫేజ్3 లో ముందుగానే గ్యాస్ రాయితీ సొమ్మును లబ్దిదారులు ఖాతాలో జమ అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్లా, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ పాల్గొన్నారు.

# అన్యమత ఉద్యోగులకు విఆర్ఎస్

>> వాటికి కనీసం మూతలు ఉండటం లేదనేది కూడా ప్రధాన ఆరోపణ. ఈ నేపథ్యంలో మంగళవారం బోర్డు సమావేశంలో పెద్ద హోటళ్ళు, జనతాక్యాంటీన్లుకు టెండర్లు పిలిచి నాణ్యమైన, సరసమైన ధరలకే ఆహారం విక్రయించాలనే బ్రాండెడ్ హోటళ్లకు అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ఇక తిరుమలలో విశ్రాంత భవనాల పేర్లు మార్పులో ఇద్దరు దాతలు మాత్రం స్పందించలేదని, దీంతో ఈ విశ్రాంతి గృహాల పేర్లను టిటిడి మార్పుచేయాలని కూడా చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఇండియన్ ఆర్మీకి చెందిన సైనిక్‌నివాస్ పేరు విషయంలో వారితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. కడప జిల్లా ఒంటిమిట్ట కోదండరామాలయంలో భక్తులకు అన్నదానం సేవలను మరింత పెంచాలని నిర్ణయించారు. గుంటూరు జిల్లా తుళ్లూరుమండలం అనంతవరంలోని టిటిడి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీదేవిభూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని అభివృద్ధిచేయాలని నిర్ణయించారు. ఇందుకోసం 10కోట్ల రూపాయలు కేటాయింపుకు ఆమోదించారు. తమిళనాడులో శ్రీవారి నామావళిని రీమిక్స్‌చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వ్యవహరించిన డీడీ నెక్స్ట్‌లెవల్ చిత్రబృందంపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు నిర్ణయం తీసుకున్నారు. తిరుపతిలోని స్విమ్స్ ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలకు గాను అదనంగా 71కోట్ల రూపాయలు అందించేందుకు ఆమోదం తెలిపారు. స్విమ్స్‌లో వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది నియమాకం కోసం అనుమతి. ఈ బోర్డు సమావేశంలో బోర్డు సభ్యులు జి.భానుప్రకాష్‌రెడ్డి, సుచిత్ర ఎల్లా, ప్రశాంతిరెడ్డి, జాస్తిపూర్ణసాంబశివరావు, సదాశివరావు, ఎస్.నర్సిరెడ్డి, జ్యోతులనెహ్రూ, ఎంఎస్ రాజు, పనబాక లక్ష్మి, మునికోటేశ్వరరావు, దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎపి మద్యం కేసులో నిందితుల రిమాండ్ పొడిగింపు

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ మద్యం కేసులో నిందితులకు విజయవాడ ఏసీబీ కోర్టు రిమాండ్ పొడిగించింది. జూన్ 3 వరకు రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో విధించిన రిమాండ్ గడువు ఇవాళ్టితో ముగియడంతో నిందితులను సీఐడీ అధికారులు కోర్టులో హాజరుపరిచారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం రిమాండ్‌ను పొడిగించింది. ఈ కేసులో కీలక నిందితుల రాజ్ కెసిరెడ్డి గోవిందప్ప బాలాజీ, చాణక్య, దిలీప్, సజ్జల శ్రీధర్‌రెడ్డి ధనుంజయ్‌రెడ్డి కృష్ణమోహన్ విజయవాడలోని జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నారు.ఈ రోజు వారు బెయిల్ కోసం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు,వారి రిమాండ్‌ను పొడిగించింది.

## వల్లభనేని వంశీ పిటిషన్‌పై విచారణ వచ్చే వారానికి వాయిదా

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్‌కు నిరాశ ఎదురైంది. అక్రమ మైనింగ్ కేసులో తనపై పీటీ వారెంట్ దాఖుల చేయకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ వల్లభనేని వంశీ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిగింది. అయితే దిగువ కోర్టు పిటీ వారెంట్ అనుమతించినా వచ్చే గురువారం వారెంట్‌కు అమలు చేయబోమని కోర్టుకి తెలిపింది రాష్ట్ర ప్రభుత్వం ఇక, వల్లభనేని వంశీ ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణ జరగగా వంశీ మోహన్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను వచ్చేగురువారానికి వాయిదా వేసింది ఏపీ హైకోర్టు. మరోవైపు మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని రెండు రోజులు కస్టడీ కోరుతూ హనుమాన్ జంక్షన్ పోలీసులు నూజివీడు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## 22 నుంచి సిఎం మూడు రోజుల ఢిల్లీ పర్యటన

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి :** ఎపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 22వ తేదీ ఢిల్లీ వెళుతున్నారు. 23న పలువురు కేంద్ర మంత్రులను సిఎం కలవనున్నారు. అదే విధంగా రాష్ట్రానికి పెట్టుబడులకు సంబంధించి పలువురు పారిశ్రామిక వేత్తలతో కూడా సిఎం భేటీ అవ్వనున్నారు. 24వ తేదీ ఉదయం 9.30 గంటలకు భారత్ మండపంలో జరిగే నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశంలో సిఎం పాల్గొంటారు. అదే రోజు రాత్రి తిరుగు ప్రయాణమై అమరావతి చేరుకుంటారు.

# భూపట్టాల పంపిణి

>>తాండాలుగా ఉన్న గ్రామాలను రెవెన్యూ గ్రామాలుగా ప్రభుత్వం ప్రకటించడం హర్షణీయమని తెలిపిన ఆయన, ఎన్నికల సమయంలో ఐదు గ్యారంటీ యోజనల హామీ ఇచ్చి ప్రజలకు ఆచరణలోకి తీసుకొచ్చామన్నారు. ఇప్పుడు భూహక్కును కల్పిస్తూ వారి పేరిట పట్టాలు చేసి 6వ గ్యారంటీని జారీలోకి తెచ్చామన్నారు. రాష్ట్రంలో లక్షలాది మంది సొంతంగా నివసిస్తున్న భూమితోపాటు సాగు చేస్తున్న భూమికి ఎటువంటి యాజమాన్య హక్కులు లేవు. దీనిని గమనించి తాను అటువంటి వారికి హక్కు పత్రాలు ఇవ్వాల్సిందిగా సూచించినట్లు, ఆ మేరకు నేడు 1 లక్ష మందికి పైగా లబ్ధిదారులకు భూ యాజమాన్య హక్కు పత్రాలు ఇస్తూ 2 వేల తాండాలు, హట్టి ప్రాంతాలను రెవెన్యూ గ్రామాలుగా అధికారికంగా ప్రకటించినట్లు చెప్పారు. రానున్న రోజుల్లో దేశంలో కర్ణాటకలో ఎవరూ కూడా భూహక్కు లేని వారు ఉండకూడని రాష్ట్రంగా కర్ణాటక ఉంటుందని, ప్రతిఒక్కరికీ వారు అనుభవిస్తున్న భూ యాజమాన్యహక్కు దక్కాలని చెప్పారు. రాష్ట్రంలో ఇంకా 500 రెవెన్యూ గ్రామాలను ప్రకటించాల్సి ఉన్నదని తెలిపిన ఆయన, 50 వేల మందికి భూహక్కు పత్రాలను ఇవ్వాల్సి ఉన్నదన్నారు. వచ్చే ఆరు నెలల్లోగా పూర్తి చేయాలని తాను ప్రభుత్వానికి చెప్పినట్లు రాహుల్‌గాంధీ తెలిపారు. రాష్ట్రంలో ఏ ఒక్కరూ భూమి హక్కుల పత్రాలు లేకుండా ఉండకూడదన్నదే మా ఉద్దేశ్యం మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ ఆశయం మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం భూ గ్యారంటీని 6వ గ్యారంటీగా జారీలోకి తెచ్చింద.

ఈ గ్యారంటీ జనపర, నిరుపేదలపరంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు తాము ఐదు గ్యారంటీలను ప్రకటించినప్పుడు ప్రధాని మోదీతోపాటు బీజేపీ నాయకులు ఈ గ్యారంటీలను జారీలోకి తీసుకురావడం కుదరదని ఎద్దేవా చేశారని, అయితే ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఐదు గ్యారంటీలను విజయవంతంగా జారీ చేశామన్నారు. లక్షలాది కుటుంబాల మహిళలఖాతాలకు గృహలక్ష్మిద్వారా డబ్బు జమ చేస్తూ మాట నిలబెట్టుకున్నా మన్నారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం జనపర సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందని, అందుకు ఉదాహరణ 5 గ్యారంటీ యోజనలు జారీ చేస్తుండడమేనని ప్రజల హర్షధ్వానాల మధ్య చెప్పారు. బిజెపి వారు పదేపదే ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తుండడం హాబీగా పెట్టుకున్నారని, ప్రభుత్వం చేస్తున్న పనులను చూసి మాట్లాడాలని చెప్పారు. ఈ సమావేశంలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే, డీసీఎం డి.కె.శివకుమార్, పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## బందరు చరిత్ర తిరగరాసేలా

# మసులా బీచ్ ఫెస్టివల్

### ఏర్పాట్లపై చర్చించిన మంత్రులు కందుల దుర్గేష్, కొల్లురవీంద్ర



మసుల బీచ్ ఫెస్టివల్‌పై సమీక్షిస్తున్న మంత్రులు దుర్గేష్,రవీంద్ర

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** బందరు చరిత్ర తిరగ రాసేలా మసులా బీచ్ ఫెస్టివల్ నిర్వహించాలని మంత్రులు కొల్లు రవీంద్ర, కందుల దుర్గేష్ నిర్ణయించారు. కేబినెట్ సమావేశం అనంతరం మంగళవారం వెలగపూడి సెక్రటేరియట్ 2వ బ్లాక్ లోని మంత్రి కందుల దుర్గేష్ పేషీలో ఈ మేరకు ఇరువురు మంత్రులు భేటీ అయ్యారు. జూన్ 68 తేదీల్లో మచిలీపట్నం మంగినపూడి మసూల బీచ్ ఫెస్టివల్ ఏర్పాట్లపై చర్చించారు. మంగినపూడి బీచ్ అత్యద్భుతమైన పర్యాటక ప్రాంతమని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. ఉత్సవాల్లో భాగంగా లక్షలాది సంఖ్యలో తరలివచ్చే సందర్శకులకు తెలిసేలా రాష్ట్ర పర్యాటక రంగానికి తగిన ప్రాచుర్యం కల్పించాలని సూచించారు. అంతేగాక రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వేడుకలు నిర్వహించాలని కోరారు. ఇసుక తిన్నెలపై ఉత్సవాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఉత్సవాల్లో ఏర్పాటు చేసే స్వాగత తోరణాలు మొదలుకొని సాంస్కృతిక, కళా వైభవాన్ని స్ఫురించేలా, పర్యాటక ప్రాంతాల గొప్పతనం తెలిసేలా ఏర్పాట్లు చేయాలని మంత్రి కొల్లు రవీంద్రను కోరారు. మసుల బీచ్ ఫెస్టివల్ కు తరలివచ్చే లక్షలాది ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్సవాల రేఖా చిత్రపటాన్ని పరిశీలించిన మంత్రి దుర్గేష్ ఉత్సవాల్లో ఏర్పాటు చేసే బందోబస్తు, ప్రదర్శనశాలలు, ఫుడ్ కోర్టులు, పార్కింగ్, క్రీడల నిర్వహణ, పారిశుద్ధం, జనసమూహా నిర్వహణ, తాగునీటి ఏర్పాట్లు, వైద్య శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై తనదైన సూచనలు అందించారు. ఈ సందర్భంగా మసుల ఫెస్టివల్ కు సంబంధించిన ప్రోమో వీడియోలను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు.

ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర సమాధానమిస్తూ ఉత్సవాల్లో భాగంగా పర్యాటకుల వినోదం కోసం జాతీయ క్రీడలైన బీచ్ కబడ్డీ, కయాకింగ్ జల క్రీడలు, హెలీ రైడ్, పారా గ్లైడింగ్, నీటిలో గ్లైడింగ్, స్కూబా డైవింగ్, స్పీడ్ బోట్లు తదితర సాహస క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రముఖ సినీ కళ కారులు, సంగీత దర్శకులతో సంగీత విభావరి నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా బీచ్ ఫెస్టివల్ విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రి కందుల దుర్గేష్ సూచించనట్లుగా పర్యాటక రంగానికి తగిన ప్రాచుర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అజయ్ జైన్ పాల్గొన్నారు.

## క్రీడల్లో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టాలి

### శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు కర్రసాము క్రీడాకారులకు అభినందన

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** క్రీడల్లో ఏపీని అగ్రగామిగా నిలబెట్టి రాష్ట్ర దేశ కీర్తి ప్రతిష్టతలను ప్రపంచవ్యాప్తంగా ఇనుమడింప జేయాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. విజయ వాడలోని శాప్ కార్యాలయంలో సిలంబమ్ క్రీడాకారులు శాప్ ఛైర్మన్ ను సోమవరాం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిలంబమ్ క్రీడాకారులు మాట్లాడుతూ ఏలూరు జిల్లా కలిదిండిలో ఏప్రిల్ 30వ తేదీన జరిగిన స్టేట్ లెవల్ సిలంబమ్ ఛాంపియన్‌షిప్ -2025 పోటీల్లో వారు సాధించిన విజయాలు పతకాల గురించి శాప్ ఛైర్మన్ కు వివరించారు. ఎస్వీఆర్కే ఇండియన్ ట్రెడిషనల్ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీల్లో 73 గోల్డ్ మెడల్స్ 16 సిల్వర్ మెడల్స్ 5 బ్రాంజ్ మెడల్‌స సాధించినట్లు వివరించారు. ఈ సందర్భంగా వారిని శాప్ ఛైర్మన్ అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని తమకు కావాల్సిన క్రీడాసదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అత్యధిక పతకాలు సాధించి రాష్ట్ర దేశ గౌరవాన్ని పెంచాలని ప్రోత్సహించారు.

### రాష్ట్రం మీదుగా తిరిగే భువనేశ్వర్- యశ్వంతపూర్ ప్రత్యేక రైళ్లు జూన్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,మే 20,ప్రభాతవార్త** రాష్ట్రం మీదుగా భువనేశ్వర్-యశ్వంత్‌పూర్-భువనేశ్వర్ మద్య తిరుగుతున్న వేసవి ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. భువనేశ్వర్ నుంచి యశ్వంత్‌పూర్‌కు ప్రతి శనివారం బయలుదేరే నెంబర్ 02811ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 24నుంచి జూన్ 28వరకు, యశ్వంత్‌పూర్ నుంచి భువనేశ్వర్‌కు ప్రతి సోమవారం బయలుదేరే నెంబర్ 02812ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 26నుంచి జూన్ 30వరకు పొడిగించామన్నారు. ఈ రైళ్ల మార్గమద్యలో ఖుర్ధారోడ్, బర్హంపూర్, పలస, శ్రీకాకుళం, విజయనగరం, కొత్తవలన, దువ్వాడ, సామర్లకోట, రాజమండ్రి, విజయవాడ, గంటూరు, నరసరావు పేట, మార్కాపురం, గిద్దలూరు, నంద్యాల, డోన్, ధర్మవరం, సత్య సాయి ప్రశాంతి నిలయం (పుట్టపర్తి), హిందూపురం స్టేషన్లలో నిలుస్తాయి.

## ప్రజల జీవితాల్ని మెరుగుపరచాలనే మీ తపన స్ఫూర్తిదాయకం..

### సిఎం చంద్రబాబును ప్రశంసించిన బిల్‌గేట్స్



బిల్ గేట్స్, చంద్రబాబు

**విజయవాడ మే 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆధునిక సాంకేతికత, నూతన ఆవిష్కరణలతో పాలనను బలోపేతం చేయడం, మరింత సులభతరంగా సేవల్ని అందించి ప్రజా జీవితాల్ని మెరుగుపరచాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు తపన, కృషి స్ఫూర్తిదాయకమని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు, బిల్-మెలిందా గేట్స్ ఫౌండేషన్ ఛైర్మన్ బిల్ గేట్స్ కొని యాడారు. రాష్ట్రంలో ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పన వంటికీలక రంగాల్లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిం చడానికి గేట్స్ ఫౌండేషన్ - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య కుదిరిన ఒప్పందం ఆంధ్రప్రదేశ్‌కే కాక భారత్‌తో పాటు అల్ప, మధ్యాదాయ దేశాలకూ ఎంతో ఉపయోగపడనుందని తెలిపారు. కీలక రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లకు సాంకేతిక పరిజ్ఞానం ద్వారా తక్కువ ఖర్చుతో పరిష్కార మార్గాలు కనుగొనడం ప్రజలకు సులభతరంగా ఆయా సేవల్ని అందించే అంశాలపై ఈ ఏడాది మార్చిలో దిల్లీ వేదికగా చంద్రబాబు బిల్‌గేట్స్ చర్చలు జరిపిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇరువురి సమక్షంలో పలు కీలక ఒప్పందాలు కుదిరాయి. ఈ నేపథ్యంలో సానుకూల వాతావరణంలో చర్చలు జరిగాయని చంద్రబాబును అభినందిస్తూ ఇటీవల గేట్స్ లేఖ రాశారు. నేను భవిష్యత్తులో ఏపీలో పర్యటించే నాటికి ఈ ఒప్పందంలోని లక్ష్యాన్ని సాధించడం ద్వారా అద్భుతమైన ఫలితాలు సాకారం కానున్నాయి. మెడ్‌టెక్ మ్యాను ఫ్యాక్చరింగ్ హబ్‌గా రాష్ట్రాన్ని తీర్చిదిద్దడానికి మీరు చూపుతున్న శ్రద్ధతో పేదలకు అత్యంత నాణ్యత కలిగిన పరికరాలు తక్కువ ధరకు అందుబాటులోకి వస్తాయి అని లేఖలో బిల్ గేట్స్ పేర్కొన్నారు.

హెల్త్ రికార్డుల డిజిట లైజేషన్ ఏఐ అసిస్టెడ్ క్లినికల్ డెసిషన్ మేకింగ్ ద్వారా ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయాలనే మీ ప్రణాళికలు ఆసక్తికరంగా అనిపించాయి. గర్భిణులు, చిన్నపిల్లల ఆరోగ్య రక్షణకు మల్టి పుల్ మైక్రోన్యూట్రియంట్ సప్లిమెంట్లు తదితరాలు ఎలా ఉపయోగపడతాయో చర్చించినందుకు ఆనందంగా ఉంది.

## మనలోని పౌరుషం.. వీరత్వం ఎన్నటికీ చల్లబడకూడదు

### - డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్



కీరవాణిని సత్కరిస్తున్న పవన్ కల్యాణ్

**విజయవాడ,మే20,ప్రభాతవార్తప్రతినిధి:** మనలోని పౌరుషం.. వీరత్వం ఎన్నటికీ చల్లబడిపోకూడదు అని డి.సీఎం,పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అన్నారు.ప్రతి ఒక్కరినీ తట్టిలేపే సలసల మరిగే నీలోని రక్తమే. అని పాటకు సంగీత, సాహిత్యాలతో ప్రాణం పోశారు సంగీత దర్శకుడు కీరవాణి అంటూ ప్రశంసించారు. పవన్ కళ్యాణ్‌మనలోని పౌరుషం.. వీరత్వం ఎన్నటికీ చల్లబడిపోకూడదు అని ప్రతి ఒక్కరినీ తట్టిలేపే సలసల మరిగే నీలోని రక్తమే... అని పాటకు సంగీత, సాహిత్యాలతో ప్రాణం పోశారు సంగీత దర్శకుడుకీరవాణి. "హరిహర వీరమల్లు" చిత్రంలో ఈ గీతం వినిపిస్తుంది.ఈ చిత్రానికి సంగీతాన్ని అందించిన కీరవాణిని పవన్ కల్యాణ్ స్వయంగా అభినందించి,సత్కరించారు.ఈ సందర్భంగా పవన్ ఉద్వేగంగా మాట్లాడుతూ నేటి పరిస్థితులలో మనందరిలో వీరత్వం చేవజారిపోకూడదని పాటలో చర్నాకోలతో చెప్పినట్లు అనిపించింది. ఈ పాటను 21వ తేదీన అందరికీ విన్పించబోతున్నామన్నారు. హరిహర వీరమల్లు చిత్రానికి కీరవాణి అందించిన నేపథ్య సంగీతం ఆ చిత్ర కథలోని భావోద్వేగాలను శిఖర స్థాయికి తీసుకువెళ్తాయి. ఈ సినిమా కోసం ఎంత తపన చెంది స్వరాలు అందించారో స్వయంగా చూశాను. 'వీరమల్లుకి ప్రాణం పోశారు అంటే అతిశయోక్తి కాదు.'మొదటిసారి మీతో చేస్తున్నాను అంటే... అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. అందుకు తగ్గట్టు ఉండాలి కద్దా అనడం కీరవాణి లో అంకిత భావాన్ని తెలియచేస్తోంది. ఈ రోజు ఉదయం ఆస్కార్ గ్రహీత కీరవాణి గారిని కలిసి సాగించిన సంభాషణ ఎంతో సంతోషాన్ని కలిగించింది. సంగీత దర్శకులు చక్రవర్తి గారి దగ్గర శిష్యరికం నుంచి సరస్వతి పుత్రులైన వేటూరి సుందర రామమూర్తి సిరివెన్నెల సీతారామశాస్త్రి గారి వరకూ తనకున్న అనుబంధాన్ని, సంగీత సాహిత్యాల గురించి చెబుతుంటే సమయం తెలియలేదు. కీరవాణి దగ్గర ఉన్న వయొలిన్లు చూసి వాటి గురించి మాట్లాడుకొంటున్నప్పుడు నేను వయొలిన్ నేర్చుకోవడం, జంట స్వరాల వరకూ నేర్చుకొని వదిలేయడం గుర్తు చేసుకున్నాను. చిదంబరనాథన్ గారు ఇచ్చిన వయొలిన్ ను ఎంత భద్రంగా దాచుకున్నారో చూపించారు కీరవాణి గారు. తెలుగు కథలను ప్రేమించే కీరవాణి గారు తనకు అమితంగా నచ్చిన 32 కథలను ఒక సంకలనంలా చేసుకొన్నారు. వాటిని నాకు బహూకరించడం ఎంతో ఆనందాన్నిచ్చింది. అందులో కీరవాణి రాసిన రెండు కథలు కూడా ఉన్నాయి. ఆయన సరిగమలతో బాణీలు కూర్చే కూర్పరి మాత్రమే కాదు... చక్కటి తెలుగు పదాలతో గీతాలు అల్లగల నేర్పరి కూడా. తన పదాలతో గీత రచయితలకు మార్గం వేస్తారు.

## గ్రామాల్లో అభివృద్ధికి పారిశ్రామిక వేత్తలు సహకరించాలి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



గిరిజన కాలనీలో ఆర్ఓ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న సుధీర్‌రెడ్డి

**తొట్టంబేడు,మే 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గం పారిశ్రామిక హబ్‌గా అభివృద్ధి చెందిందని గ్రామాల అభివృద్ధికి ప్రతి పారిశ్రామిక వేత్త సహకరించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. మంగళవారం తొట్టంబేడు మండలంలోని పెద్ద కన్నలి పంచాయతీ గిరిజన కాలనీలో గ్రీన్‌ప్యానెల్ సిఎస్ఆర్ ఫండ్స్‌లో ఆర్ఓ ప్లాంట్‌ను ఏర్పాటు చేసారు. దీనిని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు మండల పార్టీ అధ్యక్షుడు రావిళ్ళ మునిరాజానాయుడు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏర్పాట్లను కన్నలి ప్రతాప్‌రెడ్డి పర్యవేక్షించారు. సభలో ఎంఎల్ఏ మాట్లాడుతూ శ్రీకాళహస్తి,ఏర్పేడు,తొట్టంబేడు మండలాల్లో భారీ పరిశ్రమలు ఏర్పడ్డాయన్నారు. తొట్టంబేడు మండలం చెన్నై-విశాఖ కారిడార్‌లో ఉండటంతో పరిశ్రమలు వెలుస్తున్నాయన్నారు. పరిశ్రామిక వెత్తలు చుట్టుపక్కల ఉన్న గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు సహాకరించాలన్నారు.అలాగే ఆయా పరిశ్రమల పరిసరాల్లో ఉన్న నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. పరిశ్రమలు వస్తునాయంటే గ్రామాల్లోని ప్రజలు తమ పిల్లలకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు వస్తా యనే ఆశతో ఉంటా రన్నారు. కాబట్టి పారిశ్రామిక వెత్తలు సాధ్యమైనంత వరకు నిరుద్యో గులకు ఉద్యోగాలు ఇవ్వాల న్నారు. శ్రీకాళహస్తి నియోజక వర్గాన్ని పారిశ్రామిక హబ్‌గా తీర్చి దిద్దుటకు 2014-2019 అప్పటి శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ప్రణాళిక రూపొందించి భారీ పరిశ్రమలను సాధించారన్నారు. ఏర్పేడు మండలంలోని విమానాశ్రయం సమీపంలోనూ,తొట్టంబేడు మండలంలోని కన్నలి,లింగమనాడుపల్లి పరిసరాల్లో భారీ పరిశ్రమలు వెలిసాయన్నారు. పరిశ్రమలకు అవసరమైన నీరు,విద్యుత్ సరఫరాతోపాటు పారిశ్రామి వెత్తలకు చేయూత ఇవ్వటంలో డిక్సన్,టిసిఎల్,గ్రీన్ ప్యానల్, విద్యాపరంగా ఏర్పేడులో కేంద్ర విద్యాసంస్థలు ఐఐటి,ఐసర్‌లను సాధించి నియోజకవర్గ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేసారన్నారు. గ్రీన్ ప్యానెల్‌ను ఆదర్శంగా తీసుకొని ప్రతి పారిశ్రామిక వేత్త గ్రామాల అభివృద్ధికి సహాకరించాలని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌ంరెడ్డి పిలుపు నిచ్చారు.1994లో ఇక్కడ మొట్టమొదటి భారీ పరిశ్రమను గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి వద్ద 'లాంకో పరిశ్రమ'తో శ్రీకారం చుట్టారన్నారు.

## నాజిల్ మొరాయించడంతోనే రాకెట్ ఫెయిలైందా?

### రాకెట్ విఫలమవడానికి కారణాలను అన్వేషిస్తున్న ఇస్రో

**శ్రీహరికోట (తడ), మే 20 ప్రభాతవార్త** శ్రీహరికోట నుంచి ఈ నెల 18న ప్రయోగించిన పిఎస్ఎల్వి-సి61 రాకెట్ విఫలమవడానికి కారణాలను అన్వేషిస్తూనే ఉన్నారు. ప్రత్యేకించి మూడవ దశలో నాజిల్ పనితీరుపై కొందరిలో అనుమానాలున్నాయి. రెండు దశలు సక్రమంగా జరిగిన తర్వాత మూడవ దశలో తలెత్తిన సాంకేతిక అవరోధం వల్ల రాకెట్ ఫెయిలైందని ఇస్రో గుర్తించింది. అయితే ఈ మూడవ దశలోని నాజిల్ పనితీరు మీద కొన్ని సందేహాలున్నాయి. రెండవ దశ నుంచి మూడవ దశకు ఘన ఇంధన మోటారు అంటుకునే సమయంలో కొంత ఆలస్యమైనా రాకెట్ వడివడిగా దూసుకెళ్లలేదు. ఘన ఇంధన కర్మాగారం (స్ప్రాబ్) శ్రీహరికోటలోనే నిర్మించి ఉన్నారు. ఇప్పటికి ఎన్నో ఘన ఇందన మోటార్లను తయారు చేసి విజయవంతంగా పిఎస్ఎల్వి రాకెట్లను ప్రయోగించి ఉన్నారు. ఘన ఇంధన దశ ఎంతో ప్రాధాన్యత కలిగి ఉండటమే కాకుండా శ్రీహరికోటలోని స్ప్రాబ్‌లో పనిచేసే వారు ఎక్కువగానే ఉంటారు. అత్యంత క్లిష్టమైన ఈ దశలో ఇంధనం సమకూర్చడానికి శాస్త్రవేత్తలు అలవాటుగా మార్చుకున్నారు. షార్‌లోని ఘన ఇంధన కర్మాగారం వలన ఆ మోటార్లకు విపరీతమైన డిమాండ్ పెరిగింది. ఇటువంటి అత్యంత కీలకమైన స్ప్రాబ్‌లో ప్రస్తుతం పిఎస్ఎల్వి-సి61 రాకెట్‌లోని ఘన ఇంధన దశను కూడా ఏర్పాటు చేశారు. ఈ దశ సక్రమంగా పనిచేయకపోవడమే రాకెల్ ఫెయిలవడానికి ఒక కారణం కాగా, ఆ దశలోని నాజిల్ సరిగ్గా అంటుకోకపోవడం ఇందుకు ప్రధాన కారణంగా విశ్లేషిస్తున్నారు. అయితే ఇస్రో శాస్త్రవేత్తలు దీన్ని ఇప్పటికీ ధ్రువీకరించలేదు.

## తిరువూరులో నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక వాయిదా

**విజయవాడ,వేం20,ప్రభాతవార్తప్రతినిధి:** తిరువూరులో పట్టణంలో నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక నేపథ్యంలో ఉద్రిక్తతతో కూడిన వాతావరణం నెలకొంది.ఈ క్రమంలో నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక మరో సారి వాయిదా పడింది. టీడీపీ నాయకులను, కార్యకర్తల మధ్య నగర పంచాయతీ ఎన్ని వ్యవహారంలో వివాదం చోటు చేసుకుంది. వైకాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు దేవినేని అవినాష్ .ఎంఎల్సీ అరుణ్‌కుమార్‌లు తిరువూరు నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నికను అడ్డుకునేందుకు అనుచరగణంతో విజయవాడ నుంచి తిరువూరు వచ్చారంటూ టీడీపీ కార్యకర్తలు ఆరోపిస్తూ వారిని అడ్డుకునే ప్రయత్నం చేసారు. వారిని వైకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అడ్డుకున్నారు. ఈ క్రమంలో రెండు పక్షాల నాయకులకు మధ్య తీవ్రస్దాయిలో వాగ్వివాదం, తోపులాట చోటు చేసుకుంది. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలను చెదరగొట్టారు. రేపూడి వద్ద దేవినేని అవినాష్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మైలవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అయితే పోలీస్‌స్టేషన్‌కు తరలించే క్రమంలో అవినాష్‌పై టీడీపీ కార్యకర్తలు దాడికి యత్నించారనే అభియోగం.ఈ క్రమంలో పోలీసులు దేవినేని అవినాష్, మొండితోక అరుణ్‌కుమార్‌లను పోలీసుస్టేషన్ తీసుకుని వెళ్ళారు.తరువాత వారిని విజయవాడకు పంపించేసారు.ఈ క్రమలోతిరువూరు నగర పంచాయతీ ఛైర్మన్ ఎన్నిక మరోసారి వాయిదా పడింది. కోరం లేకపోవడం అధికారులు ఎన్నికను వాయిదా వేస్తున్నట్లు ఆర్డీవో కే.మాధురి ప్రకటించారు.

# తిరుమల సమాచారం

## టిటిడి ఆలయాల అభివృద్ధికి సమగ్ర బృహత్ ప్రణాళిక

### -తిరుమల ఆలయ భద్రతకు యాంటీడ్రోన్‌టెక్నాలజీ - టిటిడి ఇఒ శ్యామలరావు



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** సనాతన హిందూ ధర్మాన్ని విస్తృతంగా వ్యాప్తిచేసేందుకు, ప్రజల్లో ముఖ్యంగా యువతలో ఆధ్యాత్మిక భక్తిభావం పెంపొందించేలా రాష్ట్రంలోని పలు టిటిడి ఆలయాల అభివృద్ధికి సమగ్ర బృహత్ ప్రణాళిక తయారుచేస్తున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు వెల్లడించారు. ఇందుకు నిపుణులైన ఆర్కిటెక్‌లనుండి సాంకేతిక,ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించాలని నిర్ణయం తీసుకున్నారు. మంగళవారం తిరుమల అన్నమయ్యభవనంలో జరిగిన ధర్మకర్తలమండలి సమావేశంలో చర్చించి ఆమోదించిన వివరాలను టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి మీడియాకు వెల్లడించారు. టిటిడి ఆధ్వర్యంలోని తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయం, రాష్ట్రరాజధాని అమరావతిలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, తిరుపతి జిల్లాలోని నారాయణవనం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయం, తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయం, నాగలాపురం వేదనారాయణస్వామి ఆలయం, కడపజిల్లా ఒంటిమిట్ట కోదండరామస్వామి ఆలయాల అభివృద్ధికోసం సమగ్ర బృహత్ ప్రణాళిక తయారుచేసేందుకు ప్రతిపాదనలు ఆర్థిక ప్రతిపాదనలు స్వీకరించనున్నారు. తిరుమల క్షేత్రంలో మరోప్రసిద్ధ ఆలయం బాల ఆంజనేయస్వామి, పాపవినాశనం పుణ్యతీర్థాల సందర్శనకు వస్తున్న భక్తుల సంఖ్య పెరగడంతో ఇక్కడ ఆధ్యాత్మిక,పర్యావరణ,మౌలిక సదుపాయాలు మరింత పెంచనున్నారు. ఇటీవల భారత్,పాక్ దేశాల మధ్య నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతల నడుమ ప్రపంచ ప్రసిద్ధ హిందూ ఆలయం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి మరింత భద్రత పెంచాలని నిర్ణయించారు.

## అంజనాద్రిలో 22న హనుమజ్జయంతి ఉత్సవాలు

### - ఆకాశగంగలోని బాలాంజనేయునికి ప్రత్యేక అభిషేకం



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమల ఆకాశగంగ ప్రాంతంలో మరో దివ్యపుణ్యక్షేత్రం బాలాంజనేయస్వామికి ఈనెల 22న హనుమజ్జయంతి ఉత్సవాలు జరగనున్నాయి. బాల ఆంజనేయస్వామి పుట్టుక ఆకాశగంగ ప్రాంతంలోనే అని చారిత్రక ఆధారాలతో ,పురాణాల్లో పేర్కొనబడింది. తిరుమల తిరుపతి దేవస్థానం కూడా బాల ఆంజనేయస్వామి జన్మస్థలం గుర్తించి ఐదు సంవత్సరాలుగా ఇక్కడే జయంతి ఉత్సవాలు నిర్వహిస్తోంది. 22వతేదీ గురువారం రోజు పలు రకాల విశేష ఉత్సవాలు, ప్రత్యేక అభిషేకాలు జరిపించనున్నారు. అంజనాద్రిలోని ఆకాశగంగ ఆలయం, జపాలి తీర్థంలోని హనుమాన్ జయంతి వేడుకలు జరగనున్నాయి. ఆకాశగంగలోని అంజనాద్రి ఆలయం, జపాలి ఆంజనేయాస్వామి ఆలయాలకు పట్టువస్త్రాలు సమర్పిస్తారు. వేదపండితులు ఆంజనేయసహస్రనామార్చన, మంత్రోచ్చరణల మధ్య స్వామివారికి, అంజనాదేవికి అభిషేకం నిర్వహించనున్నారు. రేపు ఉదయం 11గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు తిరుమల నుండి 7వమైలుకు ఉచిత రవాణా సౌకర్యం,తిరిగి తిరుమల చేరడానికి కూడా కల్పిస్తోంది. ఆరోజు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అంజనాద్రిని టిటిడి సర్వాంగసుందరంగా ముస్తాబుచేస్తోంది.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని తెలంగాణ ఎంఎల్‌సి దయానందగుప్త, సినీనటి,మిస్‌వరల్డ్ మానసవారణాసి, ఏపి జైళ్ళశాఖ డిజి అంనీకుమార్ దంపతులు మంగళావారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. దేవుడ్ని దర్శించుకుంటే మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుందన్నారు. టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## ఎస్వీగోశాలకు 10 జంబో ఎయిర్‌కూలర్లు



**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని టిటిడి ఎస్వీగోశాలలో గోవుల సంరక్షణకు అవసరమైన జంబో ఎయిర్ కూలర్లను అందించారు. మంగళవారం ఉదయం టిటిడి బోర్డుసభ్యుడు రంగశ్రీ ,జనసేన తిరుపతి ఇన్‌ఛార్జి కిరణ్‌రాయల్,హేమకుమార్, మనోజ్‌తో కలసి ఈ ఎయిర్‌కూలర్లను అందించారు. అక్కడే ఉన్న అగరబత్తీల తయారీ కేంద్రాన్ని గోశాలను పరిశీలించారు. గోవులకు చల్లదనం కోసం వీటిని అందించడం జరిగిందన్నారు.

## వైఖానస ఆగమ సలహా కమిటీ నియామకం

**తిరుమల,మే 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవారి ఆలయంలో నిత్యకైంకర్యాలు,సేవలు నిర్వహించేందుకు వీలుగా నూతన వైఖానస ఆగమ సలహాకమిటీని మంగళవారం టిటిడి బోర్డు నియమించింది. ఐదుగురు సభ్యులతో కూడిన కొత్త వైఖానస సలహా కమిటీలో శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు ఏఎస్ కృష్ణ శేషాచలందీక్షితులు, ఎస్వీ వేదవిశ్వవిద్యాలయం వైఖానసం ఆగమవిభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పరాశరం భవనారాయణాచార్యులు, చెన్నైకి చెందిన పికె వరదన్‌భట్టాచార్యార్, గోవిందరాజస్వామి ఆలయంలోని సంభావన అర్చకుడు ఏ.అనంతశయనదీక్షితులు, మాజీ అర్చకుడు ఏ.ఖద్రీనరసింహాచార్యులు నూతన ఆగమ సలహాకమిటీలో సభ్యులు.

## పిడుగుపాటుకు ఆవులు మృతి

**శ్రీరంగరాజపురం, మే 20 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండలం కొత్తపల్లి పంచాయతీ 49 కొత్తపల్లిమిట్ట గ్రామ పరిసరాల్లో మంగళవారం పిడుగు పడటంతో రెండు ఆవులు మృతి చెందాయి. కృష్ణమూర్తి అనే రైతుకు చెందిన ఆవులపై పిడుగు పడటంతో రెండు ఆవులు ఒకేసారి మృతి చెందాయి. శ్రీరంగరాజ పురం మండలంలో మంగళవారం సాయంత్రం వర్షం కురిసింది. పొలంకు సమీపంలోని చింతచెట్టుకు ఆవును కట్టి రైతు కృష్ణమూర్తి ప్రక్కనే వున్న షెడ్డులోకి వెళ్ళాడు. కొంత సేపటికి పెద్ద శబ్దంతో ఆ స్థలంలో పిడుగు పడటంతో రెండు ఆవులు ఒకేసారి మృత్యువాత పడ్డాయి. కృష్ణమూర్తి సైతం అక్కడిక్కడే స్పృహ తప్పి పడిపోయాడు. తన పాడి ఆవులు మృతి చెందడం చూసి దిగ్భ్రాంతికి గురయ్యాడు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.36/ఎటిఒ/2025-26, తేది: 15.05.2025
కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్, పి.ఐ.యు, డివిజన్, ఏలూరు జిల్లాలోని MPLADS గ్రాంట్‌లో మంజూరైన 01 పనికి అంచనా విలువ: రూ.25.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్ల లభ్యత: 22.05.2025 నుండి. తదుపరి వివరాలను www.apeprocurement.gov.in నుండి పొందవచ్చును.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పి.ఆర్., పి.ఐ.యు, డివిజన్, ఏలూరు.
DIPR.NO. 16425/CL/ADVT/1/1/2022-23 తేది: 20.05.2025

వార్త

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.

-రస్కిన్

# అ 'మర్యాద'కు అంతేది?


ఏలినవారు ఎలా ఉన్నా అధికార దర్పం అనుభవిస్తూ ప్రభుత్వ మర్యాదలు పాటించాల్సిన వారు ప్రోటోకాల్స్ పాటించడానికి కూడా ఇష్టపడుట లేదు. సాధారణ జనజీవనంలో పెద్దల్ని గౌరవించని వారిని పెద్దంతర చిన్నంతరం తెలియకుండా పిల్లచేష్టలు చేస్తున్నారని తట్టిపడేస్తాం. మరి కానీ సాక్షాత్తూ ఈ దేశ అత్యున్నత సర్వోన్నత న్యాయస్థానాధిపతి ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్ గవాయ్‌కి ప్రోటోకాల్ పాటించడానికి మహారాష్ట్ర డిజిపి కానీ, సిఎస్‌గానీ ముంబై పోలీసు కమిషనర్ కానీ హాజరుకాలేదు. దాంతో సుప్రీం ప్రధాన న్యాయమూర్తి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశాక తొలిసారిగా శ్రీ బి.ఆర్ గవాయ్ సొంత రాష్ట్రం మహారాష్ట్రకు వెళ్లారు. మహారాష్ట్ర, గోవా బార్ కౌన్సిల్ నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఆ సందర్భంగా జరిగిన సభలో ఈ ప్రస్తావన తెచ్చారు. న్యాయమూర్తులకు ప్రోటోకాల్ విషయంలో 'అమర్యాద' కలిగితే సుప్రీంకోర్టుకు ప్రత్యేక అధికారాలు కల్పిస్తున్న ఆర్టికల్ 142 కింద చర్యలు తీసుకునే అవకాశం ఉందని ఈ అధికరణం కింద ఏ వ్యక్తినైనా తమ ముందు హాజరు కమ్మని సుప్రీంకోర్టు ఉత్తర్వులు ఇవ్వచ్చు. ప్రజాస్వామ్యంలో మూడు ప్రధాన స్తంభాలుగా వ్యవహరించే న్యాయవ్యవస్థ, శాసనసభా, కార్యనిర్వాహక వ్యవస్థలు సమాన గౌరవాలు పొందుతున్నప్పుడు అందులో భాగస్వాములైన వారు ఒకరినొకరు పరస్పరంగౌరవించుకోవాలని అన్నారు. ప్రతి రాజ్యాంగ వ్యవస్థ, సమానమైన మరొక సంస్థకు ఇచ్చే గౌరవానికి సంబంధించిన విషయమే 'ప్రోటోకాల్' అని ఆయన వివరించారు. వారెవరైనా అలాంటి ప్రోటోకాల్ విషయంలో భిన్నమైన అభిప్రాయం ఉంటే సముచితం కాదని భావిస్తే పునరాలోచించుకోవాలని జస్టిస్ గవాయ్ కోరారు. చీఫ్ జస్టిస్‌ఆగ్రహం చవిచూశాక దాని తీవ్రత మరోదశకు చేరకుండా సిజెను ఆ ముగ్గురు ఉన్నతాధికారులు కలిసి వెళ్లారు. సాధారణంగా పాలకుల కనుసన్నల్లో నడుస్తూ తమకు వారి నుండి కావల్సినంత రాజ్యాంగ భద్రత ఉన్నదని భావించినపుడో, తమపై అధికారులను రక్షణ కల్పించే 'బాస్'లున్నారని భావించినప్పుడో పై అధికారులను వారి ఆధిపత్యాన్ని పక్కన బెట్టడం సహజంగా జరుగుతుంది. కొన్ని ప్రాంతాల్లో ఇలాంటివి గతంలో చూశాం. అధికారులు పాలకుల ఆధిపత్యాన్ని అంగీకరించలేనప్పుడు అలాంటివి జరుగుతుంటాయి. ఇవన్నీ ఆయా ప్రాంతాల్లో నడుస్తున్న రాజకీయాలు. రాజకీయ పార్టీల అనుబంధాల నేపథ్యంలో బేధాభిప్రాయాలు బయటపడ్తుంటాయి. రాజకీయవేత్తల ఆధిపత్యాన్ని సహించనప్పుడు కొందరు అధికారులువారికి తలొగ్గేందుకు ఇష్టపడరు. వ్యక్తిగతంగా ఎవరు ఎవరితోనైనా విభేదించవచ్చు. కాని రాజ్యాంగ సంస్థలకు చెందిన వారి మధ్య ఎలాంటి మర్యాదల లోపం జరుగకూడదు. అలా జరిగినప్పుడు ఆయా వ్యవస్థల మధ్య జరిగే సంఘర్షణలు రాజ్యాంగ సంక్షోభానికి దారితీస్తాయి. రాజ్యాంగ వ్యవస్థలో ముఖ్యమైన మూడు వ్యవస్థలూ సమాన గౌరవాలు ఇచ్చిపుచ్చుకోవాలి. ఇలాంటివి తాను పెద్దగా పట్టించుకోనని అయినా చెప్పవలసిన చోట, చెప్పదగిన విషయాలు చెప్పాల్సివస్తుందని ప్రస్తావించారు. మహారాష్ట్రకు చెందిన తాను దేశంలోని న్యాయవ్యవస్థలో అత్యున్నత హోదా పొంది తొలిసారి స్వరాష్ట్రానికి వచ్చినప్పుడు సాటి రాజ్యాంగ సంస్థల అధికార్లు ప్రోటోకాల్ పాటించని విషయంలో పునరాలోచన చేసుకోవాలని కోరారంటే వారిని ప్రధాన న్యాయమూర్తి ఎంత సున్నితంగా మందలించారో అర్థమవుతుంది. ఇలా ఒక సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి విషయంలో ఇలా జరగడం ఇదే మొదటిసారి. శాసనసభ్యులు, మండల ప్రజాపరిషత్, జిల్లా పరిషత్ సభ్యుల విషయంలో విపక్ష శాసన సభ్యుల విష యంలో కూడా ప్రోటోకాల్ ఉల్లంఘనలు జరుగుతుండ డం తరువాత అవి సర్దుకుపోవడం మామూలే. అయితే గత కొంతకాలం తెలుగు రాష్ట్రాలలో రాజ్యాంగ వ్యవస్థ లోనే అంతర్గతంగా కొన్ని విభిన్న హోదాలున్న వారి మధ్య ఇలాంటి వివాదాలు చెలరేగి చాలాకాలం ముఖాముఖాలు చూసుకోలేని పరిస్థితి ఏర్పడింది. సాటి వ్యవస్థ అధినేతలు వారిని సమాన గౌరవంతో చూడలేకపోవడం అహంభావ ఛాయలు కూడా ఇలాంటి చేదు అనుభవాలకు దారితీస్తాయి. తెలంగాణ గవర్నర్ తమిళ్‌సై వచ్చాక తెలంగాణ ప్రభుత్వం ఆమె పట్ల ఎంతో విభిన్న వైఖరితో ప్రవర్తించింది. పలుసార్లు ఆమె అవమానానికి గురయ్యారు. కాగా ఎంతో సంయమనంతో వ్యవహరించేవారు. చివరికి తెలంగాణ గవర్నర్ తమిళ్‌సై సుందరరాజన్ పట్ల అప్పటి తెలంగాణ ముఖ్యమంత్రి సరైన గౌరవం చూపలేదనే చేదు అనుభవాల గురించి అందరికీ తెలిసిందే. 2024 జనవరిలో మెదక్ జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా కాంగ్రెస్ నేతలను వేదిక మీద కూర్చోనివ్వకపోవడం వివాదాస్పదమైంది. రాజ్యాంగ సంస్థల మధ్య ఇటువంటి పరువు ప్రతిష్టల సమస్య ఏర్పడడం మంచిది కాదు. తెలుగునాట చీటికిమాటికి వచ్చే ప్రోటోకాల్ స్పర్థలన్నీ స్థానిక రాజకీయ విభేదాలకు సంబంధించినవే కనుక కాలక్రమంలో వీరు వారైనా, వారువీరైనా ఒకటైపోతారు. కాగా మొన్న ప్రధానన్యాయమూర్తి విషయంలో జరిగిన ఉల్లంఘన అసలుసిసలు సమస్య. అధికారులు ప్రోటోకాల్ విషయంలో విశాలదృక్పథంతో ఆలోచిస్తే అసలు సమస్యే ఉండదు. అందుకే రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు తాము ఇతరుల పట్ల ఎంత మర్యాదగా ప్రవర్తించాల్సి ఉంటుందో తెలుసుకోవాలి. దీనివలన ప్రజల్లో చులకనవడం తప్ప వేరే ఏ విధమైన గౌరవ ప్రతిష్టలు కలుగవని గుర్తుంచుకోవాలి.

అదృష్టాన్ని నమ్ముకోవడం కంటే ధైర్యాన్ని నమ్ముకోవడం మంచిది. అదృష్టం ఏ వ్యక్తినీ తెలివిమంతుడ్ని చేయలేదు.



సెనెకా

ఒక వ్యక్తి పవిత్రమైన ఆలోచనలతో మాట్లాడినా, లేక పనిచేసినా, ఎప్పటికీ అతనిని విడువని నీడలాగా ఆనందం అతని వెన్నంటే ఉంటుంది.



గౌతమబుద్ధుడు

# అవగాహనే అగ్నిప్రమాదాల సమస్యకు పరిష్కారం

**ప్రభుత్వం తక్షణమే కఠినమైన భవన నిర్మాణ నిబంధనలను ప్రవేశపెట్టి, వాటిని నిక్కచ్చిగా అమలు చేయాలి. నగరంలోని అధిక జనాభా కలిగిన ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలి. సురక్షితమైన, ధృవీకరించబడిన విద్యుత్ పరికరాల వినియోగాన్ని తప్పనిసరి చేయాలి. విద్యుత్ పనులు అర్హత కలిగిన, శిక్షణ పొందిన నిపుణులచే మాత్రమే నిర్వహించబడేలా చూడాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా, అగ్నిమాపక శాఖకు అవసరమైన ఆధునిక పరికరాలు, సిబ్బందిని సమకూర్చాలి. ప్రజల్లో అగ్నిమాపక భద్రతపై ఒక బలమైన అవగాహన సంస్కృతిని పెంపొం దించడం అత్యంత కీలకం. దీని కోసం విస్తృతమైన విద్యా ప్రచారాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలి.**

డి. జయరాం

హైదరాబాద్ నగరంలో ఇటీవల చోటుచేసుకున్న అగ్నిప్రమాదం ఒక హెచ్చరిక. ఇది కేవలం ఒక దుర్ఘటనగా కొట్టిపారేయడానికి వీల్లేని ఒక భయానక వాస్తవం. పట్టణీకరణ శరవేగంగా జరుగుతున్న మన దేశంలో, ఇలాంటి విషాదాలు మళ్లీ మళ్లీ తలెత్తుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకుంటూ, ఇలాంటి ప్రమాదాలకు దారితీసే అంతర్లీన కారణాలను, వ్యవస్థాగత లోపాలను, మానవ తప్పిదాలను లోతుగా పరిశీలించాల్సిన సమయం ఆసన్నమైంది. దట్టమైన జనాభాతో నిండిన మన నగరాలలో విద్యుత్ మౌలిక సదుపాయాల పరిస్థితి ఎప్పుడూ ఒక ప్రధాన సమస్యగా నిలుస్తోంది. పాతబడిపోయిన వైర్లు, ప్రమాదకర స్థాయికి చేరిన విద్యుత్ లోడ్, నాసిరకం విద్యుత్ పరికరాల వినియోగం నిత్యం పెను ప్రమాదానికి కారణమవుతున్నాయి. నగరాలు విస్తరిస్తున్న తీరుకు అనుగుణంగా విద్యుత్ వ్యవస్థలను ఆధునీకరించడంలో మనం తీవ్రంగా వెనుకబడిపోతున్నాం. దీనిఫలితంగా ఎప్పుడు ఏ విపత్తుజరుగుతుందో అనే భయం ప్రతి నగరవాసి గుండెల్లోనూ దాగి ఉంది. ఇక అనధికారికంగా వెలసిన మురికివాడలు, అనుమతి లేని కట్టడాలలో విద్యుత్ కనెక్షన్ల పరిస్థితి మరింత దయనీయంగా, ప్రమాదకరంగా ఉంటుంది. అక్కడ నివసించే వారి జీవితాలు నిత్యం అగ్నిగుండంపైనే ఉన్నట్లుగా అనిపిస్తుంది. విద్యుత్ వైఫల్యాలే కాకుండా, అగ్నిమాపక భద్రతా నిబంధనల పట్ల మనం చూపుతున్న నిర్లక్ష్యం, వాటిని సమర్థవంతంగా అమలు చేయడంలో ఉన్న అలసత్వం కూడా ఇలాంటి విషాదాలకు ముఖ్య కారణాలలో ఒకటి. వాణిజ్య సముదాయాలైనా, బహుళ అంతస్తుల నివాస భవనాలైనా, విద్యా సంస్థలైనా, ఆసుపత్రులైనా చాలా వరకు సరైన అగ్నిమాపక భద్రతా వ్యవస్థలు లేకుండానే కొనసాగుతున్నాయి. కొన్ని చోట్ల ఉన్నా అవి చాలా కాలంగా పనిచేయని స్థితిలో మూలకు పడివుంటాయి. అత్యవసర నిష్క్రమణ మార్గాలు సరుకులతో నిండిపోయి ఉండటం, వాటిని తాళం వేసి ఉంచడం వంటి బాధ్యతారాహితమైన చర్యలు మనకు నిత్యం కనిపిస్తూనే ఉన్నాయి. అగ్నిమాపక పరికరాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయడం, వాటి నిర్వహణపై శ్రద్ధ చూపడం అనేది చాలా చోట్ల మర్చిపోయిన విషయం. కేవలం స్వల్ప మొత్తంలో డబ్బు ఆదా చేయాలనే దురాలోచనతో భద్రతా ప్రమాణాలను గాలికొదిలేస్తున్నారు. ఇది ఎంతటి ఘోరమైన పరిణామాలకు దారితీస్తుందో మనం ఊహించలేం. మానవ ప్రవర్తన కూడా ఈ విషయంలో కీలకమైన పాత్ర పోషిస్తుంది. వంట చేసేటప్పుడు ఏమరుపాటుగా ఉండటం, మండే గుణం కలిగిన వ్యర్థ పదార్థాలను అజాగ్రత్తగా పారవేయడం, ప్రాథమిక అగ్నిమాపక భద్రతా నియమాల గురించి కనీస అవగాహన కూడా లేకపోవడం వంటివి భయంకరమైన ప్రమాదాలకు దారితీస్తున్నాయి. ఇరుకుగా ఉండే ప్రాంతాలలో ఒక చిన్న నిప్పురవ్వ కూడా క్షణాల్లో పెద్ద అగ్ని జ్వాలగా మారి ఎన్నో ప్రాణాలను బలిగొనగలదు. అగ్నిమాపక భద్రతపై ప్రజల్లో విస్తృతమైన అవగాహన కల్పించకపోవడం, పాఠశాలల్లో, కార్యాలయాల్లో తగినంత శిక్షణ లేకపోవడం కూడా ఈ దుర్భర పరిస్థితికి ప్రధాన కారణమవుతోంది. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ మరింత బాధ్యతగా ప్రవర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన ప్రాణాల కంటే ముఖ్యమైనది ఏదీ కాదని గుర్తెరగాలి. ఈ విషమ పరిస్థితిని చక్కదిద్దాలంటే మనం ఒక సమగ్రమైన, బహుముఖ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలి. ప్రభుత్వం తక్షణమే కఠినమైన భవన నిర్మాణ నిబంధనలను ప్రవేశపెట్టి, వాటిని నిక్కచ్చిగా అమలు చేయాలి. నగరంలోని అధిక జనాభా కలిగిన ప్రాంతాల్లో విద్యుత్ మౌలిక సదుపాయాలను ఆధునీకరించడానికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలి. సురక్షితమైన, ధృవీకరించబడిన విద్యుత్ పరికరాల వినియోగాన్ని తప్పనిసరి చేయాలి. విద్యుత్ పనులు అర్హత కలిగిన, శిక్షణ పొందిన నిపుణులచే మాత్రమే నిర్వహించబడేలా చూడాలి. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి. అంతేకాకుండా, అగ్నిమాపక శాఖకు అవసరమైన ఆధునిక పరికరాలు, సిబ్బందిని సమకూర్చాలి. ప్రజల్లో అగ్నిమాపక భద్రతపై ఒక బలమైన అవగాహన సంస్కృతిని పెంపొందించడం అత్యంత కీలకం. దీని కోసం విస్తృతమైన విద్యా ప్రచారాలు, అవగాహన సదస్సులు నిర్వహించాలి. నివారణ చర్యలు తీసుకోవడం ప్రాముఖ్యతను, బాధ్యతాయుతంగా ప్రవర్తించవలసిన ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా తెలియజేయాలి. భవన యజమానులు, నివాసితులు కూడా తమ వంతు బాధ్యతగా ప్రతి అంతస్తులో నాణ్యమైన పొగ గుర్తింపు యంత్రాలు ఏర్పాటు చేసుకోవడం, అందుబాటులో అగ్ని చల్లార్చే పరికరాలు ఉంచుకోవడం, స్పష్టమైనతరలింపు ప్రణాళికలు రూపొందించుకోవడం వంటి చర్యలు తప్పనిసరిగా చేపట్టాలి. అంతేకాకుండా, క్రమం తప్పకుండా అగ్నిమాపక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం కూడా చాలా అవసరం. ఈ విషయంలో ఏమాత్రం అలసత్వం వహించినా దాని మూల్యం ప్రాణాలతో చెల్లించుకోవలసి వస్తుంది. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, మండే పదార్థాలను సురక్షితంగా నిల్వ చేయడం వంటి సాధారణ జాగ్రత్తలు తీసుకోవాలి. హైదరాబాద్‌లో జరిగిన ఈ విషాదకరమైన సంఘటన మనందరికీ ఒక కనువిప్పు లాంటిది. అధికారులు, పాలకులు, భవన యజమానులు, సామాన్య పౌరులు ఇలా ప్రతి ఒక్కరూ తమ బాధ్యతను గుర్తించి, అగ్ని భద్రతకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలి. ఈ దిశగా మనం తీసుకునే ప్రతి చిన్న చర్య కూడా భవిష్యత్తులో ఎన్నో అమూల్యమైన ప్రాణాలను కాపాడుతుంది. సమిష్టిగా కృషి చేస్తేనే సురక్షితమైన, మరింత నిరోధక శక్తి కలిగిన నగరాలను మనం నిర్మించగలం. ఇది కేవలం మన బాధ్యత మాత్రమే కాదు, మన భవిష్యత్తు తరాలకు మనం అందించే అత్యంత విలువైన భద్రతా వారసత్వం కూడా. ఈ విషయంలో ఇంకెంత మాత్రం ఆలస్యం చేయకుండా తక్షణమే చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. నివురుగప్పిన నిప్పులా ఉన్న నగర భద్రతపై మనమందరం కలిసి పోరాడకపోతే, భవిష్యత్తులో మరిన్ని విషాదాలను చూడక తప్పదు. ఇకనైనా మేల్కొని, తగిన జాగ్రత్తలు తీసుకుందాం. మన ప్రాణాలను, మన ఆస్తులను కాపాడుకుందాం. సురక్షితమైన నగర జీవనానికి బాటలు వేద్దాం. ●



# ఉగ్రవాదం మూలాలు పెకలించాలి

సంపతి రమేష్

రాజకీయ, మతపరమైన లేదా సైద్ధాంతిక లక్ష్యాల కోసం జనాభాను లేదా ప్రభుత్వాన్ని బెదిరించడానికి హింసను సృష్టించడం ఉగ్రవాదంగా పేర్కొంటారు. ఉగ్రవాదం దేశ భద్రతకు సవాల్ విసురుతోంది. ప్రజల ఆర్థిక, సామాజిక జీవనాన్ని దెబ్బతీస్తుంది. దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా నష్టం. దేశాభివృద్ధికి విఘాతంగా మారుతుంది. మే 21, 1991లో తమిళనాడులోని శ్రీ పెరంబుదూర్‌లో జాతీయ ఎన్నికలకు పార్టీ అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీ ప్రచార సభలో ప్రసంగిస్తున్నప్పుడు ఉగ్రవాదుల చేతుల్లో హత్యకు గురైయ్యారు. ఆ తర్వాత భారత ప్రభుత్వం ఇటువంటి సంఘటనలు జరగకూడదనే ఉద్దేశ్యంతో ఈ రోజును జాతీయ ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవంగా ప్రకటించింది. ఇది భారతదేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి రోజు అని చెప్పవచ్చు. మానవత్వం, కోసం పాటుపడేలా ప్రజలలో ఐక్యతను పెంపొందించడం కోసం ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రపంచ శాంతి కోసం అహింస సందేశాన్ని ప్రజలకు అవగతమయ్యేలా చేయడం, యువత పెడదోవ పట్టకుండా చేయడం వంటివి ఈ దినోత్సవం ముఖ్యోద్దేశాలు. ఈ రోజున ఉగ్రవాద వ్యతిరేకంగా పోరాడిన వేలాదిమంది సైనికులు చేసినత్యాగాలను గుర్తుచేసుకోవడమే కాక వారికి నివాళుల అర్పిస్తారు. మానవత్వం శాంతి సందేశాన్ని ప్రచారం చేయడం జరుగుతుంది. ఉగ్రవాద మూలాలను వెతకాలి. భారత దేశంలో ఉగ్రవాదం ప్రధానంగా బోర్డర్ నుంచి పొంచి ఉంది. ఇది దేశవ్యాప్తంగా కూడా విస్తరించే ప్రమాదం ఉంది. మన దేశసరిహద్దు దేశాలకు మధ్య ఉన్న రాష్ట్రాలకు నిరంతరం వలసలు రావడం వలన ఉగ్రవాద ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగాచైనా, పాకిస్థాన్ సరిహద్దు రాష్ట్రాలతో మనకు ప్రమాదం ఉంది. ఇటీవల జమ్మూకాశ్మీర్ లోని పహల్గామి ప్రాంతంలో జరిగిన ఉగ్రదాడిలో 28 అమాయక భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాద ముప్పు తొలగిపోయిందన్న నేపథ్యంలో ఈ దాడి జరగడం మరొకసారి భారతదేశాన్ని భయోందోళనలకు గురిచేసింది. దీనికి భారతదేశం ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రతిదాడి చేసింది. ఇప్పటికే భారతదేశంపై పలుమార్లు ఉగ్రదాడి జరిగింది. చాలా ప్రాణ, ఆస్తి నష్టం జరిగింది. కానీ గత కొంతకాలం నుంచి భారత్ వివిధ దేశాలతో కొనసాగిస్తున్న దౌత్య సంబంధాల నేపథ్యంలో ఉగ్రదాడి తగ్గిన సంగతి తెలిసిందే. మరోవైపు భారతదేశంలో వేల సంవత్సరాల నుంచి చాప కింద నీరులా కొనసాగుతున్న సామాజిక వివక్షత వలన అంతర్గత సంఘర్షణలు పెరుగుతున్నాయి. కులం పేరుతో విభజించి అవకాశాలు అందకుండా చేయడం కూడా ఉగ్రవాదమే. ముఖ్యంగా రాజకీయ, సామాజిక, ఆర్థిక అవకాశాలు కొన్ని వర్గాల వారికే అందడం వలన సమాజంలో అంతర్గత కలహాలు పెరిగిపోతాయి. దీంతో గతంలో వామపక్ష తీవ్రవాదం తీవ్రంగా పెరిగిపోయింది. ఇప్పటికీ అక్కడక్కడ కొనసాగుతుంది. దీనికి ప్రధాన కారణాన్ని అన్వేషించి పరిష్కరించాల్సిన అవసరం ప్రభుత్వాలపైన ఉన్నాయి. కానీ ఇటీవల చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కర్రెగుట్టల వద్ద ఆపరేషన్ పేరుతో అణచివేయడం వలన వామపక్ష తీవ్రవాదం అంతం కాదు. అనేక ప్రజా సంఘాల సైతం దీన్ని వ్యతిరేకిస్తున్నాయి. అతిపెద్ద జనాభా గల భారతదేశంలో అంతర్గత బహిర్గత ఉగ్రవాదం అత్యంత ప్రమాదకరం. దీన్ని నిలువరించాలంటే ప్రపంచ దేశాలతో స్నేహపూరిక దౌత్యసంబంధాలను పెంపొందించుకోవాలి. సరిహద్దు దేశాలతో ఉన్న బార్డర్ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలి. ఉగ్రవాదం అంతం చేయడానికి ఆధునిక సాంకేతికతను వాడాలి. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న దేశాలపై నిఘాపెట్టాలి. ముఖ్యంగా మతోన్మాదాన్ని నివారించాలి. కులం పేరుతో కొనసాగుతున్న అణచివేతను తగ్గించాలి. అన్ని రం గాలలో బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అవకాశాలు కల్పించాలి. ఉగ్రవాదం అంటే తుపాకిలతో కాల్చాడం. బాంబులను పేల్చడం ఉగ్రవాదం కాదు, ప్రజలను కులాలుగా, మతాలుగా విభజించడం కూడా అతి భయంకరమైన ఉగ్రవాదమే అని గుర్తెరిగి నడుచుకోవాలి. ●



# ప్రజావాక్కు



### ఆన్‌లైన్ గేమ్స్‌పై నిషేధం విధించాలి

రాష్ట్రంలో ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, బెట్టింగ్‌లపై నిషేధం ఉన్నప్పటికీ చాలా మంది విరివిగా ఆడుతున్నారు. రాష్ట్రంలో నిషేధించిన యాప్‌లను విపిఎన్ సాయంతో లొకేషన్ మారుస్తూ వినియోగిస్తున్నారు. ఈ ఆన్‌లైన్ గేమ్స్ వల్ల యువత డబ్బును కోల్పోవడమే కాకుండా తమ విలువైన ప్రాణాలపైకి తెచ్చుకుంటున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం మరింత కఠినంగా వ్యవహరించాలి.

- ఎం.ముత్యం రెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

### అందాల పోటీలు రాష్ట్రఖ్యాతిని పెంచాయి

పన్నెండురాసులలో నూటఎనిమిది పాదాలున్నట్లుగా అందాల పోటీకి నూట ఎనిమది దేశాల అందగత్తెలలో అందగత్తెగా ఎన్నిక చేయడానికి వారందరని మన తెలంగాణా రాష్ట్రంలోని హైదరాబాద్‌కుఆహ్వానించి, గౌరవించడం రాష్ట్ర ఖ్యాతి మిక్కిలి ఇనుమడించింది. వారికి సకల సదుపాయాలను కలిగించి, ముఖ్యమైన చారిత్రాత్మక ప్రదేశాలకు, మన రామోజి ఫిల్మ్ సిటికి తీసుకెళ్ళడం వంటివి చేసిన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆహ్వానితులు ఎన్నటికి మరచిపోలేరు. వీరి కట్టూ బొట్టు మన హిందూ సంప్రదాయాన్ని ప్రతిఫలించింది. వీరిలో ఎవరో ఒకరు ప్రపంచ సుందరిగా ఎన్నికవుతారు. కానివారు కూడా చాలామందికి బాగా నచ్చుతారు. అందానికి సరియైన నిర్వచనం లేదు. నాకు ఏది అందంగా కనిపిస్తోందో అదే నాకు ఎప్పటికి ఆనందమనిపిస్తుందని ఆంగ్ల రోమాంటిక్ కవి జాన్‌కీట్స్ అన్నాడు. మన తెలుగు కవులు ఇంకా అద్భుతంగా స్త్రీ సౌందర్యాన్ని ఊహకు అందనంతగా అనేక శోభలతో వర్ణించారు.

-డా. ఎన్.ఎస్.ఆర్. మూర్తి, సికింద్రాబాద్

### సౌకర్యాలు కల్పించాలి

పొట్టకూటికోసం వలసకార్మికులు పడే కష్టాలు వర్ణనాతీతం. రెక్కాడితేకానీ డొక్కాడని ఈ భవన కార్మికులకు ఉపాధికరువయిందంటే అతిశయోక్తికాదు. ఏపూటకాపూట శ్రమించి, ఉదరం నింపుకునే వీళ్లకు సౌకర్యాలు చాలా దూరం. అంతేకాకుండా చేసే పనుల్లో దుమ్ము, ధూళి కారణంగా శ్వాసకోశ సమస్యలతో అనారోగ్యపాలవుతుంటారు. ఎక్కువ పనిదినాలు, సొంతిళ్లతోపాటు రేషన్ హెల్త్, లేబర్ కార్డులు, షూ, చేతిగ్లౌస్‌లు, మాస్కులు అందించి ఆదుకొని వీరి జీవితాల్లో వెలుగు నింపాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

### అగ్నిప్రమాదాలను నివారించలేరా?

వేసవి పొడి గాలులు, పెరిగిన ఉష్ణోగ్రతలు, గరిష్ఠ విద్యుత్ లోడ్లుకలిస్తే అగ్నిప్రమాదాలుసంభవించే అవకాశాలు ఎక్కువగా వుంటాయి. ముఖ్యంగా వాణిజ్య ప్రాంతాల్లో అగ్నిప్రమాదాల ప్రమాదం శారీరకంగానే కాక ఆర్థికంగా కూడా వినాశకరంగా మారుతోంది. ఒక్క చిన్న స్పార్క్‌తో వేల కోట్ల విలువైన ఆస్తి కలిపి, ఎన్నో ప్రాణాలు మంటల్లో పోయే అవకాశముంది. ప్రభుత్వం తక్షణం మూడు దిశల్లో చర్యలు చేపట్టాలి. మొదట, అగ్నిమాపక విభాగాన్ని బలోపేతం చేయాలి. ప్రతి మండలానికి ఒక మొబైల్ ఫైర్ స్టేషన్, వేగవంతమైన రగడ నీటి ట్యాంకర్లు, ఆధునిక ఫోమ్ సిస్టమ్‌లు అందుబాటులో ఉంచాలి. రెండవది, నిరంతర తనిఖీలు, శీతల పానీయ చేటిగళ్లు, గాజు ప్యానెల్లు, ఎయిర్‌కండిషనర్ లైను లాంటి అధిక లోడ్ ప్రాంతాల్లో ఎలక్ట్రికల్ సేఫ్టీ ఆడిట్లు నెలసారి నిర్వహించి, తప్పులైతే వెంటనే సరిపెట్టాలి. మూడవది, ప్రజలకు అవగాహన ప్రతి రెవెన్యూ గ్రామంలో వేసవి ప్రారంభానికి ముందే 'ఫైర్ సేఫ్టీ వారాలు' జరిపి, గృహాల్లో ప్రత్యేక భద్రతాచర్యలు, గ్యాస్ సిలిండర్ నిర్వహణ, పొడువు చర్చలు నిర్వహించాలి.

- సి.హెచ్. ప్రతాప్, శ్రీకాకుళం

### క్లీన్ సిటీగా నగరం

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే భావనతో ఇటీవల తెలంగాణాప్రభుత్వం గోడల మీద రాతలను వాల్‌పోస్టర్స్‌ను నిషేధించింది. దీన్ని ఉల్లంఘిస్తే ఫైన్ వేస్తామని తెలిపింది. ఇది ముమ్మాటికీ హర్షణీయం. అలాగే బ్యానర్ ఫ్లెక్సీలపై కూడా చర్యలు తీసుకోవాలి. గతప్రభుత్వం బ్యానర్ ఫ్లెక్సీలపై నిషేధం విధించింది. కానీ నగరంలో విచ్చలవిడిగా బ్యానర్లు ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. రోడ్లపై చెత్తను వేయకూడదు.

-ఎస్. శేషగిరి, సికింద్రాబాద్

### అవినీతిని అరికట్టాలి

ఇటీవల ఉభయరాష్ట్రాల్లో కొన్ని లక్షల ప్రజలకు ఎన్నో విషయాల్లో సమస్యలు ఎదురవుతున్నాయి. అత్యంత ఉన్నత అధికార హోదా ఉన్న వ్యక్తులు చాపకింద నీరులా అవినీతి, అధికార దుర్వినియోగం చేస్తూ బయట పడుతున్నారు. రాజును బట్టి రాజ్యం అన్నారు పెద్దలు. ఆ హోదాకి విలువ, ప్రజలకు రక్షణ అప్పుడే సాధ్యం. ఏ ప్రభుత్వమైన ప్రజల సంక్షేమానికి పెట్టిన పథకాలు అమలు బాధ్యత ప్రభుత్వానిదే. వాటిని సరిదిద్దేందుకు ఏదైనా సహేతుక చర్య తీసుకోవచ్చు.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# మానవహక్కుల కార్యవర్గాన్ని నియమించాలి

టేకి.సురేష్ కుమార్

ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల సంఘంలో దాదాపు14 నెలల నుంచి చైర్మన్, సభ్యుల నియామకం జరగని కారణంగా..వేలాది హక్కుల ఉల్లంఘన ఫిర్యాదులు అపరిష్కృతంగా గత ప్రభుత్వ కాలం నుంచే ఉన్నాయి. గత ప్రభుత్వ హయాంలో 2024లో సదరు నియమకానికి దరఖాస్తులు ఆహ్వానించగా జూన్ 2024లో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం సదరు నియమకాలు పారదర్శకంగా, నిబద్ధతగా జరపాలని మరల నూతనంగా దరఖాస్తులని ఆహ్వానించి దాదాపు 6నెలలు కావస్తున్నా ఎంపిక, నియామక ప్రక్రియ జరగపోవడానికి కారణమేమిటో సామాన్య ప్రజలకు, విజ్ఞానవంతులకు, మానవ హక్కుల సంఘాల కార్యకర్తలకు అర్థం కావడం లేదు.! ప్రభుత్వం చొరవ చూపి తక్షణమే సమర్థుల్ని, సేవాభావం గల వారిని మానవహక్కుల సంఘం చైర్మన్, సభ్యులుగా నియమిస్తే బాగుంటుందని ప్రజలు ఆశాభావంతో ఎదురుచూస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ (ఎస్.హెచ్.ఆర్.సి) మానవ హక్కుల రక్షణ కోసం ఏర్పాటు చేయబడిన ఒక చట్టబద్ధమైన సంస్థ. మానవ హక్కుల పరిరక్షణ చట్టం 1993, ద్వారా ఏర్పడ్డ కేంద్ర(ఎన్.హెచ్. ఆర్. సి), రాష్ట్ర (ఎస్.హెచ్.ఆర్.సి) మానవ హక్కుల సంఘాలకు..సివిల్ న్యాయ స్థానాలకున్న అధికారాలు ఉంటాయి. ఈ కమిషన్ మానవ హక్కుల ఉల్లంఘనలను, వినతులు, విజ్ఞప్తులు, పరిశీలిస్తుంది. పరిశోధించి సంబంధిత చర్యలు తీసుకోవడానికి బాధ్యత వహిస్తుంది. ప్రజల హక్కులను రక్షించే బాధ్యత వహిస్తుంది. ఉల్లంఘనల ఫిర్యాదులను, వినతులు, విజ్ఞప్తులు స్వీకరించి వాటిని పరిశీలిస్తుంది. ఉల్లంఘనలు కన్ఫర్మ్ అయితే కమిషన్ సంబంధిత చర్యలు తీసుకుంటుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్‌ను, ఇద్దరు సభ్యులని(ఎస్.హెచ్.ఆర్.సి).. ముఖ్యమంత్రి చైర్మన్గా, శాసనసభ స్పీకర్, శాసనమండలి చైర్మన్, హోం మంత్రి, ప్రతిపక్ష నాయకుడు (లేదా అత్యధిక ఎమ్మెల్యే స్థానాలు గెలిచిన మరో పార్టీ నాయకుడు) సభ్య లుగా గల ఎంపిక కమిటీ సిఫార్సు మేరకు గవర్నర్ నియమిస్తారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19 నుంచి 35వ ఆర్టికల్ వరకు ప్రాథమిక హక్కుల గురించి సవివరంగా తెలియజేయబడింది. వాటినే మానవ హక్కులుగా పేర్కొనడం జరుగుతుంది. మానవ హక్కుల సంఘ పరిధి లో..బాలల హక్కులు, వయోవృద్ధుల హక్కులు, మహిళల హక్కులు, బాల కార్మికుల హక్కులు., హెచ్ఐవి/ఎయిడ్స్ (పరిరక్షణనిరోధ చట్టం)2017, ప్రజారోగ్య పరిరక్షణ చట్టం తదితర చట్టాల పరిధిలో అంశాలు కూడా పరిశీలించి తగు ఆదేశాలు ఇచ్చే అవకాశం కూడా ఈచట్ట పరిధిలో ఉంది. మానవ హక్కుల ఉల్లంఘనల ఫిర్యాదులను నేరుగా స్వీకరిస్తుంది, ఫిర్యాదులు పోస్టు, కొరియర్, ఫ్యాక్స్, ఈమెయిల్ ద్వారా పంపవచ్చు. జాతీయ మానవ హక్కుల కమిషన్ ఆన్లైన్ల ద్వారా కూడా ఫిర్యాదులు స్వీకరిస్తుంది. ప్రస్తుతం రాష్ట్ర కమిషన్లో ఆన్లైన్లో సమర్పించే సదుపాయాలు అందుబాటులోకిరాలేదు. ఫిర్యాదులు స్వీకరించిన తర్వాత కమిషన్ వాటిని పరిశోధిస్తుంది. ఉల్లంఘనలపై సిఫారసులను చేస్తుంది. అవసరమైన చర్యలు తీసుకుంటుంది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అప్పటి ప్రతిపక్ష నాయకులు నేటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు ఎత్తు పెంచుతున్న సందర్భంగా మన తెలుగు రాష్ట్రాలకు నీరు అందక, రైతులు, ప్రజలు చాలా ఇబ్బందులు పడతారని తెలుగు రాష్ట్రాల భవిష్యత్తుని ఆలోచించి నాడు బాబ్లీ ప్రాజెక్టు సందర్శనకు వెళ్ళగా మహారాష్ట్ర ప్రభుత్వాధికారుల నిరంకుశ చర్యల వల్ల దాదాపు మూడు రోజుల పాటు చాలా ఇబ్బందులకు గురి కాగా అప్పుడు రాజమండ్రికి చెందిన విశ్వశామలం సామాజిక సేవా సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి టి.సురేష్ కుమార్, అధ్యక్షులు కోటిలింగేశ్వరరావులు ఓ ఫిర్యాదును జాతీయ మానవ హక్కుల కమిషన్‌కి ఫ్యాక్స్ ద్వారా.. సమర్పించి రాష్ట్ర క్యాబినెట్ మంత్రి హోదా పార్లమెంట్ సభ్యులు పై మహారాష్ట్ర ప్రభుత్వ అప్పటి పోలీసుల ప్రవర్తన పై చర్యలు తీసుకుని, రిలీఫ్ ఇవ్వాల్సిందిగా కోరడం జరిగింది. దానిపై స్పందించిన జాతీయ మానవ హక్కుల కమిషన్ మహా రాష్ట్ర డీజీపీకి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి నోటీసులు జారీ చేసి వెంటనే హైదరాబాదు చేరుకునే ఏర్పాట్లు చేయించింది.! అదే సందర్భంలో ఆ తదుపరి టిడిపి రాజ్యసభ సభ్యులు మైసూరారెడ్డి కూడా ఓ ఫిర్యాదును జాతీయ మానవ హక్కుల కమిషన్‌కి నేరుగా అందించారు.! జూన్ 2014లో హిమాచల్ ప్రదేశ్‌లో ఒక విషాద సంఘటన జరిగింది. హైదరాబాద్‌కు చెందిన 24 మంది ఇంజనీరింగ్ విద్యార్థులు థలోట్ సమీపంలోని బియాస్ నదిలో కొట్టుకుపోయారు. ముందస్తు హెచ్చరిక లేకుండా లార్జీ ఆనకట్ట నుండి అకస్మాత్తుగా నీరు విడుదల కావడంతో విద్యార్థులు కొట్టుకుపోయారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటోగా విచారణకు స్వీకరించి ప్రమాదంలో మరణించిన విద్యార్థుల కుటుంబాలకు నష్ట పరిహారం వచ్చేలా చేసింది. సమైక్యాంధ్ర ఉద్యమంలో భాగంగా విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో విద్యార్థులు 8 రోజులుగా నిద్ర ఆహారాలు మాని నిరాహార దీక్షలో పాల్గొన్న సందర్భంగా వారి ఆరోగ్యం బాగా క్షీణిస్తుందనే వార్తల నేపథ్యంలో రాజమండ్రికు చెందిన సామాజిక కార్యకర్త టి.సురేష్ కుమార్.. ఫ్యాక్స్ ద్వారా రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ సుభాషన్ రెడ్డి గారికి ఫిర్యాదు చేయగా.. వెంటనే స్పందించిన కమిషన్ దీక్షలో ఉన్నవిద్యార్థులకి వైద్య సదుపాయాలు కల్పించి, వారిని కాపాడేలా చేసింది. ఈ మానవ హక్కుల కమిషన్ సభ్యులుగా నియామకంలో రాజకీయ పార్టీ చరిత్ర(రాజకీయపార్టీ సభ్యులుగా) ఉన్న వారిని నియమించకూడదని, అలాగే లాభదాయక పదవుల్లో ఉన్న వారు నియమింపబడకూడదని చట్టం నిర్దేశిస్తుంది.! సమర్థులు, సరైన వారు, సేవాభావం గలవారు, చైర్మన్గా, సభ్యులుగా నియామకం జరిపితే., అటు ప్రజలకు ఇటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ సామాన్య ప్రజల హక్కుల పరిరక్షణలో వారికి వెన్నుదన్నుగా ఉంటారనిప్రజల ఆశాభావం. కర్నూల్లో గల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ కార్యాలయంలో నేటికే వేలాదిగా వినతులు, ఫిర్యా దులు గత 14 నెలలుగా చైర్మన్, సభ్యులనియామకం జరగనికారణంగా అపరిష్కృతంగా ఉన్నాయి. కూటమి ప్రభుత్వంముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్‌లు సమర్థవంతంగా ప్రజారంజక పాలన అందిస్తున్న సందర్భంగా వెంటనే మానవ హక్కుల కమిషన్ చైర్మన్, సభ్యులు నియమించి మరింత ప్రోత్సాహం అందించాలి. ●



# వక్ఫ్ సవరణచట్టంపై 3 అంశాలపైనే విచారణ!



## అభ్యంతరం తెలిపిన కపిల్‌సిబాల్, అభిషేక్ మనుసింఘ్వి

**న్యూఢిల్లీ, మే 20:** వక్ఫ్ సవరణ చట్టాన్ని సవాలు చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై సిజెఐ బిఆర్ గవాయ్, జస్టిస్ ఆగస్టిన్ జార్జ్ మాసితో కూడిన ధర్మాసనం మంగళవారంనాడు విచారణ జరిపింది. ఈ సందర్భంగా సిజెఐ కీలక వ్యాఖ్యలు చేశారు. పార్లమెంటు ఆమోదించిన చట్టం రాజ్యాంగబద్ధమేననే భావన ఉందని, స్పష్టమైన సందర్భం వెల్లడి కానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోకూడదని అన్నారు. మరీ ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో కోర్టులు జోక్యం చేసుకోరాదన్నారు. అంతకన్నా తాము చెప్పవలసిన అవసరం లేదని చెప్పారు. వక్ఫ్‌ను స్వాధీనం చేసుకోవడం ఈ చట్టం ఉద్దేశమని పిటిషనర్ల తరఫు లాయర్ కపిల్ సిబాల్ అన్నప్పుడు సిజెఐ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ చట్టంపై గత విచారణ సందర్భంగా, మూడు అంశాలపై మధ్యంతర ఆదేశాలు జారీ చేయడానికి వాదనలు వింటామని ధర్మాసనం పేర్కొంది. వాటిలో వక్ఫ్ బై యూజర్, వక్ఫ్ కౌన్సిల్, స్టేట్ వక్ఫ్ బోర్డులకు ముస్లిమేతరుల నామినేషన్, వక్ఫ్ కింద ప్రభుత్వ భూముల గుర్తింపు వంటివి ఉన్నాయి. సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్, వక్ఫ్ బోర్డుల్లో ముస్లిమేతరులను నియమించమని, ఈ మూడు అంశాలపై వెంటనే ఎలాంటి చర్యలు తీసుకోమని సుప్రీంకోర్టుకు గత విచారణలో కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది.

కాగా, మంగళవారం విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా మాట్లాడుతూ, వక్ఫ్ చట్టం చెల్లుబాటును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడానికి విచారణను మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. కోర్టు గుర్తించిన మూడు అంశాలకు తాము సమాధానం దాఖలు చేశామన్నారు.

అయితే ఇప్పుడు పిటిషనర్ల లిఖిత పూర్వక సమాధానాలు ఇతర అంశాలను ప్రస్తావించాయని, విచారణను ఈ మూడు అంశాలకే పరిమితం చేయాలని కోరారు. ఇందుకు పిటిషనర్ల తరఫునహాజరైన సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, అభిషేక్ మను సింఘ్వి అభ్యంతరం తెలిపారు. ఈ కేసును విచారించి, మధ్యంతర ఉపశమనం ఎక్కడ ఇవ్వొచ్చో పరిశీలిస్తామని గత సిజెఐ (సంజీవ్ ఖాన్నా) చెప్పారని, అందువల్ల కేవలం మూడు అంశాలకే తాము పరిమితమవుతామని చెప్పలేమని అన్నారు. వక్ఫ్‌భూములను లాక్కోవడానికే చట్టం తెచ్చారని సిబాల్ వాదించారు. ఎలాంటి ప్రక్రియ లేకుండా వక్ఫ్ ఆస్తులను లాక్కోవడమే చట్టం ఉద్దేశమన్నారు. వక్ఫ్‌ను క్రియేట్ చేయాలంటూ ఒక వ్యక్తి కనీసం ఐదేళ్లు ఇస్లాంలో ఉండాలనే షరతును సిబాల్ ప్రస్తావించారు. నేను మరణశయ్యపై ఉండి వక్ఫ్ ఏర్పాటు చేయాలనుకుంటుంటే ముస్లింగా ఉన్నట్లు ప్రూవ్ చేసుకోవాలి. ఇది రాజ్యాంగ విరుద్ధం అని అన్నారు. ఇది ఖచ్చితంగా వక్ఫ్ ఆస్తులను స్వాధీనం చేసుకునే చట్టమేనని వాదించారు. సీజేఐ ఇందుకు స్పందిస్తూ, పార్లమెంటులో ఆమోదించిన చట్టానికి రాజ్యాంగబద్ధత ఉంటుందని, స్పష్టమైన సందర్భం వెల్లడికానప్పుడు కోర్టులు జోక్యం చేసుకోలేవని అన్నారు. ముఖ్యంగా ప్రస్తుత పరిస్థితిలో ఇంతకంటే తాము ఏమీ చెప్పాలనుకోవడం లేదని స్పష్టం చేశారు. ఇంతకు ముందు ఏప్రిల్ 17న జరిగిన విచారణలో వక్ఫ్ బైయూజర్‌తో సహా ఏ వక్ఫ్ ఆస్తిని డీనోటిఫై చేయబోమని కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు హామీఇచ్చింది.

అలాగే, వక్ఫ్ బోర్డులలో కొత్త నియామకాలు చేపట్టబోమని సుప్రీం కోర్టుకు తెలిపింది. ఇదిలా ఉండగా మూడు అంశాల విషయానికి వస్తే వక్ఫ్ బై యూజర్ లేదంటే వక్ఫ్ బై డీడ్ కింద వక్ఫ్‌గా ప్రకటించిన ఆస్తులను తొలగించే అధికారం. రాష్ట్రాల వక్ఫ్ బోర్డులు, సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ ముస్లిమేతరులను నియమించడాన్ని ముస్లింలు వ్యతిరేకించడం రెండో అంశం కాగా. మూడో అంశం నిబంధనకు సంబంధించింది. సర్వే బాధ్యత సర్వే కమిషనర్ నుంచి కలెక్టర్ అధికారం ఇవ్వడంపై ముస్లిం సంఘాల్లో తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.



# గాజాలో ఇజ్రాయెల్ మారణహోమం

## తాజా దాడుల్లో 60మంది పైగా మృతి

**గాజాసిటీ, మే 20:** గాజాలో ఇజ్రాయెల్ మారణ హోమాన్నిసృష్టిస్తోంది. గాజాలోని పలు ప్రాంతాలపై భీకర దాడులకు పాల్పడుతోంది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇజ్రాయెల్‌కు వెళ్లకుండానే మధ్యప్రాచ్య పర్యటనను ముగించిన తర్వాత ఐడీఎఫ్ తమ దాడులకు మరింత తీవ్రతరం చేసింది. గాజాలోని నివాస ప్రాంతాలు, ఆసుపత్రులపై విరుచుకుపడుతోంది. సోమవారం రాత్రి కూడా ఉత్తర గాజా, డీర్ ఆల్ బలా, ఖాన్ యూనిస్ ఇజ్రాయెల్ దళాలు తమ దాడులను కొనసాగించాయి. ఈ దాడుల్లో దాదాపు 60 మందికిపైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయినట్లు పాలస్తీనా ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. ఉత్తర గాజాలో జరిపిన వైమానిక దాడుల్లో 22 మంది, డీర్‌ఆల్ బలాపై జరిపిన దాడిలో 13 మంది, సమీపంలోని నుసెయిరాత్ శరణార్థి శిబిరంపై జరిగిన మరో దాడిలో 15 మంది, దక్షిణ నగరమైన ఖాన్ యూనిస్‌లో జరిగిన రెండు దాడుల్లో 10 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. హమాస్‌ను అంతమొందించి ఆ ఉగ్రసంస్థ చెరలో ఉన్న బందీలను విడుదల చేయడమే తమ లక్ష్యమని ఇజ్రాయెల్ సేనలుతెలిపాయి.

మరోవైపు గాజాపోరు మొదలైనప్పటి నుంచి ప్రాణాలు కోల్పోయిన పాలస్తీనియుల సంఖ్య 55 వేలు దాటినట్లు గాజా ఆరోగ్యశాఖ తెలిపింది. మార్చి 18న కాల్పుల విరమణ ఒప్పందం ఉల్లంఘనకు గురైనప్పటి నుంచి గాజాలో 3వేల మందికిపైగా మరణించారు. ఇజ్రాయెల్ ప్రధాని గాజాస్ట్రిప్‌ను పూర్తిగా స్వాధీనం చేసుకుంటామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు ప్రకటించారు.

# సాయం అందకపోతే గాజాలో 14వేల మంది చిన్నారులు మృత్యువాత

## ఐక్యరాజ్యసమితి మానవతాసాయం విభాగం హెచ్చరిక

**గాజాసిటీ, మే 20:** ఇజ్రాయెల్ భీకర దాడులతో గాజాలో పరిస్థితులు పూర్తి అధ్వాన్నస్థితికి చేరుకున్నాయి. ప్రజలజీవనంఅస్తవ్యస్థంగా మారింది. ఇప్పటికే గాజాను అన్నివైపులా నిర్బంధించిన ఇజ్రాయెల్‌పరిమిత స్థాయిలో మాత్రమే మానవతా సాయానికిఅనుమతిస్తోంది. ఆ ప్రాంతంలో ఆకలికేకలు మిన్నంటుతున్నాయి. ఈపరిస్థితిపై స్పందించిన ఐక్యరాజ్యసమితి మానవతాసాయం విభాగం తీవ్ర ఆందోళన వ్యక్తంచేసింది.సాయం ఇలాగే కొనసాగితే మరో రెండురోజుల్లో 14 వేల మంది చిన్నారులు మరణించే ప్రమాదం ఉందని హెచ్చరించింది. 11 వారాలక్రితం పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయెల్‌నిర్బందించింది. అమెరికా, కెనడా, ఫ్రాన్స్, యుకె ఒత్తిడిచేయడంతో పరిమితస్థాయిలో గాజాలోకి మానవతా సాయాన్ని ఇజ్రాయెల్ అనుమతిస్తోంది. చిన్నారులతో సహా గాజావాసులకు ఇటీవల ఐదు ట్రక్కుల మానవతా సాయం మాత్రమే అందింది. వారికి మరింత సాయం అవసరమని లేదంటే 48 గంటల్లో 14 వేలమంది చిన్నారులు చనిపోయే ప్రమాదం ఉందని తెలిపింది. అక్కడున్న చిన్నపిల్లలు, తల్లులు పోషకాహార లోపంతో బాధపడుతున్నారని సమితిప్రతినిది టామ్ ఫ్లెచర్ హెచ్చరించారు.

మానవతాసాయం విషయంలో ఇజ్రాయెల్ తీరును బ్రిటన్, ఫ్రాన్స్, కెనడాలు తీవ్రంగా ఖండించాయి. గాజాకు మానవతా సాయంపై ఆంక్షలు వెనక్కితీసుకోకపోతే తామంతా ఉమ్మడి కార్యాచరణ తీసుకుంటామని హెచ్చరించాయి. తాజాగా ఇజ్రాయెల్ తీరుపై ఐక్యరాజ్య సమితికూడా స్పందించింది. పోషకాహారంతో కూడిన 100 ట్రక్కులసాయాన్ని గాజాలోకి అనుమతించాలని, చిన్నారుల ప్రాణాలు రక్షించాలని సూచించింది.



మాలూరు రామస్వామి శ్రీనివాసన్ (ఫైల్)

# అణుఇంధన కమిషన్ మాజీ ఛైర్మన్ కన్నుమూత

**ఉదగమండళం, మే, 20:** మాజీ అణు శాస్త్రవేత్త, అటామిక్ ఎనర్జీ కమిషన్ మాజీ ఛైర్మన్ మాలూరు రామస్వామి శ్రీనివాసన్ మంగళవారం కన్నుమూశారు. ఆయన వయసు 95 ఏళ్లు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. స్వదేశీ అణ్వాయుధ కార్యక్రమ రూపకల్పనలో డాక్టర్ హోమీ బాబాతో కలిసి శ్రీనివాసన్ పనిచేశారు. ప్రతిష్టాత్మక పద్మ విభూషణ్ పౌర పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. శ్రీనివాసన్ మృతి పట్ల ప్రభుత్వం నివాళి అర్పించింది. శ్రీనివాసన్ బెంగుళూరులో జనవరి5, 1930లో జన్మించారు. సైన్స్ సబ్జెక్టులో మైసూరు నుంచి ఇంటర్ చదివారు. 1950లో మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ పొందారు. 1952లో మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. కెనడాలోని మాంట్రియల్‌లో ఉన్న మెకగిల్ యూనివర్సిటీ నుంచి ఎంఫిల్ పూర్తిచేశారు.1955లో ఆయనడిఎఇలో చేరాడు. తొలి అటామిక్ పవర్ స్టేషన్ నిర్మాణానికి 1959 ఆగస్టులో డాక్టర్ శ్రీనివాస్‌ను ప్రిన్సిపల్ ప్రాజెక్టు ఇంజినీర్‌గా నియమించారు. దేశ అణ్వాయుధ కార్యక్రమాల రూపకల్పన అతని నాయకత్వంలో సాగింది. దేశవ్యాప్తంగా నెలకొల్పిన న్యూక్లియర్ పవంట్ ప్రాజెక్టుల ప్లానింగ్, ఆపరేషన్స్ అన్నీ చూసుకున్నారు. 1987లో అటామిక్ ఎనర్జీకమిషన్‌ఛైర్మెన్‌గా, అణు ఇంధన శాఖకార్యదర్శిగానియమితుడయ్యారు. ఆయనకు 1984లో పద్మశ్రీ, 1990లో పద్మ భూషణ్, 2015లో పద్మవిభూషణ్ అందుకున్నారు.

# ప్రముఖ ఖగోళ శాస్త్రవేత్త జయంత్ నార్లికర్ కన్నుమూత

**పూణె, మే 20:** ప్రముఖ ఖగోళ, శాస్త్ర సాంకేతిక శాస్త్రవేత్త, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత డాక్టర్ జయంత్ విష్ణు నార్లికర్ మంగళవారం పూణేలో కన్నుమూశారు. ఆయన వయసు 87 సంవత్సరాలు. డాక్టర్ జయంత్ విష్ణు నార్లికర్ ప్రఖ్యాత ఖగోళ, సైన్స్ కమ్యూనికేషన్ శాస్త్రవేత్తగా ప్రసిద్ధి గాంచారు. ఆయనకు పద్మ విభూషణ్ పురస్కారం కూడా లభించింది. కుటుంబ వర్గాల సమాచారం ప్రకారం, డాక్టర్ నార్లికర్ మంగళవారం ఉదయం నిద్రలోనే మరణించారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు. జూలై 19, 1938న జన్మించిన డాక్టర్ నార్లికర్ తన ప్రాథమిక విద్యను బనారస్ హిందూ విశ్వవిద్యాలయర్‌లో పూర్తి చేశారు. తర్వాత ఉన్నత విద్యను కేంబ్రిడ్జ్‌లో పూర్తి చేశారు. ఆ తర్వాత టాటా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (1972-1989)లో చేరడానికి భారతదేశానికి తిరిగి వచ్చాడు. విష్ణు నార్లికర్ నాయకత్వంలో సైద్ధాంతిక ఖగోళ భౌతిక శాస్త్ర సమూహాన్ని విస్తరించారు. ఇది క్రమంగా అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. 1988లో యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ డాక్టర్ నార్లికర్‌ను ప్రతిపాదిత ఇంటర్ యూనివర్శిటీ సెంటర్ ఫర్ ఆస్ట్రానమీ అండ్ ఆస్ట్రోఫిజిక్స్‌ని స్థాపించడానికి వ్యవస్థాపక డైరెక్టర్‌గా ఆహ్వానించింది.

2003లో పదవీవిరమణ చేసేవరకు ఆయన డైరెక్టర్ పదవిలో కొనసాగారు. డాక్టర్ నార్లికర్‌కు 1965లో 26 ఏళ్లకు చిన్న వయసులోనే పద్మభూషణ్ లభించడం విశేషం. 2004లో ఆయనకు పద్మవిభూషణ్ లభించింది. 2011లో మహారాష్ట్ర ప్రభుత్వం ఆయనకు రాష్ట్ర అత్యున్నత పౌర పురస్కారమైన మహారాష్ట్ర భూషణ్‌ను ప్రదానం చేసింది. 2014లో భారతదేశపు ప్రముఖ సాహిత్య సంస్థ సాహిత్య అకాడమీ, ప్రాంతీయ భాష (మరాఠీ) రచనలో అత్యున్నత పురస్కారానికి ఆయన ఆత్మకథను ఎంపిక చేసింది.

## వివాహేతరబంధంతో విడాకులు తీసుకున్న మహిళ

# భరణం పొందేందుకు అర్హతలేదు

## చత్తీస్‌గఢ్ హైకోర్టు సంచలన తీర్పు

**రాయ్‌పూర్, మే 20:** విడాకులు తీసుకున్న మహిళకు భరణానికి సంబంధించిన కేసులో ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ఓ సంచలన తీర్పును ఇచ్చింది. వివాహేతర సంబంధం కారణంగా తన మాజీ భర్త నుంచి విడాకులు తీసుకున్న మహిళ భరణం పొందటానికి అనర్హురాలని తీర్పునిచ్చింది. ఆమెకు నెలకు రూ.4,000 ఇవ్వాలని ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు కొట్టివేసింది. 2021లో తన భర్త ఇంటిని విడిచిపెట్టి 2019లో రాయ్‌పుర్‌లో హిందూ ఆచారాలతో వారిద్దరికీ వివాహం జరిగింది. అయితే భర్త తనను మానసికంగా, శారీరకంగా హింసిస్తున్నారంటూ మార్చి 2021లో ఇంటిని విడిచిపెట్టి ఆమె వెళ్లిపోయారు. అనంతరం ఆమె భర్త తనతో క్రూరంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ రాయ్‌పూర్ ఫ్యామిలీ కోర్టులో భరణం కేసు దాఖలు చేశారు. అయితే, దీనిపై స్పందించిన భర్త, తన తమ్ముడితో వివాహేతర సంబంధం పెట్టుకుందని ఆరోపిస్తూ భార్యతో విడాకుల కోసం పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రశ్నించగా, తనను తప్పుడు కేసులో ఇరికిస్తానంటూ ఆమె బెదిరించిందని కూడా ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలోనే దీనిపై విచారించిన ఫ్యామిలీ కోర్టు 2023 సెప్టెంబర్ 8న భార్య వివాహేతర సంబంధం పెట్టుకుందని పేర్కొంటూ విడాకులు ఇవ్వాలని ఆదేశించింది. అనంతరం నవంబర్ 6న భార్యకు నెలవారీ భరణం రూ.4,000 చెల్లించాలని కోర్టు తీర్పునుచ్చింది. అయితే దీనిపై ఆమె సంతృప్తి చెందకుండా దానిని రూ.20,000కి పెంచాలని డిమాండ్ చేశారు. చివరికి ఫ్యామిలీ కోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఛత్తీస్‌గఢ్ హైకోర్టును ఆశ్రయించారు. అయితే, భర్త తరఫున వాదించిన న్యాయవాదులు, ఆమెకు భరణం లభించదని హైకోర్టుకు తెలిపారు. తన క్లయింట్ భార్య, తన భర్త తమ్ముడితో వివాహేతర సంబంధం పెట్టుకున్నందున భరణానికి అనర్హురాలని కోర్టు ముందు చట్టబద్ధంగా నిరూపించారు. ఈక్రమంలోనే తీర్పునిచ్చిన కోర్టు, భర్తకు అనుకూలంగా విడాకులూ మంజూరు చేసింది. సెక్షన్ 125(4)లోని నిబంధనను పరిగణనలోకి తీసుకోకుండా భరణం ఉత్తర్వు జారీ చేశారంటూ భర్త తరపున న్యాయవాది తెలిపారు. భర్త తరఫు న్యాయవాది వాదనతో హైకోర్టు అంగీకరించింది. భార్య వివాహేతర సంబంధం కారణంగా ఫ్యామిలీ కోర్టు విడాకులిచ్చిన నేపథ్యంలో ఆమె భరణం పొందడానికి అనర్హురాలు అనడానికి తగిన సాక్ష్యమవుతుందని హైకోర్టు పేర్కొంది. సివిల్ కోర్టు జారీ చేసిన ఆదేశానికి విరుద్ధంగా హైకోర్టు వేరే అభిప్రాయాన్ని తీసుకోవడం సాధ్యం కాదని పేర్కొంది. కాబట్టి ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులు భార్య వివాహేతర సంబంధంలో జీవిస్తున్నట్లు స్పష్టంగా నిరూపిస్తుందని చెప్పింది. అందువల్ల ఆమె భర్త నుంచి భరణం పొందేందుకు అనర్హురాలని హైకోర్టు అభిప్రాయపడింది.

# పంజాబ్ మూడు చెక్‌పోస్టులవద్ద బిఎస్ఎఫ్ బీటింగ్ రిట్రీట్ వేడుకలు



**ఛండీఘర్, మే 20:** భారత్‌పాకిస్థాన్‌లమధ్య నెలకొన్న ఉద్రిక్తతలకారణంగా నిలిపివేసిన బీటింగ్ రిట్రీట్ వేడుకలు మళ్లీ ప్రారంభం అయ్యాయి. మూడు జాయింట్ చెక్‌పోస్టులవద్ద కూడా కొనసాగినట్లు భారత్ ఆర్మీ తెలిపింది. పంజాబ్ ఫ్రాంటియర్‌లోని అమృత్‌సర్‌వద్ద అట్టారి, ఫిరోజ్‌పూర్‌లోని హుస్సేనీవాలా, ఫజిల్లాలోని సాద్‌కీ వద్ద ఈబీటింగ్ రిట్రీట్ వేడుకలు కేవలం మీడియా సిబ్బందికోసం నిర్వహించారు. ఇక సాధారణ ప్రజానీకం కూడా సందర్శించేందుకు ఈనెల 21వతేదీనుంచి అనుమతిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఆపరేషన్ సిందూర్ కారణంగా బిఎస్ఎఫ్ అట్టారి సరిహద్దువద్ద ఈ బీటింగ్ వేడుకను నిలిపివేసింది. పహల్గాంవ్ ఉగ్రదాడి తర్వాత రెండుదేశాలమధ్య అత్యంత తీవ్రస్థాయి ఉద్రిక్తతలు నెలకొన్న సంగతి తెలిసిందే. అయితే ఈ వేడుకలో బిఎస్ఎఫ్‌దళాలు పాకిస్తాన్ రేంజర్స్‌తో కరచాలనంచేయడం కానీ, ఇరువైపులా గేట్లు తెరవడం కానీ, పతాకాలను అవనతం చేయడం కానీ ఉండవని బిఎస్ఎఫ్ తెలిపింది. ప్రజాబాహుళ్యం లేకుండానే జెండాలను అవనతంచేస్తారు. ఈనెల 8వ తేదీనుంచి బిఎస్ఎఫ్ ఈ మూడు జాయింట్ చెక్‌పోస్టులవద్ద ప్రజల సందర్శనను రద్దుచేసింది. పంజాబ్ కేబినెట్‌మంత్రి కులదీనప్‌సింగ్ ధలివాల్ షాపూర్ సరిహద్దుపోస్టును సందర్శించి అజ్నాలావద్ద బిఎస్ఎఫ్ అధికారులు, సిబ్బందిని కలిసి చర్చలుజరిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా వారిపొలాల్లో పనులుచేసుకునేందుకు అనుమతించాలని కోరారు.



# గోల్డ్ స్మగ్లింగ్‌కేసులో నటి రన్యారావుకు బెయిల్

**బెంగళూరు, మే 20:** గోల్డ్ స్మగ్లింగ్ కేసులో కన్నడ నటి రన్యారావుతో పాటు తరుణ్ రాజ్ కొండూరుకు బెంగళూరు కోర్టు మంగళవారం బెయిల్ మంజూరుచేసింది. ఆర్థిక నేరాల ప్రత్యేకకోర్టు ఇద్దరికి షరతులతోకూడిన బెయిల్‌ను మంజూరు చేసింది. రూ.2లక్షల చొప్పున వ్యక్తిగత బాండ్, ఇద్దరి పూచీకత్తుతో బెయిల్‌ని ఇచ్చింది. అధికారులు పిలిచిన సమయంలో తప్పనిసరిగా విచారణకు హాజరు కావాలని ఆదేశించింది. సాక్ష్యాలను తారుమారు చేసేందుకు ప్రయత్నించొద్దని, దర్యాప్తు అధికారులకు సహకరించాలని, కోర్టు నుంచి ముందస్తు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లకూడదని, ఇదేతరహాలో నేరాల్లో పాల్గొనొద్దని ఆదేశించింది. ఆదేశాలను ఉల్లంఘిస్తే బెయిల్ రద్దవుతుందని హెచ్చరించింది.

# బైడెన్‌కు కేన్సర్ సోకితే ఎందుకు రహస్యం?: ట్రంప్

**వాషింగ్టన్, మే 20:** అమెరికా మాజీ అధ్యక్షుడు జో బైడెన్‌కు కేన్సర్ నిర్ధారణ అయిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై ప్రస్తుత అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బైడెన్‌కు కేన్సర్ సోకిందనే విషయాన్ని ఆలస్యంగా బయటపెట్టడాన్ని ఆయన ప్రశ్నించారు. విలేకరులతోమాట్లాడుతూ ట్రంప్ ఈ వ్యాఖ్యలుచేశారు. బైడెన్‌కు ప్రోస్టేట్ కేన్సర్ నిర్ధారణ అయినట్లు ఆయన కార్యాలయం ఆదివారం ప్రకటించింది. ఈ కేన్సర్‌ను గ్లీసన్ స్కోరింగ్ సిస్టమ్‌ను ఉపయోగించి అంచనా వేస్తారు. ఇందులో బైడెన్ స్కోరు 9 ఉన్నట్లు కార్యాలయం తెలిపింది.

దీనిపైనే తాజాగా ట్రంప్ మాట్లాడుతూ.. 'కేన్సర్ సోకిందన్న విషయం చాలా రోజుల తర్వాత తెలియడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. స్కోరు 9కు చేరుకోవడానికి చాలా సమయం పడుతోంది. బైడెన్ మానసికంగా ఆరోగ్యంగానే ఉన్నారని గతంలో అదే వైద్యుడు చెప్పారు. ఇది రాజకీయమైన అంశం కాదు.. ఇది మన దేశానికి ప్రమాదం. కేన్సర్ విషయం ఇప్పటివరకు ఎందుకు బయటకు చెప్పలేదు. ప్రజలకు దీని గురించి వాస్తవాలు తెలియాలి. కొందరు వాస్తవాలు చెప్పడంలేదు. ఇది మరో పెద్ద సమస్య' అని ట్రంప్ పేర్కొన్నారు.

# ఇంటెలిజెన్స్ డైరెక్టర్ పదవీకాలం పొడిగింపు

**న్యూఢిల్లీ, మే 20:** ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్ తపన్‌కుమార్ డేకా పదవీకాలం మరో ఏడాది పాటు పొడిగించారు. జూన్ 2026 వరకూ ఆయన డైరెక్టర్‌గా కొనసాగుతారని వ్యక్తిత్వ వికాసం, నియామకాల మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ జారీచేసింది. 1988 బ్యాచ్ హిమాచల్ ప్రదేశ్‌కేడర్ ఐపిఎస్ అధికారి అయిన డేకా రెండేళ్ల కాలం పాటు పనిచేసేందుకు ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2022 జూన్‌నుంచి ఆయన ఈ పదవిలో ఉన్నారు. అంతకుముందు కూడా ఆయన ఏడాది కాలం పాటు అంటే2024 జూన్‌వరకూ పదవీకాలం పొడిగించారు. కేబినెట్ నియామకాల కమిటీ తపన్‌కుమార్ పదవీకాలం పొడిగించేందుకు ఆమోదం తెలిపింది. 2025 జూన్ 30 నుంచి తదుపరి ఉత్తర్వులు వెలువ డేంత వరకూ ఆయన పదవీకాలం ఉంటుందని నియామకాలకమిటీ ఆమోదం తెలిపింది. ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రకార్యకలాపాలు తీవ్రస్థాయిలో కొనసాగిస్తున్న కాలంలోఆయన జాయింట్ డైరెక్టర్‌గా కొనసాగారు. పఠాన్‌కోట్ ఎయిర్‌బేస్ దాడి, 2019 పుల్వామా దాడిలపైనా ఆయన నిఘా కార్యకలాపాలు కొనసాగించి సమగ్ర నివేదికలు ఇచ్చారు. జమ్ముకాశ్మీర్‌లో ఉగ్రవాదం, లోయలో జరుపుతున్న హత్యలపైనా ఆయనసమగ్ర నివేదికలు రూపొందించి కేంద్రాన్ని అప్రమత్తంచేసారు.

# అధికారులూ.. దుబారాకు చెక్ పెట్టండి..

## మద్యం, సిగరెట్ కట్ : చైనా ఆదేశం



**బీజింగ్, మే 20:** మందగమనంలో ఉన్న ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించేందుకు చైనా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అందులో భాగంగా ప్రభుత్వంలోని అధికారులు ఖర్చులు తగ్గించుకోవాలని చైనా ప్రభుత్వం ఆదేశించింది. ప్రయాణాలు, మద్యం, సిగరెట్‌ఖర్చులు తగ్గించుకునేలా ప్రణాళికలు వేసుకోవాలని పేర్కొంది. ఈ మేరకు అక్కడి అధికారిక మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరుగుతున్న నేపథ్యంలో అధ్యక్షుడు జిన్‌పింగ్ నేతృత్వం ్శలోని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా అక్కడి ప్రభుత్వ అధికారులతో పాటు, అధికార పార్టీ నేతలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. వాటి ప్రకారం ప్రయాణాలు, మద్యం, సిగరెట్, ఆహారం, కార్యాలయాల అద్దెలు వంటివి తగ్గించుకునేలా ప్రణాళికలు చేసుకోవాలని ఆదేశించింది. ప్రభుత్వ వనరులను ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలని కోరింది. దుబారాను తగ్గించాలని పేర్కొంది. ఈ దుబారా ఖర్చులు చేయడాన్ని సిగ్గుచేటుచర్యగా ప్రభుత్వం అభివర్ణించింది. ఇటీవల కాలంలో స్థిరాస్తి విక్రయాలకు సంబంధించిన ఆదాయం విషయంలో చైనా నష్టాలను చూస్తోంది. అంతేకాక స్థానిక ప్రభుత్వాలపై అప్పుల భారం కూడా పెరిగిపోయింది. ఈ క్రమంలో అధికారులు చేసే ఖర్చులతో ఒత్తిడి పెరగకుండా ఉండేలా చర్యలు తీసుకుంటోంది. స్థానిక ప్రభుత్వాల ఆర్థికవృద్ధిని మెరుగుపరచాలని నిర్ణయించుకుంది. అందులో భాగంగా అక్కడి అధికారులను ఖర్చులు తగ్గించుకోవాలని ఆదేశించింది.

# ఆపరేషన్ సిందూర్‌పై అఖిలపక్షం



## టిఎంసి ఎంపి యూసఫ్ పఠాన్ స్థానంలో అభిషేక్ బెనర్జీ

**కోల్‌కతా, మే 20:** ఉగ్రవాదంతో అంటకాగుతూ మన దేశంపై విషం చిమ్ముతున్న పాకిస్థాన్‌ను అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు ఉద్దేశించిన ఏడు బృందాలు విదేశాలకు వెళ్తున్న సంగతి తెలిసిందే. అందులో తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నుంచి బహరంపుర్‌కు ఎంపిగా ప్రాతినిధ్యం వహిస్తున్న యూసఫ్ పఠాన్‌ను కేంద్రం ఎంపిక చేయడాన్ని ఆ పార్టీ తప్పుబట్టడంతో ఆయన ఈ బృందం నుంచి తప్పుకొన్నారు. ఈ నేపథ్యంలో యూసఫ్ స్థానంలో పశ్చిమబెంగాల్ సిఎం మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీని ఆ పార్టీ ఎంపిక చేసింది. దీనిపై టిఎంసి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ.. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పోరాటంలో తమ పార్టీ తరఫున అభిషేక్‌ను ఎంపిక చేయడం గర్వంగా భావిస్తున్నట్లు పేర్కొంది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా బెంగాల్ దృఢ వైఖరిని ఆయన ప్రతిబింబించడమే కాకుండా.. ప్రపంచ దేశాల్లో భారత ప్రజల సమష్టి స్వరాన్ని వినిపిస్తారని తెలిపింది.

ప్రతినిధి బృందంలో యూసఫ్ పేరును చేర్చడంపై అభిషేక్ బెనర్జీ మీడియాతో మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేశారు. ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం, దేశాన్ని రక్షించడం వంటి జాతీయ భద్రత విషయాలపై తమ పార్టీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తుందని.. కానీ, తమను సంప్రదించకుండా పఠాన్‌ను దౌత్యబృందంలో చేర్చడం సమంజసం కాదని పేర్కొన్నారు. ఒక పార్టీ ఎంపిని ఎంపిక చేసేటప్పుడు ఆ పార్టీతో సంప్రదింపులు జరపాలని కేంద్రానికి సూచించారు. ఈ వ్యాఖ్యలు చేసిన మరునాడే ఆయన పేరును పార్టీ తరఫున బృందంలో చేర్చడం గమనార్హం. పహల్గాం ఘటన నేపథ్యంలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచ దేశాలకు వివరించడానికి భారత్ దౌత్య యుద్ధం ప్రారంభించింది.

ఇందులో భాగంగా 51 మంది నేతలు 7 బృందాలుగా విదేశాల్లో పర్యటించనున్నారు. ఈ బృందాల్లో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులు, మాజీ ఎంపిలు, మంత్రులు దౌత్యవేత్తలు ఉన్నారు. ఒక్కో బృందంలో ఒక ముస్లిం నేతగాని, అధికారిగానీ ఉండేలా చర్యలు తీసుకున్నారు. 51 మందిలో 31 మంది ఎన్డీయే నేతలు, 20 మంది ఎన్డీయేతర పార్టీల నేతలున్నారు. 'ఒకే లక్ష్యం..ఒకే సందేశం.. ఒకే భారత్' పేరుతో ఈ పర్యటనలు సాగనున్నాయి.

# ఉత్తరాఖండ్‌లో విరిగిపడ్డ కొండచరియలు..

## ఆ మార్గంలో చిక్కుకుపోయిన యాత్రికులు!

**డెహ్రాడూన్, మే 20:** ఉత్తరాఖండ్‌లో కొండచరియలు విరిగిపడ్డాయి. పితోరాగఢ్ జిల్లా సమీపంలో కైలాస్-మానసరోవర్ యాత్ర మార్గంలో అవి విరిగిపడటంతో వందలాది యాత్రికులు చిక్కుకుపోయారు. వారితోపాటు స్థానికులు కూడా ఉన్నారు. ఆ మార్గాన్ని అందుబాటులోకి తెచ్చే విధంగా స్థానిక యంత్రాంగం సహాయక చర్యలు ప్రారంభించింది. శిథిలాలను తొలగించేందుకు బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ బృందం అక్కడకు చేరుకుంది. తాజా ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం సంభవించలేదని అధికారులు వెల్లడించారు. పరిస్థితులు మెరుగుపడేవరకు యాత్రికులు అక్కడే ఉండాలని సూచించారు. అయిదేళ్లుగా నిలిచిపోయిన కైలాస్ మానస సరోవర్ యాత్రను ఈ యేడాది జూన్ నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం గత నెల అధికారికంగా ప్రకటించింది. జూన్ నుంచి ఆగస్టు వరకూ కొనసాగనున్న ఈ యాత్ర ఉత్తరాఖండ్, సిక్కింలలో ప్రారంభం కానుందని విదేశీ వ్యవహారాలశాఖ తెలిపింది. 50 మంది యాత్రికుల చొప్పున 5 బృందాలు ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ పాస్ నుంచి 10 బృందాలు సిక్కిం నాథులాపాస్ నుంచి ఈయాత్రకు తరలి వెళ్తాయి అని వెల్లడించింది.

యాత్ర కోసం దరఖాస్తులను కంప్యూటర్ జనరేటెడ్‌విధానంఆధారంగా యాత్రికులను ఎంపిక చేస్తామని పేర్కొంది. కొవిడ్ కారణంగా కైలాస పర్వతం, మానస సరోవర్ సరస్సు యాత్ర 2020లో ఆగిపోయింది. గతేడాది రష్యాలో ప్రధాని మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల భేటీ అనంతరం ఇరు దేశాల సంబంధాలను సాధారణ స్థితికి తెచ్చే చర్యలు మొదలయ్యాయి. ఈక్రమంలోనే కైలాస్ మానస సరోవర్ యాత్రను తిరిగి ప్రారంభిస్తున్నారు.

## నరసాపురం పట్టణం ఎన్టీఆర్ కాలనీలో లబ్ధిదారులకు అందుతున్న

# ప్రభుత్వ పథకాలపై ఆరా...

**ప్రభాతవార్త నరసాపురం :** మంగళవారం నరసాపురం పట్టణం ఎన్టీఆర్ కాలనీలో ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టల్స్ పనులు పరిశీల చేయుటకు వచ్చిన జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కాలనీలో నివాసం ఉంటున్న తాడి అనసూయ, లంక కనకదుర్గతో మాట్లాడుతూ మీకు ప్రభుత్వం అందించే పింఛన్ సొమ్ము ప్రతినెల అందుతుందా, ఎంత అందుతుంది, ఉచిత గ్యాస్ సిలిండర్ పొందుతున్నారా, గ్యాస్ డెలివరీ డబ్బులు తీసుకుంటున్నారా, ఎం డి యు వాహనం ప్రతినెల మీ ఇంటి వద్దకు వచ్చి రేషన్ సరుకులు అందిస్తున్నారా అని అరా తీశారు. ప్రతినెల రూ.4 వేలు చొప్పున ప్రతినెల మొదటి తేదీనే అందుకుంటున్నామని, ఇప్పటికీ ఉచితముగా రెండు గ్యాస్ సిలిండర్లు తీసుకున్నాము అని, గ్యాస్ డెలివరీకి డబ్బులు అడగడం లేదని, రేషన్ బియ్యం బాగున్నాయని, ఇబ్బందులు ఏమి లేవని ఆ మహిళలు బదులుఇవ్వగా జిల్లా కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంలో ఆర్డీవో దాసిరాజు, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తాహసిల్దార్ అయితం సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.



పశ్చిమగోదావరి, ఏలూరు వార్త

## తిరంగా జండాలతో మార్మోగిన కైకలూరు

### - ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల ర్యాలీ

**కైకలూరు మే 20 (ప్రభాతవార్త) :** ఆపరేషన్ సింధూర్తో మనం సత్తాచాటమని, ఉగ్రమూకల ఆటకట్టించామని ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. పెహల్గాం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ మన సైనికులు ఆత్మ విశ్వాసం, ధైర్య సాహసాలతో పాకిస్తాన్ ఉగ్రవాదంపై ఆపరేషన్ సిందూర్తో విజయ దుందుభి మోగించిన సందర్భంగా భారత త్రివిధ దళాలకు మద్దతుగా నియోజకవర్గ స్థాయిలో మంగళవారం కైకలూరు ట్రావెలర్స్ బంగ్లా నుంచి మార్కెట్ యార్డు వరకు కైకలూరు ప్రధాన రహదారిపై త్రివర్ణ పథాకాలతో మాతరం మాతరం వందేమాతరం అనే నినాదంతో యుద్ధంలో అమరులైన జవానులకు నివాళులు ఘటిస్తూ భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఎమ్మెల్యే డా.కామినేని శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. కామినేని మాట్లాడుతూ.. పహల్గాం దాడి అత్యంత దారుమని, దీనికి ప్రతిగా ఉగ్రమూకలపై భారతీయ సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్తో ప్రపంచ దేశాలకు మన సామర్థ్యం ఏంటో తెలిసిందన్నారు. చాలా దేశాలు మనకు మద్దతుగా నిలిచినా ఎవరి సాయం తీసుకోకుండా మన దగ్గర ఉన్న ఆయుధ సంపత్తిని వినియోగించి దేశంసత్తా చాటిందన్నారు. దురదృష్టవశాత్తూ మన జవాన్ లు యుద్ధ భూమిలో వీర మరణం పొందారని, వారికినివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామన్నారు. వీర మరణం పొందిన మురళీనాయక్, సైనికుల త్యాగాన్ని దేశం మరవదు అన్నారు. నేడు మనం చేస్తున్న ప్రతి కార్యక్రమం సరిహద్దుల్లో ఉండి పోరాడుతున్న సైనికుల ఆత్మస్థైర్యానికి, ధైర్యానికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. నేడు తామంతా శాంతియుతంగా జీవితం కొనసాగిస్తున్నామంటే, శాంతియుతంగా కార్యక్రమాలు చేస్తున్నామంటే అందుకు కారణం సైనికులు, సైనికాధికారులు



చొరవవల్లేనని తెలిపారు. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు ఉన్న సువిశాల భారతదేశంలో భిన్న జాతులు, భిన్న సంస్కృతులు, భిన్న భాషలు, భిన్న మతాలు, భిన్న కులాలు ఉన్నప్పటికీ మనమంతా భారతీయులమేనని అన్నారు. మనందరం గౌరవంగా భావించే స్త్రీల నుదటన ఉగ్రవాదులు సింధూరాన్ని చెరిపివేస్తే ఆ దుష్ట ముష్కరులపై ఏ రకమైన ప్రతీకారం తీర్చుకుంటామో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేసి చూపించారన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ధీరత్వాన్ని ఎమ్మెల్యే డా. కామినేని కొనియాడారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆపరేషన్ సింధూర్తో ఉ గ్రస్థావరాలపై దాడి జరిపి భారతదేశ ప్రతిష్టను నెలబెట్టారని తెలిపారు. శాంతి కాముక దేశమైన భారత్ లో భారతీయులు కోరుకునేది శాంతి అన్నారు. తీవ్రవాదులు భారత్ పై దండెత్తితే ఆపరేషన్ సింధూర్ ద్వారా సమాధానం చెప్పిన ప్రధాన మోదీకి, ఆయనకు సహకరించిన జవాన్ లకు సెల్యూట్ చేస్తున్నామని, ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా నిర్మూలించడమే ధ్యేయంగా పనిచేద్దామని పిలుపునిచ్చారు. ర్యాలీలో కూటమి నేతలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రముఖులు, ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆసుపత్రి ప్రసవం తల్లి బిడ్డకు క్షేమం

- సర్కార్ వైద్య సేవలను వినియోగించుకోవాలి
- నరసాపురం ఆసుపత్రిని తనిఖీ చేసిన...
- జిల్లా కలెక్టర్





**నరసాపురం ,ప్రభాతవార్త:** మంగళవారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి నరసాపురం ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓ.పి రిజిస్టర్లు, పలు విభాగాలను, వైద్య సేవలు అందించే అన్ని వార్డులు క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడ అందుతున్న సేవల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. ప్రసూతి వార్డులో చంటి బిడ్డ తల్లులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో డాక్టర్లు ప్రతిరోజు వచ్చి శ్రద్ధగా చూస్తున్నారా, మీకు సౌకర్యాలు ఎలా ఉన్నాయి, బెడ్ షీట్లు రోజూ మారుస్తున్నారా అని ప్రశ్నించి అడిగి సమాచారం తెలుసుకున్నారు. టాయిలెట్స్, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాలు పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డి సి హెచ్ ఎస్, ఆసుపత్రి కమిటీ సభ్యులు, వైద్యాధి కారులుతో మాట్లాడుతూ సిబ్బంది పనితీరు, ఆసుపత్రిలో రోగులకు అందుతున్న సేవలు, వారికి అందిస్తున్న మందులు, ఆసుపత్రికి ప్రతిరోజు వచ్చే రోగుల సంఖ్య, ఆసుపత్రిలో జరుగుతున్న ఆపరేషన్లు వంటి విషయాల పై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యాధికారులు, డాక్టర్లు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించి రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెంచేందుకు గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు ఉచిత అల్ట్రాసౌండ్ స్కానింగ్ చేయడానికి ప్రముఖ వైద్యులు డాక్టర్ పద్మావతి ముందుకు రావడం పట్ల జిల్లా కలెక్టర్ ఆమెను అభినందించారు. కంటి వైద్యానికి సంబంధించి ఏ స్కాన్ అవసరమని కమిటీ సభ్యులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా కలెక్టర్ స్పందించి ఏ స్కాన్ కొనుగోలుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఎమర్జెన్సీ, క్యాజువాలిటీ విధుల నిర్వహణలో షిఫ్ట్ వారీగా పనిచేసి రోగులకు మెరుగైన సేవలు అందించే విధంగా చూడాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ను ఆదేశించారు. రెవిన్యూ డివిజనల్ అధికారి, మున్సిపల్ కమిషనర్ మరియు ఆసుపత్రి కమిటీ సభ్యులు తరచుగా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న సేవలపై ఎప్పటికప్పుడు పరివేక్షించాలన్నారు. చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లకు సంబంధించి అవసరమైన మిషన్లు వైద్య సేవ నిధుల ద్వారా కొనుగోలు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గుండెపోటు వచ్చిన సమయంలో ప్రాణాపాయ స్థితి నుండి కాపాడడానికి రూ.45 వేలు విలువైనతేనిప్లేక్టసే (Teniplactase) ఇంజక్షన్ ఉచితంగా చేయడం జరుగుతుందని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఈ ఇంజక్షన్ గురించి వైద్య సిబ్బంది ద్వారా అందరికీ తెలిసే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కుక్కకాటు, పాము కాటుకు సంబంధించిన ఇంజక్షన్లు ఎప్పుడు ఆసుపత్రిలో అందుబాటులో ఉండే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో ఏసీ, నాన్ ఏసీ గదుల అద్దె పెంపునకు సంబంధించి కమిటీ సభ్యులతో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆసుపత్రి అవసరాలకు నాలుగు ఏసీలు కొనుగోలుకు కలెక్టర్ అనుమతి మంజూరు చేశారు. ఈ సమావేశంలో ఆర్డీఓ దాసిరాజు, డి సి హెచ్ ఎస్ పి.సూర్యనారాయణ, ఆస్పత్రి కమిటీ సభ్యులు డాక్టర్ ఎం.కోటేశ్వరరావు, డాక్టర్ ఎనుమల సతీష్, పోలిశెట్టి నళిని, ఆసుపత్రి సూపరింటెండెంట్ సంపత్ కుమార్ , డాక్టర్లు, మున్సిపల్ కమిషనర్ అంజయ్య, తహసిల్దార్ సత్యనారాయణ, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయండి.



**అత్తిలి - మే 20 ( ప్రభాత వర్త):** లేబర్ కోడ్స్ ను రద్దు చేయకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు నాయకులు కామన మునిస్వామి అన్నారు.లేబర్ కోడ్స్ కు నిరసనగా ఇరగవరం మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేసి తాసిల్దారు ఎం. సుందర్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మునిస్వామి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను మొత్తం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్ గా చేశారని దీనివల్ల కార్మిక వర్గాన్ని అణిచివేయడం కోసమే రూపొందించిన లేబర్ కోడ్స్ అని అన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమలు అయితే కార్మికులకు సంఘం పెట్టుకొని అధికారం గాని, వేతనాలు అడగడం పెంచమని అడగడం, పని దినాలు మాట్లాడే హక్కును కోల్పోతారని అన్నారు. ఇప్పటికే చాలీ చాలని జీతాలు తో వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని, సుప్రీంకోర్టు కనీస వేతనం 26,000 ఇవ్వాలని చెప్పిన కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ అమలు చేయడం లేదని అన్నారు .అంగన్వాడి, ఆశ ,మిడ్ డే మిల్స్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వడం లేదని మునుస్వామి అన్నారు. రాబోయే కాలంలో 8:00 నుంచి 12 గంటలకు పని భారాన్ని పెంచే విధంగా కొత్త చుట్టాలు రూపొందించారని అన్నారు. లేబర్ కోడ్ చట్టాలనిరద్దు చేయకపోతే కార్మికులు పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తారని మునిస్వామి తెలిపారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు ఎం .కుమారి జి .శ్రీదేవి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు హేమలత డి .పద్మ గీత కార్మిక సంఘం నాయకులు పాల సత్యనారాయణ పిచ్చేటి సుబ్బారావు పేచ్చేటి నాగేశ్వరరావు, ఉపాధి హామీ పథకం నాయకులు కొప్పిశెట్టి రామకృష్ణ పాల్గొన్నారు.

# త్యాగాలు చేసిన వారికి సాముచిత స్థానం

## మినీ మహానాడులో ఎమ్మెల్యే పితాని

**ఆచంట, మే-20, ప్రభాతవార్త:** టిడిపికి త్యాగాలు చేసిన వారిని గుర్తించి భవిష్యత్తులో వారికి పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని మాజీ మంత్రి, ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆచంట నియోజకవర్గం టిడిపి మినీ మహానాడు కార్యక్రమం స్థానిక కమ్మ సంఘం కళ్యాణ మండపంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కష్టపడిన వారికి గుర్తింపు నిస్తుందని రాబోయే కాలంలో యువతకు మరింత ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. గత వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో అరాచకం కొనసాగితే తమ ప్రభుత్వంలో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం ఇళ్ల స్థలాలు, జే బ్రాండ్స్ ద్వారా ఖజానాను లూటీ చేశారని దీనిపై సమగ్ర దర్యాప్తు జరుగుతోందని అన్నారు. రాష్ట్రం ప్రభుత్వానికి ఆర్థిక కష్టాలు ఉన్నా సంక్షేమ కార్యక్రమాలు ఎక్కడ ఆపకుండా కొనసాగిస్తుందని త్వరలోనే విద్యార్థులకు తల్లికి వందనం, రైతులకు భరోసా సాయం అందించడానికి అన్ని ఏర్పాట్లు చేసిందని అన్నారు. అర్హులైన వారికి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేయటమే కాకుండా వారికి ఇల్లు కట్టించే బాధ్యతను కూడా తమ ప్రభుత్వం తీసుకుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమినేతలు పూర్తి అవగాహనతో కలిసి ముందుకు వెళుతున్నారని అన్నారు. త్వరలో జరగనున్న రాష్ట్ర మహానాడు ను కూడా విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పితాని పిలుపు నిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతోనే రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరిగిందని వారి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు ఎల్లప్పుడూ అండగా ఉన్నారని అన్నారు. మహానాడులో ఆపరేషన్ సింధూర్లో విజయం సాధించిన జవాన్లకు అభినందనలు తెలిపారు అదే విధంగా వీరమరణం పొందిన సైనికులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



నియోజకవర్గ పరిశీలకుడు రుద్రరాజు వెంకటరామరాజు, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, ఎంపీపీ దిగుమర్తి సూర్యకుమారి, కేత మీరయ్య, తమ్మినీడి ప్రసాద్, బడేటి బ్రహ్మాజీ, నక్క శ్యామల సోని తమనంపూడి శ్రీనివాసరెడ్డి, వెలగల బుల్లి రామిరెడ్డి, చింతపల్లి రామకృష్ణ వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్ గణపతినీడి రామ్మోహన్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపిల్లల పట్ల లింగ వివక్షతపై అవగాహన

**పెనుమంట్ర, మే-20, ప్రభాతవార్త:** మండల కేంద్రం పెనుమంట్ర, మార్టేరు-05,06, భట్ల మగుటూరు అంగన్వాడీ కేంద్రాల్లో మంగళవారం కిశోరి వికాసంపై వేసవికాల శిక్షణా కార్యక్రమం లో భాగంగా బాలికలకు ఆడపిల్లల పట్ల లింగ వివక్ష, భ్రూణ హత్యలు,అసమానతలు గురించి వివరించడం జరిగిందని సిడిపిఓ అంగర కృష్ణకుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో , సూపర్వైజర్ లు టీ పోచమ్మ, ఎస్ వెంకటలక్ష్మి, పి వరలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీ కార్యకర్తలు, సహాయకులు పాల్గొన్నారు.



## శ్రీ నూకాలమ్మ దేవస్థానానికి నూతన కమిటీల నియామకం

**జంగారెడ్డి గూడెం,ప్రభాతవార్త:** జంగారెడ్డి గూడెం పట్టణంలోని ప్రముఖ దేవాలయం శ్రీ నూకాలమ్మ దేవస్థానానికి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం మంగళవారం అట్టహాసంగా నిర్వహించారు.ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ(పండు)ముందుగా నూతన కమిటీ సభ్యులను సభకు పరిచయం చేశారు దాదాపు 30 మంది మహిళలతో ప్రత్యేక మహిళా కమిటీ ని సైతం ఏర్పాటు చేయడం విశేషం.ఆలయ నూతన కమిటీ చైర్మన్ గా రొంగల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా చిట్లూరి సర్వేశ్వరరావు, గాలి నూకరాజు, ప్రధాన కార్యదర్శిగా చిటికెన రాంబాబు,సహాయ కార్యదర్శి గా రొంగల పుల్లయ్య,తెల్లగొర్ల సత్యనారాయణ,కోశాధికారిగా నౌడు నూకరాజు,కమిటీ కోఆర్గనైజర్ గా గొట్టు ముక్కల వంశీ కుమార్ రాజు, ఇతర కార్యవర్గ సభ్యులు,మహిళ కమిటీ సభ్యుల చేత ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఈమని శశి కుమార్ శర్మ ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా ప్రముఖ విద్యావేత్త కారింగుల పార్థసారథి మాట్లాడుతూ దిశానిర్దేశం చేశారు. దేవాలయానికి పదవీ బాధ్యతలు అంటే అంకితభావం,చిత్తశుద్ధి చాలా అవసరం అన్నారు.అనంతరం ఎన్నికైన నూతన కమిటీ ఆలయ శాశ్వత చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ,రామలక్ష్మి దంపతులను ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఎన్నికైన నూతన సభ్యులను పలువురు అభినందించారు.ఈ సందర్భంగా కార్యవర్గం



సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తులో అమ్మవారికి మరిన్ని సేవా కార్యక్రమాలు చేయటానికి కంకణ బద్ధులై వ్యవహరిస్తామని తెలిపారు.

## పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**జంగారెడ్డిగూడెం ప్రభాత వార్త:** పారిజాత గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవములు, అంకురార్పణ పూజా కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు అంకుర ఆరోహణ వైనతేయ ప్రతిష్ట, ఆలయ అర్చకులు నల్లూరి రవికుమార్ ఆచార్యులు,ఋషికేశ్ ఆచార్యులు,ఉమారాచార్యులు రాఘవాచార్యులు ఈ పూజా కార్యక్రమంలో జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి మానికల రాంబాబు,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పేరిచర్ల జగపతి రాజు కుటుంబ సభ్యులు వాసవి సాయి నగేష్, ఉభయదారులుగా



భీమవరం వాస్తవ్యులు చింతల పాటి వెంకట రామరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కైకలూరులో ఘనంగా మినీ మహానాడు


**కైకలూరు మే 20 (ప్రభాతవార్త):** కైకలూరు పట్టణంలోని సీతారామ ఫంక్షన్ హాల్ నందు మినీ మహానాడు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ కైకలూరు నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహానాడు కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు మెంటే పార్థసారధి పాల్గొని పార్టీ జెండా ఆవిష్కరించి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులుఅర్పించారు. ముందుగా పెహల్గామ్ ఉగ్రదాడి ఘటనలో మృతి చెందిన వారికి, యుద్ధంలో అమరులైన సైనిక వీరుల సేవలు స్మృతిస్తూ, మౌనం పాటించి, శ్రద్దాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్ రావు మాట్లాడుతూ ఈనెల 29న కడపలో నిర్వహించే మహానాడు కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. త్వరలో తల్లికి వంద నం, అన్నదాత సుఖీభవ పథకాలు అమలులోకి వస్తాయన్నారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలిపారు. ఒక్కొక్కటిగా ఇచ్చిన హామీలు అమలు చేసేందుకు చంద్రబాబు సిద్ధంగా ఉ



న్నారన్నారు.గత ప్రభుత్వంలో రహదారులు సక్రమంగా లేవన్నారు. చంద్ర బాబు రహదారుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. టిడిపి నాయకులు వైసిసి వైఫల్యాలను ప్రజలకు వివరించాలన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొత్తా నాగేంద్రబాబు, రాష్ట్ర వడ్డీ సాధికారిక కన్వీనర్ భలే యేసు రాజు,రాష్ట్ర వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్లు పైడిమర్రి మాల్యాద్రి, అంద్రాజు శ్రీనివాసరావు, లంకా రత్నారావు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుడుకి కాంస్య విగ్రహం

కొయ్యలగూడెం ప్రభాతవార్త మే 20 :ఏజెన్సీ ముఖ ద్వారం మైన కొయ్యలగూడెం గ్రామ అభివృద్ధికి కృషి చేసినటువంటి మహోన్నతమైన వ్యక్తి కొల్లూరి విశ్వేశ్వరరావు అని పరింపూడి గ్రామపంచాయతీ సర్పంచ్ విజయ కుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలకు మరియు గ్రామ పంచాయితీ అభివృద్ధికి స్థలం ఇచ్చినటువంటి స్థల దాత విశ్వేశ్వరరావు అని అన్నారు.



అటువంటి గొప్ప వ్యక్తి యొక్క కాంస్య విగ్రహాన్ని గ్రామ పెద్దల సహాయ సహకారంతో గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా నిర్మించామని చెప్పారు. గ్రామంలో 50 లక్షల రూపాయల నిధులతో మంచినీటి ట్యాంకును ఈ నెల 22వ తారీఖున గౌరవనీయులైన పోలవరం శాసనసభ్యులు చెర్రీ బాలరాజు చేతుల మీదగా ప్రారంభోత్సవం జరుగుతున్నదని ప్రకటన ద్వారా తెలియజేశారు.

## గుర్రపు డెక్కతో నిండిపోయిన ప్రదాన పంట కాలువ

మొగల్తూరు మే 20(ప్రభాతవార్త) కాళీపట్నం రెవిన్యూ గ్రామమును ఆనుకొని ఉన్న ప్రధాన పంటకాలు వ గుర్రపు డెక్కతో నిండిపోవడంతో మంగళవారం రైతులు మాట్లాడుతూ కాళీపట్నం రెవిన్యూ గ్రామాలలో సుమారు 7 వేల ఎకరములు ఆక్వా సాగు చేస్తున్నారని, ఈ ప్రధాన పంట కాలువ, తణుకు, వేల్పూరు, భీమవరం, యల్లందురు, దిరుసుమర్రు, రామాయణపురం, దెయ్యాలతిప్ప, జగన్నాధపురం, దార తిప్ప, కాళీపట్నం పడమర కాళీపట్నం తూర్పు, గ్రామాలను కలుపుకుంటూ గొల్లపాలెం వద్ద కలుస్తుంది, పంట కాలువ కట్టి 20 రోజులు దాటి అవుతుందని, కానీ ప్రభుత్వం కాలువ మరమ్మతులు చేయించలేదని, దీనిని వెంటనే ప్రభుత్వం స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి కాలువ మరమ్మతులను



చేయించవలసిందిగా ఆక్వా రైతులు. ప్రజలు. ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

## స్పందనలో ఫిర్యాదు చేసిన స్పందించని అధికారులు

మొగల్తూరు మే 20 ( ప్రభాతవార్త) మొగల్తూరు మండలం వారతిప్ప గ్రామంలో మండల పరిషత్ పాఠశాలలోని విద్యార్థులు ఆడుకునేందుకు ఆటస్థలం గ్రామానికి చెందిన కొందరు ఆక్రమించి ప్రహరీ గోడ కట్టి పందిరి నిర్మించి ఆటస్థలం లేకుండా చేశారని ఆ గ్రామానికి చెందిన కొల్లాటి ఉమామహేశ్వరరావు ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సమస్యపై పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ వారికి అందజేసిన ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నామని ఆయన తెలిపారు. కావున జిల్లా అధికారులు తగు విచారణ



చేసి పాఠశాల పిల్లలు ఆట స్థలంలో కట్టిన ప్రహరీ గోడ పందిరి తొలగించి పాఠశాల విద్యార్థులకు ఆట స్థలాన్ని వినియోగించుకునేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# కొత్త డిజైన్లతోనే లేస్ కు కొత్తదనం

## - అప్పుడే వినియోగదారులు పెరుగుతారు - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

**నరసాపురం ప్రభాతవార్త :** నరసాపురం మండలం రుస్తుంబాధ అలంకృతి లేసు పార్కును జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఆకస్మికంగా మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుచున్న డిజైన్ వర్క్ షాప్ లో పాల్గొని లేస్ అల్లికల మీద శిక్షణ పొందుచున్న మహిళలు అల్లిన పలు విధాల లేసు డిజైన్లను ఆమె పరిశీలించారు. లేస్ అల్లికల శిక్షణ పొందే మహిళలు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లతో మాట్లాడి పలు సూచనలు సలహాలను ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ లేసు అల్లికలలో మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా పయనించాలని అన్నారు. వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా కొత్త డిజైన్లను రూపొందించాలని అన్నారు. ప్రత్యేకించి గృహాలలో అలంకరించుకునే లేస్ డిజైన్లను, టేబుల్ పై వేసుకునే డిజైన్లు, పిల్లలు, మహిళలు, ధరించే లేస్ డిజైన్లపై ఎక్కువ దృష్టి సారించాలని అన్నారు. అల్లిన లేసు దుస్తులను ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సూచించారు. తద్వారా ఇక్కడ కంటే మార్కెట్లో రేటు ఎక్కువ రేటు లభిస్తుందని అన్నారు. లేసు అల్లిక మహిళలు ఆర్థికగా బలపడేందుకు ప్రభుత్వపరంగా సహకారం అందిస్తామన్నారు. కుట్టు డిజైన్ అల్లికలలో మహిళలు ఎక్కువగా డిజైన్ అల్లికలలో పాల్గొని శిక్షణను సద్వినియోగం చేసుకోనీ మంచి మంచి ప్రోడక్ట్ తయారు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో దాసిరాజు, జిల్లా డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, తహసిల్దార్ అయితం సత్యనారాయణ, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు, లేసు శిక్షణ మహిళలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాళీపట్నం పడమర పంచాయతీలో కచ్చ డ్రైన్ ప్రక్షాళన

మొగల్తూరు మే 20(ప్రభాతవార్త) కాళీపట్నం పడమర పంచాయతీ పరిధిలో సోమవారం అర్ధరాత్రి కురిసిన అకాల వర్షాల వల్ల . కాళీపట్నం పల్లవ పాలెం మీదుగా పాతపాడు వెళ్ళు రహదారిలో, కురిసిన వర్షాలు వల్ల ఇళ్లల్లోకి నీరు ప్రవేశించడంతో, మంగళవారం పంచాయతీ సిబ్బంది స్పందించి జెసిబి ద్వారా పూడిక తీసి నీరును డ్రైన్ లోనికి తరలించడం జరిగినది, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కౌరు సావిత్రి ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి ఎం సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# ఆంధ్ర రాష్ట్ర ప్రగతికి బాటలు వేసిన టంగుటూరి



భీమవరం మే 20 ప్రభాతవార్త :టంగుటూరి ప్రకాశం పంతులు ఆంధ్ర రాష్ట్ర ప్రగతికి విశేషమైన బాటలు వేశారని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రకాశం పంతులు నిరంతరం శ్రమించారని భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి న్యూటన్, ముదునూరి మురళీ మోహన్ రాజు అన్నారు. క్విట్ ఇండియా స్థూపం వద్ద క్విట్ ఇండియా స్థూప కమిటీ ఆధ్వర్యంలో ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులు వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ ప్రకాశం పంతులు గారి జీవితం ఆయన ఆచరించిన విలువలు నేటి యువతరానికి స్ఫూర్తి అని, ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ భీమవరంలో ప్రకాశం పంతులకు ఎక్కువ సంబంధాలున్నాయని, ఆయన విగ్రహం భీమవరం ప్రకాశం చౌక్ లో లేకపోవడం దురదృష్టకరమని అన్నారు. అనంతరం న్యూటన్ సౌజన్యంతో 20 మంది మహిళలకు చీరలను అందించారు. కార్యక్రమంలో రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సాగిరాజు సత్యనారాయణ రాజు, కార్యదర్శి సీతారామరాజు, భాస్కరరావు, కలిగొట్ల గోపాల శర్మ, దూలం నాగేశ్వరరావు, కొండ్రు శ్రీనివాస్, అరసవల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణంలో సమతుల్యతను కాపాడటంలో

## తేనెటీగల పాత్ర కీలకం



భీమవరం మే 20 ప్రభాతవార్త : పర్యావరణంలో సమతుల్యతను కాపాడటంలో తేనెటీగల పాత్ర కీలకమని, తేనెటీగలు అంతరించిపోతే ఆహార కొరత ముప్పు తప్పదని భీమవరం ఎంపిడివో ఎన్ మురళీ గంగాధరరావు, మండల వ్యవసాయ అధికారి నిమ్మల శ్రీనివాసరావు, పర్యావరణ శాస్త్రవేత్త మాట్లపూడి సత్యనారాయణ అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో భీమవరం ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం ప్రపంచ తేనెటీగలు దినోత్సవాన్ని నిర్వహించారు. మురళీ గంగాధరరావు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా తేనెను ఎక్కువగా ఉపయోగిస్తారని, చాలా మంది తేనెటీగల పెంపకంపై ఆధారపడి కూడా జీవిస్తున్నారన్నారు. భూమిమీద తేనెటీగలు లేకపోతే మనిషి జీవితం దుర్భరమవుతుందని లండన్ శాస్త్రవేత్తలు కూడా చెబుతున్నారని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ తేనె ఎంత రుచుకరమో అంతా ఆరోగ్యదాయకమని, ప్రతిరోజు తగిన మోతాదులో తేనెను తీసుకోవడం ద్వారా పలు అనారోగ్యాల బారి నుంచి బయటపడవచ్చునని అన్నారు. భూమిమీద కష్టించే జీవుల జాబితాలో తేనెటీగలు ముందుంటాయని అన్నారు. ఒకవైపు పర్యావరణాన్ని కాపాడుతూ మరోవైపు మనకు ఆరోగ్యాన్ని అందిస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో ఎంఈవో ఎన్ శ్రీనివాసరావు, ఏవో రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మైసన్నగూడెంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం



జంగారెడ్డిగూడెం, ప్రభాతవార్త : మండలంలోని మైసన్నగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలలో శశాస్త్రీయంగా అగ్ని మధన కార్యక్రమాన్ని నిర్వహించి విశేష హోమాలు నిర్వహించారు. రెండో రోజు స్వామివారికి విశేష అర్చనలు తోపాటు ధాన్యాధివాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం నిర్వాహకులు బ్రహ్మశ్రీ ఈమని శశి కుమార్ శర్మ మాట్లాడుతూ 21వ తేదీ బుధవారం ఉదయం 9.4 నిమిషాలకు ప్రతిష్టించబోయే విగ్రహమూర్తులకు యంత్రమూర్తులకు విశేష కార్యక్రమాలు శాస్త్రోక్తంగా బ్రహ్మశ్రీసాధు పవన్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని లక్షకు పైగా మూలమంత్ర జపంతో యంత్రమూర్తులకు శక్తిని ధారపోసి చేసే ఈ ప్రతిష్ట మహోత్సవాలు సశాస్త్రీయంగా జరుగుతాయని భక్తులందరూ హాజరై స్వామివారిని దర్శించి తరించాలన్నారు. విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతిష్ట సందర్భంగా బుధవారం ఉదయం 10:30 గంటల నుండి భక్తులందరికీ అన్న ప్రసాద వితరణ జరుగుతుందని భక్తులందరూ విచ్చేసి స్వామిని దర్శించి ప్రసాదం స్వీకరించి ధన్యులు కావాలని కోరారు.

# నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి




వేలేరుపాడు, మే 20, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలంలో లేబర్ కోడ్ల రద్దు కార్మికుల హక్కుల రక్షణకై రైతు వ్యవసాయ కూలీలు నిరుద్యోగుల తదితర అంశాలపై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన కార్యక్రమాన్ని సిఐటియు ఏఐటియుసి ఆధ్వర్యంలో నిర్వహించారు. లేబర్ కోడ్లను రద్దు చేయాలని కార్మికులందరూ ముక్తకంఠంతో నినాదాలు చేస్తూ నిరసన తెలియజేశారు. కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని లేకపోతే ఉద్యమాలకు సిద్ధమవ్వాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్మికుల కోసం కాకుండా నాలుగు లేబర్ కొడ్లను తీసుకువచ్చి యాజమాన్యాలకు కేంద్ర ప్రభుత్వం కొమ్ముకాస్తుందని అన్నారు. జులై 9న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కారం దారయ్య,సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్, సిఐటియు జిల్లా కార్యవర్గ సభ్యులు మడివి దుర్గారావు,సిపిఎం మండల కార్యదర్శి ధర్ముల రమేష్, ఎస్ లత, సైదమ్మ,రమాదేవి, బోగారి వెంకటేశ్వర్లు, సిఐటియు ఎఐటియుసి నాయకులు మరియు అంగనవాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు ఆటో యూనియన్ సభ్యులు, అన్ని కార్మిక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# కిశోర బాలికలకు లింగ విపక్షత పై అవగాహన



పోడూరు, మే-20, ప్రభాతవార్త: మండలంలోని పండిత విల్లూరు, జిన్నూరు అంగన్వాడి కేంద్రాలలో కిశోరి వికాసం కార్యక్రమంలో భాగంగా బాలికలకు లింగ వివక్షత - అసమానతలు గురించి అవగాహన కల్పించినట్లు సిడిపిఓ సిహెచ్ ఇందిర, ఏ సి డి పి వో పి నాగరత్నం మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా బాలికలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహిళలపై లింగ వివక్షత ఎక్కువగా ఉందని, ఆడపిల్లల బ్రూణ హత్యలు, అక్షరాస్యత రేటు గురించి, లింగ వివక్షత లేకుండా చూడాలని, బాలల హక్కుల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిపియు శ్రీమమత, అంగన్వాడీ సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

# తిరంగా యాత్ర




అత్తిలి - మే 20 ( ప్రభాత వార్త ):ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా సైనికులకు సంఘీభావంగా అత్తిలి మండల కేంద్రంలో తిరంగా యాత్ర నిర్వహించారు. కూటమి నాయకులు ఆనాల ఆదినారాయణ రావు,దాసం ప్రసాద్, మామిడి శెట్టి నాగబాబు , ఎంపీడీవో సామ్యూల్ ,బాలం మహేష్ , కొత్తపల్లి రామరాజు , ఆల్తి సత్యనారాయణ , కొరిపల్లి సురేష్ , డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# అక్రమంగా మట్టి తోలుతున్న జేసీబీ, ప్రోక్లిన్ సీజ్



చాట్రాయి, మే 20,ప్రభాతవార్త : చాట్రాయి మండలం, చనుబండ పెద్ద చెరువు లో అనుమతి లేకుండా అక్రమంగా మట్టి తోలుతున్న జేసీబీ మరియు ప్రోక్లిన్ లను పోలీసులు, రెవిన్యూ అధికారులు సీజ్ చేశారు.

# ఆరోగ్యానికి చిరు ధాన్యాలు



అత్తిలి - మే 20 ( ప్రభాత వార్త ): ఆరోగ్యానికి చిరుధాన్యాలు ఎంతో దోహదం చేస్తాయని రిసోర్స్ పర్సన్ టి. నారాయణరావు అన్నారు. అత్తిలి శాఖా గ్రంధాలయంలో వేసవి శిక్షణ లో భాగం గా విద్యార్థులకు చిరు ధాన్యాలు ఆహారంగా తీసుకోవటం వల్ల కలిగే ప్రయోజనాలు తెలిపారు. విద్యార్థుల చేత కథలు చెప్పించారు. పుస్తక పఠనం చేయించారు.గ్రంధాలయాధికారి డి. కృష్ణారావు , వి. లక్ష్మణరావు ,గంధం శేష వేంద్రరావు , ఎన్. దుర్గ ప్రసాద్ , వై. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తడవకుండా చూడండి

అత్తిలి - మే 20 ( ప్రభాత వార్త ):ఈ రోజు, రేపు , ఎలుండ వర్షాలు పడే అవకాశం ఉన్నందున రైతులు కళ్లా ల్లో ఉన్న ధాన్యాన్ని బరకాలతో వర్షానికి తడవకుండా భద్ర పరుచుకోవాలని అత్తిలి వ్యవసాయాధికారి టి. కే. రాజేష్ కోరారు. కోసి రాశుల మీద ఉన్న ధాన్యాన్ని త్వరగా కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకోవాలని సూచించారు. చేలో ధాన్యాన్ని ఉంచకుండా దగ్గరలోని ఎత్తైన ప్రాంతాలు లేదా దిమ్మల మీద భద్ర పరచుకోవాల ని కోరారు.

# రేషనలైజేషన్ జిఓ ఉపసంహరించండి



అత్తిలి - మే 20 ( ప్రభాత వార్త ):సచివాలయం వ్యవస్థలో రేషనేలైజెషన్ జీవో నెంబర్ 4 విషయం లో ప్రభుత్వం పునరాలోచించాలని కోరుతూ అత్తిలి మండల వీఆర్వో లు అత్తిలి తాసిల్దార్ వంశీ కీ వినతిపత్రం అందజేశారు .నూతన విధానం తో రెండు సచివాలయలకు కలిపి ఒక వీఆర్వో ను ఏర్పాటు చేస్తున్నారని దీనివల్ల తీవ్రమైన ఒత్తిడి పనిబారం ఉంటుందని అత్తిలి మండలం వీ ఆర్వో లు తెలిపారు.

# సెలవులు దృష్ట్యా....,

## తల్లిదండ్రులు పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలి, ఎమ్మెల్యే చిర్రి



జీలుగుమిల్లి, మే-20, ప్రభాతవార్త:వేసవి సెలవులు దృష్ట్యా తల్లిదండ్రులు తరచుగా జరుగుతున్న ప్రమాదాలు నేపథ్యంలో నిరంతరం తమ పిల్లల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తల్లిదండ్రులకు మంగళవారం పలు సూచనలు చేశారు. మండలంలోని బర్రింకలపాడు క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి సెలవులు కారణంగా తల్లిదండ్రులు తమ పిల్లలతో విహారయాత్రలకు, వివిధ ప్రదేశాలకు వెళ్ళినప్పుడు పిల్లల యొక్క కదలికలను ఓ కంట కనిపెడుతూ ఉండాలన్నారు. ఈమధ్య బుట్టాయిగూడెం మండలం దొరమామిడి అలివేరు ప్రాజెక్టులో ఇద్దరు చిన్నారులు దురదృష్టవశాత్తు మృతి చెందటం తనను ఎంతో కలచి వేసిందన్నారు. అంతేకాకుండా జిల్లా వ్యాప్తంగా వేరు, వేరు సంఘటనలలో సుమారు 20 మంది వరకు ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. పోయిన ప్రాణాలు మళ్లీ తీసుకురాలేమని, కావున తల్లిదండ్రులు తమ చిన్నారుల పట్ల ప్రతిక్షణం జాగ్రత్తగా చూసుకోవాలని హితవు పలికారు.

# హౌసింగ్ లో అక్రమాలు జరిగాయా!

-విచారణ లో ఏమి తేలింది?
-స్వాహా అయిన పైకం ఎంత
- వర్క్ ఇన్స్పెక్టర్ సస్పెండ్



ప్రభాతవార్త చాట్రాయి : గృహ నిర్మాణ సంస్థ లో అక్రమాలు జరిగాయని చాట్రాయి హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ రవి ని సస్పెండ్ చేశారు. అయితే అవినీతి ఎంత జరిగింది అనే విషయం పై పూర్తి స్థాయిలో విచారణ జరుగుతోంది. సిమెంట్, ఐరన్ లబ్ధిదారులకు ఇవ్వకుండా స్వాహా చేసినట్లు తెలుస్తోంది. అయితే లక్షలలో సొమ్ము స్వాహా అయినట్లు తెలుస్తోంది. దీనిపై రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి పార్ధసారధి సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. అవినీతి సొమ్మును రికవరీ చేయటంతో పాటు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు మంత్రి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. తన స్వంత శాఖలోనే పెద్ద ఎత్తున అవినీతి జరగటాన్ని మంత్రి సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా విచారణ పగడ బందీగా జరుగుతున్నట్లు సమాచారం.

# ముంపు గ్రామాల్లో ముందస్తు చర్యలు చేపట్టాలి

## - పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి
## - జిల్లా మహాసభను జయప్రదం చేయండి




వేలేరుపాడు, మే 20, ప్రభాత వార్త : గోదావరి వరదలు దృష్టిలో ఉంచుకొని ముంపు గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మండలంలోని ఇప్పలగుంపు, ఉదయ నగర్, పూచిరాల, పాత పూచిరాల శాఖ సమావేశాలు ఆయా గ్రామాల్లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి వరదల సమయం ఆసన్నమైందన్నారు. గతంలో వరదలు ముంపు గ్రామాల్లో ప్రజలకు తీవ్రంగా నష్టం చేకూర్చాయన్నారు.. కట్టుపట్టలతో రోడ్డున పడ్డ సందర్భాలు ఉన్నాయన్నారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి వారికి త్వరితగతిన పునరావాసం కల్పించి శాశ్వత పరిష్కారం చూపించాలన్నారు. పోడు వ్యవసాయం నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలకు ఆయా భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు. వాటిపై ఆధారపడిన వారికి హక్కుదారు పత్రాలు లేకపోవడం వలన ప్రభుత్వం అందించే సబ్సిడీ విత్తనాలు, ఎరువులు ఇతర వ్యవసాయం సంబంధించినవి వారికి అందటం లేదన్నారు. పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగి దరఖాస్తు చేసుకున్న పట్టించుకోవటం లేదని వాపోయారు. వ్యవసాయ ఆధారమైన మండలానికి పెద్దవాగు ప్రాజెక్టు ఎంతో అవసరమైందన్నారు. పెద్దవాగు ప్రాజెక్టు మరమత్తు పనులు వెంటనే చేపట్టాలన్నారు. ప్రాజెక్టు తగ్గిపోవడం వలన రైతులు గత ఏడాది తీవ్రంగా నష్టపోయారని ఈ ఏడాది ఆ పరిస్థితి రాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 5, 6, 7న చింతలపూడి లో నిర్వహించే జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల్లో ప్రచారం చేసి జిల్లా మహాసభకు మండలం నుండి వందల సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయి నాయకులు వచ్చే ఆ మహాసభలో భవిష్యత్ కార్యచరణ రూపకల్పన జరుగుతుందన్నారు. ఈ సమావేశాల్లో రాష్ట్ర సమితి సభ్యులు ఎండి మునీర్, జిల్లా కార్యవర్గ సభ్యులు సన్నేపల్లి సాయిబాబు, కారం దారయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా ప్రసాద్, వేలేరుపాడు, జంగారెడ్డిగూడెం మండల కార్యదర్శులు బాడిశ రాము, రమణ రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పిట్టా వీరయ్య, బంధం నాగేశ్వరరావు, వంజం రాము, మడకం విజయ్, భీమరాజు, మడకం దేశమ్మ, బంధం చుక్కమ్మ, గంగాదేవి, బంధం జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహణ

మొగల్తూరు మే 20 (ప్రభాతవార్త) సాలిపేట కోడ్ నెంబర్ 19, ముత్యాలపల్లి గ్రామం చింత రేవు కోడ్ నెంబర్ 49 అంగన్వాడీ కేంద్రాలలో కిషోర బాలికల వికాస సదస్సు, ఆరవ రోజు జరిగిన శిక్షణా కార్యక్రమంలో మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, బి సుజాత రాణి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు, బాల్య వివాహాలు ఎవరు చేసుకోకూడదని, ఒకవేళ చేసుకున్నట్లయితే వచ్చే సమస్యల గురించి, చట్టం దృష్టిలో నేరస్తులు అవుతారని, గ్రామాలలో బాల్యవివాహాలు జరుగుతున్నట్లయితే, వెంటనే సంబంధిత అధికారులకు మరియు పోలీసులకు తగిన సమాచారం సకాలంలో అందించాలని, బాల్య వివాహాలు నిర్మూలనకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఆమె తెలియజేశారు, ఈ కార్యక్రమంలో సిడిపిఓ, బి ఊర్మిళ, అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్స్, కిశోర బాలికలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో చనిపోయిన వ్యక్తి కుటుంబాని ఎమ్మెల్యే ఓదార్పు



కొయ్యలగూడెం ప్రభాత వార్త మే 19: అధైర్య పడవద్దు దేవుడు తోడుగా ఉంటాడు మరియు ప్రభుత్వం మీకు అన్ని విధాల తోడు ఉంటుంది, అని పోలవరం శాసనసభ్యులు చెర్రీ బాల రాజు అన్నారు. ఇటీవల కాలంలో తల్లాడ మరియు దేవరపల్లి ఎన్ హెచ్ హైవేపై లక్ష్మీపురం వద్ద రోడ్డు ప్రమాదంలో చనిపోయినటువంటి కొయ్యలగూడెం గ్రామానికి చెందిన ముప్పిడి ప్రసాద్ కుటుంబాన్ని చెర్రీ బాల రాజు సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుటుంబ యజమాని చనిపోతే ఆ కుటుంబం అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.. ముప్పిడి ప్రసాద్ చనిపోవడం చాలా బాధాకరమైన విషయమని టైలరింగ్ చేస్తూ కుటుంబ జీవనాన్ని గడిపే వాడిని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ కోరుకుంటున్నానని కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరూ మనోధైర్యంతో భయపడకుండా ధైర్యంగా గుండె నిబ్బరంగా ఉండాలని ప్రభుత్వం అన్ని విధాల తోడు ఉంటుందని అన్నారు. పరామర్శించిన వారిలో జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు మాదేపల్లి శ్రీను, దుగ్గిన శ్రీను మేడిన కన్నయ్య, చాపల మధు, ఏపూరి సతీష్ ,సంకు మధుబాబు, విజయ్ మరియు జన సైనికులు పాల్గొన్నారు.

# శ్రీవారికి 8 గ్రాముల బంగారం అందజేత



భీమవరం మే 20 ప్రభాతవార్త : భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి వారికి సోమవారం దాతలు 8 గ్రాముల బంగారాన్ని విరాళంగా అందించారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంకు చెందిన పాలడుగుల ఆంజనేయులు, అన్నపూర్ణాదేవి దంపతులు 8 గ్రాముల బంగారాన్ని ఆలయ అధ్యక్షులు కంతేటి వెంకటరాజుకు అందించారు. ఆలయ అర్చకులు దాతలకు ఆశీర్వచనాలు అందించి సత్కరించారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో పిల్లలకు ఆంగ్ల కథలపై అవగాహన



పెనుమంట్ర, మే-20, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు శాఖా గ్రంధాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో విశ్రాంత ఆంగ్ల ఉపాధ్యాయురాలు పి. సువర్ణ గౌరి మంగళవారం పిల్లలకు ఇంగ్లీష్ సంబంధించి విషయాలు, ఇంగ్లీష్ సంబంధించిన కథలు, మోరల్ స్టోరీస్ చెప్పడం జరిగిందని గ్రంధ పాలకులు పి.టి. యస్. కూమార్ తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలు చేత కూమార్ (చదవడం అంటే మాకెంతో ఇష్టం కార్యక్రమం), పిల్లల చేత దేశా నాయకులు చరిత్రలు, మరియు కథలు గ్రంధాలయంలో చదివించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో పిల్లలు యమ్.మనోహర్, కె.ఝాన్సీ, టి. ధిరజ్, యస్, జస్మిత, టి. తరుణ్ కూమార్, జి. విమోగ్, టీ. లోకేష్ పార్థు, యమ్ కార్తీక్ స్వరప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని మానవత మరియు గ్రంధాలయసిబ్బంది కలిసి నిర్వహించడం జరిగిందన్నారు.

# నేడు ప్రధానోపాధ్యాయులకు, పది విజేతలకు ఘన సన్మానం

పెనుమంట్ర, మే-20, ప్రభాతవార్త: మండలంలోని వెలగలేరు "శుభమస్తు కళ్యాణ మండపం" లో నరసాపురం డివిజన్ లోని 10 మండలాలు నుండి 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ స్థాయిలో ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు , అదే పాఠశాల స్థాయిలో 100 నుండి 90 % వరకు ఉత్తీర్ణత సాధించిన ప్రధానోపాధ్యాయులు కు ఆర్ జే డి కాకినాడ, జిల్లా విద్యాశాఖ అధికారి భీమవరం వారి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమము మధ్యాహ్నం 2.00 గ.లకు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాశాఖ అధికారి ఉంగరాల నాగేశ్వరరావు మంగళవారం తెలిపారు. కావున విద్యార్థులు, ప్రధాన ఉపాధ్యాయులు తప్పక హాజరు కావలసినదిగా కోరారు.

## 'భైరవం' నా కెరీర్‌లో ప్రత్యేకంగా నిలుస్తుంది..మంచు మనోజ్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మంచు మనోజ్, నారా రోహిత్ మోస్ట్ అవైటెడ్ యాక్షన్ థ్రిల్లర్ భైరవం టీజర్, పాటలు, ప్రమోషనల్ కంటెంట్‌కు అద్భుత స్పందనతో, పాజిటివ్ బజ్‌తో ముందుకు దూసుకెల్తు తోంది. విజయ్ కనకమేడల దర్శకత్వంలో, శ్రీ సత్య సాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కె.కె. రాధామోహన్ భారీ నిర్మించారు. ఈ సినిమా మే 30న వేసవి సీజన్‌లో బిగ్గెస్ట్ రిలీజ్‌కి సిద్ధమవు తోంది. ఈ నేపథ్యంలో మనోజ్ మంచు విలేకరుల సమా వేశంలో సినిమావిశేషాలు పంచుకున్నారు.

**భైరవం జర్నీ ఎలా స్టార్ట్ అయింది?** ఒక సినిమా ఈవెంట్‌కి వెళ్ళినప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కలిశారు. డైరెక్టర్ విజయ్ నన్ను కలవా లని అనుకుంటున్నారని చెప్పారు. అలా ఫోన్ నెంబర్ ఇవ్వడం జరిగింది. విజయ్ ఈ కథగురించి చెప్పారు. నాకు చాలా నచ్చింది. ఇమ్మీడియట్‌గా ఓకేచేశాను.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?** గజపతి వర్మ లాంటి క్యారెక్టర్ ఇప్పటివరకు నేను చేయలేదు. చాలా ఇంటెన్స్ అండ్ ఫెరోషియస్ క్యారెక్టర్. భైరవం తప్పకుండా నా కెరియర్‌లో చాలా ప్రత్యేకంగా నిలుస్తుంది.సాయి నాకు తమ్ముడు లానే వాడు. రోహిత్ నాకు మంచి ఫ్రెండ్. ఈ సినిమా వలన మీ ముగ్గురు ఎక్కువ టైం స్పెండ్ చేసాము. **నాన్న నుంచి మీరు ఏం నేర్చుకున్నారు?** నమ్మినోల్ని బాగా చూసుకోవడం, పదిమందికి హెల్ప్ చేయడం. ఆయన కష్టపడుతూ పైకి వచ్చారు. ఆయన ప్రయాణం ఎంతో స్ఫూర్తిదాయకం. నిజాయితీగా ఉండడం ఆయన దగ్గరే చూసి నేర్చుకున్నాను. నాకు మా ఫాదరే హీరో. **మీరు మంచిగా బిర్యాని వండు తారని అతిధి శంకర గారు చెప్పారు?** హాస్టల్లో ఉండే వాళ్ళం కాబట్టి వంట చేయడం అలవాటు. అలా సెట్స్‌లో ఉండే టప్పుడు కూడా కొంచెం సమయం దొరికితే వంట చేయ డం మొదలు పెట్టే వాళ్ళం. అలాగే రోహిత్ కూడా చాలా మంచి వంట చేస్తారు. **మీరు సోలోగా ఎప్పుడు వస్తున్నారు?** అహం బ్రహ్మాస్మి సోలోగా వద్దామని చేసుకున్న కథ. అయితే అది కొన్ని కారణాల వల్ల కుదరలేదు. **డైరెక్టర్ విజయ్‌కనకమెడల గురించి?** విజయ్ తెలుగు ఆడియన్స్ పల్స్ మీద చాలా మంచి గ్రిప్ ఉంది. అన్ని కమర్షి యల్ ఎలిమెంట్స్‌తో ఈ సినిమాని ప్రజెంట్ చేశారు. గరుడన్ సినిమా చూసిన వాళ్లు కూడా ఈ సినిమా చూస్తే చాలా సర్ప్రైజ్ అవుతారు. తన మీద చాలా గౌరవం పెరిగింది. ఆయన లాంటి డైరెక్టర్స్ మరింత మంది రావాలి.

## 'హరిహర వీరమల్లు' కి కీరవాణి సంగీతం భేష్

మనలోని పౌరుషం.. వీరత్వం ఎన్నటికీ చల్లబడిపోకూడదు అని ప్రతి ఒక్కరినీ తట్టిలేపే సలసల మరిగే నీలోని రక్తమే...అని పాటకు సంగీత, సాహిత్యాలతో ప్రాణం పోశారు శ్రీ కీరవాణి గారు. హరిహర వీరమల్లులో ఈ గీతం వినిపిస్తుంది. నేటి పరిస్థితులలో మనందరిలో వీరత్వం చేవజారిపోకూడదని చర్నాకోలతో చెప్పినట్లు అనిపించింది. ఈ పాటను 21వ తేదీన అందరికీ విన్పించబోతు న్నారు. హరిహర వీరమల్లు చిత్రానికి కీరవాణి అందిం చిన సంగీతం, నేపథ్య సంగీతం ఆ చిత్ర కథలోని భావోద్వేగాలను శిఖర స్థాయికి తీసుకువెళ్తాయి. ఈ సినిమా కోసం ఎంత తపన చెంది స్వరాలు అందించారో



స్వయంగా చూశాను. వీరమల్లుకి ప్రాణం పోశారు అంటే అతిశయోక్తి కాదు. మొదటిసారి మీతో చేస్తున్నాను అంటే... అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉంటారు. అందుకు తగ్గట్టు ఉండాలి కద్హా అనడం కీరవాణిలో అంకిత భావాన్ని తెలియచేస్తోంది. ఆస్కార్ గ్రహీత కీరవాణిని కలిసి సాగించిన సంభాషణ ఎంతో సంతోషాన్ని కలిగించింది. సంగీత దర్శకులు చక్రవర్తి దగ్గర శిష్యరికం నుంచి సరస్వతి పుత్రులైన శ్రీ వేటూరి సుందర రామమూర్తి, శ్రీ సిరివెన్నెల సీతా రామశాస్త్రి వరకూ తనకున్న అనుబంధాన్ని, సంగీత సాహిత్యాల గురించి చెబుతుంటే సమ యం తెలియలేదు. కీరవాణి దగ్గర ఉన్న వయొలిన్లు చూసి వాటి గురించి మాట్లాడుకొం టున్నప్పుడు – నేను వయొలిన్ నేర్చుకోవడం, జంట స్వరాల వరకూ నేర్చుకొని వదిలేయడం గుర్తు చేసుకున్నాను. చిదంబరనాథన్ ఇచ్చిన వయొలిన్ ను ఎంత భద్రంగా దాచుకున్నారో చూపించారు కీరవాణి. తెలుగు కథలను ప్రేమించే కీరవాణి తనకు అమితంగా నచ్చిన 32 కథలను ఒక సంకలనంలా చేసుకొన్నారు. వాటిని నాకు బహూకరించడం ఎంతో ఆనందాన్నిచ్చింది. అందులో కీరవాణి రాసిన రెండు కథలు కూడా ఉన్నాయి.

## మళ్లీ తెరపైకి 'మాయాబజార్'

మాయాబజార్ సినిమా విడుదలై నేటికీ 68 సంవత్సరాలు. ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వరరావు, ఎస్.వి.రంగారావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, ముక్కామల, మిక్కిలినేని, అల్లు రామలింగయ్య, ఆర్.నాగేశ్వర రావు, సూర్యకాంతం, రమణా రెడ్డి ప్రధాన పాత్రల్లో నటించిన గొప్ప పౌరాణిక చిత్రం. విజయా ప్రొడక్షన్స్ పతాకంపై నాగిరెడ్డి, చక్రపాణి మాయాబజార్ చిత్రాన్ని చిరస్మరణీయంగా రూపొందించారు. దర్శకుడు కె.వి.రెడ్డి మాయా



బజార్ చిత్రాన్ని అపూర్వంగా, అనూహ్యంగా, అనితర సాధ్యంగా తెలుగు తెరపై ఓ సెల్యు లాయిడ్ కావ్యంగా మలిచారు. మాయాబజార్ చిత్రాన్ని ఈనెల 28న మహానటుడు ఎన్. టి. రామారావు 102వ జయంతి సందర్భంగా బలుసు రామారావు విడుదల చేస్తున్నారు. మాయా బజార్ సినిమాకు పింగళి నాగేంద్ర రావు అద్భుతమైన మాటలను అందించారు. ఛాయాగ్రాహ కుడు మార్కస్ బార్ట్ లే ఈ సినిమాను నవరస భరితంగా తెరమీద చూపించారు. ఘంటసాల సంగీత దర్శకత్వంలో ఈ చిత్రాల్లోని పాట్లను ఈ తరం ప్రేక్షకులను కూడా ఆకట్టుకుంటున్నాయి. శ్రీకృష్ణుడుగా ఎన్.టి.రామారావు, ఘటోత్కచుడుగా ఎస్.వి.రంగారావు, శశి రేఖగా సావిత్రి, అభిమన్యుడిగా అక్కినేని నాగేశ్వర రావు ఆయా పాత్రలను సజీవంగా మన ముందు నిలబెట్టారు. 27 మార్చి 1957లో ఆంధ్ర దేశంలో విడుదలై సంచలన విజయం సాధించింది. ఈ సినిమాను కలర్‌లో మళ్ళీ తెలుగు ప్రేక్షకుల కోసం రామారావు బలుసు ఈనెల 28న విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మాయాబజార్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా టిడి జనార్దన్, రమేష్ ప్రసాద్, ఎస్‌వి కృష్ణారెడ్డి అచ్చి రెడ్డి, దర్శకుడు వీర శంకర్, భగీరథ, వైజె రాంబాబు, త్రిపురనేని చిట్టి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చెర్మన్ శ్రీ టి.డి.జనార్ధన్ మాట్లాడుతూ, మాయాబజార్ సినిమా అప్పటి ఇప్పటి తరానికి ఒక మైలు రాయి లాంటిది. ఇప్పటితరంలో ఎన్నో గ్రాఫిక్స్ వచ్చినా ఆనాడే గ్రాఫిక్స్ లేని సమయంలో ఎంతో అద్భుతంగా మాయాబజార్‌ను మలిచి తిరుగులేని విజయాన్ని అందుకున్నారు. మళ్లీ ఇప్పుడు మాయాబజార్‌ని బలుసు రామారావు విడుదల చెయ్యడం అభినందించదగ్గ విషయం. సినీరంగంలో రారాజుగా నిలిచిన ఎన్టీఆర్ ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఓ ధృవతారగా అభివర్ణిం చారు. ఎన్టీఆర్ ముందు, తర్వాతగా తెలుగునాట రాజకీయాల్ని చెప్పుకోవాలని, రాజకీయాల్లో నైతిక విలువల్ని, ప్రజాస్వామ్య విధానాల్ని, సంక్షేమ శకాన్ని ప్రారంభించిన మహాపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. 2023లో ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీని ఏర్పాటు చేశాము, ఎన్టీఆర్ నమ్మి ఆచరించిన మహోన్నత ఆశయాలు, సిద్ధాంతాలు, విధానాల్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో తాము ఎన్టీఆర్‌కు సంబంధించిన అపురూప గ్రంధాలను వెలువరిచాము.




## 'ఎం4ఎం' స్క్రీనింగ్, రెడ్ కార్పెట్‌పై దక్కిన గౌరవం

2025 కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఓ తెలుగు సినిమా మన ఘనతను ప్రపంచానికి చాటిచెప్పింది. మోహన్ వడ్లపట్ల, జో శర్మ మూవీ ఎం4ఎం. కేన్స్‌లోని ప్రెస్టీజియస్ థియేటర్‌లో ఎం4ఎం మూవీ రెడ్ కార్పెట్ స్క్రీనింగ్ జరిగింది. ఈ వేడుకకు అంత ర్జాతీయ ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజర య్యారు. తెలుగు చిత్రసీమ తరపున దర్శకుడు మోహన్ వడ్లపట్ల తో పాటు అమెరికాకు చెందిన నటి జో శర్మ గౌరవంగా రెడ్ కార్పెట్‌పై మెరిశారు. ప్రదర్శన అనంతరం ప్రేక్షకులు హర్ష ధ్వానాలు చేయడంతో పాటు, విమర్శకులు, సినీ అభిమానుల నుంచి ప్రశంసలు లభిం చాయి. ఇది తెలుగు సినిమాకు కేన్స్‌లో దక్కిన అరుదైన ఘనత. ఇటీవల అంతర్జాతీయంగా మంచి గుర్తింపు పొందుతున్న జో శర్మ, ఈ ఈవెంట్‌లో దుబాయ్, ఢిల్లీలోని ప్రముఖ డిజైనర్లు రూపొందించిన దుస్తులు ధరించి అందరి దృష్టిని ఆకర్షించారు. ఆమె ఫ్యాషన్ సెన్స్, నటనా ప్రతిభకు అక్కడి మీడియా ప్రశంసలు కురిపిం చింది. మోహన్ మీడియా క్రియేషన్స్, మ్యాక్‌విన్ గ్రూప్ గీళీతి సంయుక్తంగా నిర్మించిన ఎం4ఎం, కేన్స్ 2025లో ప్రదర్శించిన ఏకైక తెలుగు చిత్రం. ఈ మర్డర్ మిస్టరీ థ్రిల్లర్ కథ అంతర్జా తీయ ప్రేక్షకులను ఆకట్టుకుంది. కథన బలంతో పాటు సినిమాటిక్ ప్రెజెంటేషన్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ ప్రీమియర్‌కు హాలీవుడ్, బాలీవుడ్, టాలీవుడ్ సహా ప్రపంచ సినీ పరిశ్రమ నుండి పలువురు ప్రముఖులు హాజరై చిత్రానికి అభినందనలు తెలిపారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాకు కేన్స్‌లో ఊరిస్తున్న ఈ అరుదైన గౌరవం, ఎం4ఎం మూవీకి దక్కడంతో ఈ ప్రీమియర్ తెలుగు చలనచిత్ర చరిత్రలో గొప్ప ఘట్టంగా నిలిచింది. టాలీవుడ్ నిర్మాతగా మంచి గుర్తింపు ఉన్న మోహన్ వడ్లపట్ల, ఈ చిత్రంతో దర్శకుడిగా ఇప్పుడు అంతర్జాతీయ గుర్తింపు పొందారు. జో శర్మ అభినయం ప్రపంచ స్థాయిలో ప్రశంసలందుకుంది. త్వరలో ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో థియేటర్లలో విడుదలకు సిద్ధమవుతోంది. భారతీయ ప్రాంతీయ సినిమాకి అంతర్జాతీయ గుర్తింపు తీసుకువచ్చిన సినిమాగా ఎం4ఎం విడుదలకు ముందే అంతర్జాతీయ వేదికలపై ప్రశంసలు అందుకుంటోంది.



## 'వార్ 2' టీమ్ టీజర్ విడుదల

ఎన్టీఆర్ - హృతిక్ రోషన్ కలయికలో రాబోతున్న మోస్ట్‌వాంటెడ్ పాన్ ఇండియా మల్టీస్టారర్ వార్ 2. ఈ సినిమా ఆగస్టు 14, 2025న థియేటర్స్‌లోకి రాబోతుంది. ఐతే, ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా వార్ 2 టీమ్ టీజర్‌ను విడుదల చేసింది. ఇందులో ఎన్టీఆర్ పవర్ ఫుల్‌గా కనిపించారు. నా గురించి తెలియదేమో.. ఇప్పుడు తెలుసుకుంటావ్.. గెట్ రెడీ ఫర్ ద వార్ అంటూ ఎన్టీఆర్ డైలాగ్, యాక్షన్ సన్నివేశాలతో ఉన్న ఈ టీజర్ ఆకట్టుకుంటోంది. ఇక రెండో పాటను హృతిక్ ఎన్టీఆర్‌పై షూట్ చేయనున్నారు. వచ్చే నెల హృతిక్‌తారక్‌పై ఈ సాంగ్‌ను 7 రోజుల పాటు షూట్ చేస్తారట, ఈ సాంగ్‌లో తారక్ స్టెప్స్ అదిరిపోతాయని తెలుస్తోంది. కాగా, మోస్ట్ వాంటెడ్ పాన్



ఇండియా మల్టీస్టారర్స్‌లో వార్ 2 ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది. పైగా ఎన్టీఆర్ - హృతిక్ రోషన్ కలయిక అనగానే ఆడియన్స్‌లో కూడా భారీగా అంచనాలు పెరిగిపోయాయి. ఇక ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్రపై ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న సంగతి తెలిసిందే. నిర్మాత ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. కియారా అద్వానీ ఈ సినిమాలో కథానాయికగా నటిస్తోంది.

## సోషల్ మీడియాలో రాశీ ఖన్నా గాయపడిన ఫోటో..

స్టార్ హీరోయిన్ రాశీఖన్నా తీవ్రంగా గాయపడిన సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన ఫొటోలను ఆమెనే సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ ఫొటోల్లో రాశీఖన్నా తన ముక్కు నుంచి రక్తం కారుతుంది. అలాగే, రాశీఖన్నా కాళ్లకు, చేతులకు కూడా దెబ్బలు తగిలి రక్తం కారుతూ ఉంది. ఓ సినిమా షూటింగ్‌లో రిస్కీ యాక్షన్ సీన్స్‌లో రాశీఖన్నా పాల్గొంది. అందువల్లే ఆమెకు ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె బాలీవుడ్‌లో ఫర్జీ2 అనే వెబ్ సిరీస్‌లో యాక్ట్ చేస్తోంది. అన్నట్టు రీసెంట్‌గా హీరోయిన్ రాశీఖన్నా తన పెళ్లి గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న రాశీ ఖన్నా తన మ్యారేజ్ ప్లాన్స్ గురించి ఆసక్తికర కామెంట్స్ చేస్తూ.. నా పెళ్లిపై కొన్ని రూమర్స్ వినిపిస్తు న్నాయి. అవి నిజం కాదు. ఐతే, నాకు పెళ్లి చేసుకుని పిల్లల్ని కనాలని ఉంది. కానీ నా పెళ్లికి ఇంకా సమయం ఉంది. అయినా, నా పెళ్లి అనేది నా పర్సనల్ మ్యాటర్. కాబట్టి ఇక్కడ దాని గురించి డిస్కస్ చేయాలను కోవడం నాకు ఇష్టం లేద్దు అంటూ రాశీఖన్నా తెలిపింది.





## విశాల్ పెళ్లిపై సాయి ధన్సిక క్లారిటీ

తమిళ హీరో విశాల్ తెలుగు ఆడియెన్స్‌లోనూ మంచి క్రేజ్‌ను దక్కించుకున్నాడు. ఆయన నటించే తమిళ చిత్రాలను



తెలుగులోనూ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తారు. ఇక గతకొద్ది రోజులుగా విశాల్ పెళ్లిపై పలు వార్తలు వినిపిస్తూ ఉన్నాయి. అయితే, తాజాగా విశాల్‌తో పెళ్లిపై హీరోయిన్ సాయి ధన్సిక క్లారిటీ ఇచ్చేసింది. ఓ ఈవెంట్‌లో మాట్లాడిన సాయి ధన్సిక త్వరలోనే తాను పెళ్లి చేసుకోబోతున్నానని.. హీరో విశాల్‌తో తన పెళ్లి ఆగస్టు 29న జరగనుందని తెలిపింది. అదే ఈవెంట్‌లో విశాల్ కూడా ఉండటంతో వారు అధికారికంగా తమ పెళ్లి డేట్‌ను ప్రకటించారు. ఇక ఈ వార్తతో వారి అభిమానులు శుభాకాంక్షలు తెలుపు తున్నారు. విశాల్‌సాయి ధన్సిక వివాహం కోసం సినీ పరిశ్రమ కూడా ఆసక్తిగా ఎదురు చూస్తోంది.

## ఈ తరం హీరోయిన్స్‌కు అన్షు అంబానీ పోటీ

టి అన్షు గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ముద్దుగుమ్మ మన్మథుడు సినిమాతో హీరోయిన్‌గా పరిచయం అయ్యింది. అక్కినేని నాగార్జున సరసన నటించిన ఈ తెలుగు రొమాంటిక్ కామెడీ సినిమాతో ఆమె గుర్తింపు పొందింది. ఈ చిత్రంలోని గుండెల్లో ఏముందో పాటలో ఆమె నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఈ సినిమా తర్వాత ఆమె ప్రభాస్ సరసన రాఘవేంద్ర సినిమాలో నటించి ప్రేక్షకులను మెప్పించింది. ఆ తర్వాత ఓ తమిళ్ సినిమాలోనూ నటించింది ఈ చిన్నది. చాలా కాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్న ఈ చిన్నది ఇటీవలే తిరిగి రీ ఎంట్రీ ఇచ్చింది. 21 సంవత్సరాల విరామం తర్వాత, ఆమె సందీప్ కిషన్, రీతూ వర్మ, రావు రమేష్‌లతో కలిసి మజాకా చిత్రంతో తెలుగు సినిమాల్లోకి తిరిగి అడుగుపెట్టింది. ఈ చిత్రం ఫిబ్రవరి 28, 2025న విడుదలైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. మజాకా సినిమా సూపర్ హిట్ కావడమే కాదు.. మరోసారి తన నటనకు మరోసారి ప్రశంసలు అందుకుంది. దీంతో ఇప్పుడు తెలుగులో మరిన్ని ఆఫర్స్ వస్తే చేసేందుకు రెడీగా ఉంది అన్షు. ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో అన్షు చాలా యాక్టివ్. నిత్యం తన ఫ్యామిలీతోపాటు తన క్రేజీ ఫోటోస్ షేర్ చేస్తూ



ఫాలోవర్లను ఆకట్టుకుంటుంది. తాజాగా ఈ అమ్మడు మోడ్రన్ డ్రస్‌లో మరింత అందంగా కనిపిస్తుంది. వయ్యారాల సింగారంతో ఫాలోవర్లను కట్టిపడేస్తుంది ఈ చిన్నది.

# పిల్లలు ఇద్దరూ సమానమే !



ఇంట్లో ఒకరికి మించి పిల్లలు ఉంటే చాలు.. తరచూ తగాదాలే. 'అన్ననే నువ్వు బాగా చూస్తావ్'. చెల్లికే నువ్వు అన్నీ కొనిస్తావ్ అంటూ అలకబూనుతుంటారు. ఇది కొంతవరకూ పరవాలేదు కానీ తోబుట్టువులపై ద్వేషం పెంచుకునే వరకూ వెళ్లకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. ఇందుకోసం నిపుణులు ఏం సలహా ఇస్తున్నారంటే..

✦ తల్లిదండ్రులుగా ఇద్దరు పిల్లల్ని వేర్వేరుగా చూడాలన్న పక్షపాతం మీకు లేకపోయి ఉండొచ్చు. కానీ తరచూ ఒకరితో ఒకరు గొడవ పడటం, చిన్నబుచ్చుకోవడం చేస్తుంటే.. వారికి కాస్త మీ ప్రేమ అవసరం అని తెలుసుకోండి. ఇద్దరూ సమానమే అని చెప్పే ప్రయత్నం చేయండి. తనతో మీరు చిన్నప్పుడు ఎంత చనువుగా ఉండేవారో చెబుతూ ఉండండి ఇది తనలోని అభద్రతా భావాన్ని దూరం చేస్తుంది. ఆ జ్ఞాపకాలన్నీ క్రమంగా తన అపోహల్ని దూరం చేయొచ్చు.

✦ అమ్మానాన్నలు వయసులో చిన్నది కదా అని ఆఖరిదానికి అడిగినవన్నీ తెచ్చివ్వడంలో తప్పులేదు. కానీ, అదే సమయంలో పెద్దవాడి ఇష్టాలకూ ప్రాధాన్యం ఇవ్వండి. లేదంటే, మీకూ, తనకీ, మధ్య చెల్లి వచ్చిందనే అభద్రత బాధ తోబుట్టువుతో గొడవలకు దారితీస్తాయి.

✦ పిల్లల్లో అల్లరి, గిల్లికజ్జాలు మామూలే తప్పొవ్వులు ఇద్దరివైపూ ఉంటాయి. అలా కాకుండా పెద్దాడే చేసుంటాడు. లేదా చిన్నదే చేస్తుందిలా అనే నిర్ధారణకు వచ్చేయకండి. సమస్య ఏంటో తెలుసుకుని సరిదిద్దినప్పుడు గొడవలు రావు. ఇంకోసారి ఒకరి మీద మరొకరు ఫిర్యాదు చేసుకునే పరిస్థితి ఉండదు. □

# సేవా కార్యక్రమాలతోనే సంతృప్తి !



కష్టంలో ఉన్నవాళ్లకు అండగా నిలవడం, యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడం, మూగజీవాల దాహార్తిని తీర్చడం... ఇలాంటి సేవా కార్యక్రమాలెన్నో చేస్తారు. అందులోనే సంతృప్తి అంటారు. విశాఖకు చెందిన ఎస్.గీతా నారాయణ్, అందుకే తన ముందు ఎన్నో దారులు కనిపించినా... సేవా మార్గాన్నే ఎంచుకున్నారామె.

డబ్బు ఎక్కువ ఖర్చు చేస్తున్నారు. అధికారి భార్య కాబట్టి ఇదంతా చేస్తున్నారు. రాజకీయాల్లోకి రావాలని సేవ చేస్తున్నారు... ఇలా ఎన్నో రకాలుగా నా గురించి అనుకోవడం విన్నాను. అయినా వాటిని పట్టించుకోలేదు. ఎందుకంటే నేను సేవచేయడానికి కారణాలు వారనుకున్నవి కాదు. మా అబ్బాయి పట్లే కాదు... సమాజంపైనా నాకు అంతే బాధ్యత ఉందనుకుంటాను. సంపాదనలో కొంత అందుకు ఖర్చు చేయాలని నిర్ణయించుకున్నా. దీనికి



కారణం నా నేపథ్యమే. పశ్చిమ గోదావరి జిల్లా జంగారెడ్డిగూడెం మా సొంతూరు. నాన్న తల్లాడి సత్యనారాయణ గ్రామ సర్పంచ్‌గా చేశారు. అమ్మ వరలక్ష్మి, వాళ్ల మూడో సంతానం నేను, ఎన్ని ఇబ్బందులున్నా. అడిగినవారికి కాదనకుండా నాన్న సాయం చేయడాన్ని దగ్గరగా చూశారు. ఉమ్మడి కుటుంబంలోని సభ్యుల మధ్య ప్రేమ, సాయం, జాలిని చూశాను. ఇవే నన్ను సేవవైపు నడిచేలా చేశాయి. మావారు శంకర్ నారాయణ్ ఐఆర్ఎస్, ఎపి ప్రభుత్వంలో డ్రగ్స్ కంట్రోల్ కాపీరైట్లను పనిచేసి వీఆర్ఎస్ తీసుకున్నారు. సేవా కార్యక్రమాల్లో నాకు అండగా ఉంటున్నారు.

**పక్షుల కోసం చలివేంద్రాలు ...**

మావారి ఉద్యోగ రీత్యా 2012లో విశాఖ వచ్చాం. ఇక్కడ సేవా కార్యక్రమాలు చేయడానికి సిద్ధమైనప్పుడు సంతోష్ పుల్లెటికుర్తి స్థాపించిన 'కెన్ ఫౌండేషన్' మంచి వేదికగా అనిపించింది. అప్పట్నుంచి నేనూ అందులో భాగమై వివిధ కార్యక్రమాలు చేస్తున్నా. వాటిలో 'గ్రీన్' ప్రాజెక్టు ఒకటి. వేసవి రాగానే ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేస్తాం. అదే ఎన్ని తరహా పక్షులకూ ఎందుకు ఉండకూదని పించి 'వాటర్ బౌల్స్' ప్రాజెక్టుని ప్రారంభించాం. ఈ ప్రాజెక్టుకు చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తున్నారు. గత 13 ఏళ్లుగా ఉమ్మడి విశాఖ పరిధిలో వేల సంఖ్యలో పక్షుల కోసం నీటి తొట్టెలను పెట్టించాం. జంతువులు, వీధి శునకాలకు సైతం పెద్ద సిమెంటు తొట్టెలను ఏర్పాటు చేస్తున్నాం.

**గిరిజనులకు వింటర్ స్మైల్...**

పాడేరు చుట్టుపక్కల గిరిజన గ్రామాల్లో 'వింటర్ స్మైల్ పేరుతో ఓ ప్రాజెక్టు చేపడుతున్నాం. పోలీసుల సాయంతో రెండు నెలలపాటు స్థానిక పేద కుటుంబాలకు దుస్తులు, 2 నిత్యావసర సరకులు అందిస్తాం. నాన్న గుండెపోటుతో చనిపోయినప్పుడు అంబులెన్స్ సమస్య వచ్చింది. అది చూశాక, అన్ని రకాల సౌకర్యాలుండే అంబులెన్స్‌ను రూ.20లక్షలతో కొనుగోలు చేసి జంగారెడ్డిగూడెంలో ఒక ఎన్జీవోకు అప్పగించారు.

అక్కడ ప్రభుత్వ స్కూల్లో నీటికి అవస్థలు పడుతుంటే రూ.3లక్షలతో బోర్ వేయించాం. విశాఖ పరిధిలో 13వేల మంది అనాథ చిన్నారులు, బాలికలు, వృద్ధులకు ఇప్పటివరకు అండగా నిలిచాం. నాలుగేళ్ల క్రితం పాడేరులో పదో తరగతి అర్హత ఉన్నవారిని గుర్తించి రెండు నెలలపాటు ప్రత్యేక శిక్షణ ఇప్పించాం. 550 మంది హాజరైతే అందులో 180 మంది పోలీస్ శిక్షణకు ఎంపికయ్యారు.

నిరాదరణకు గురైన మహిలలకు 60కు పైగా కుట్టు మెషీన్లు పంపిణీ చేయడంతోపాటు, ప్రత్యేకంగా శిక్షణ ఇప్పించాం. హుద్‌హుద్ సమయంలో విశాఖలో వెల్లగలిగిన ప్రతి ప్రాంతంలో మా సేవలందాయి. సేవలో దొరికే సంతృప్తి మరెక్కడా ఉండదు. అందుకే ఈ మార్గాన్ని ఎంచుకున్నా. అందుకే మా మార్గాన్ని ఎంచుకున్నా. □

# కీళ్ల నొప్పులకు రోజ్‌హిప్ టీ



అందం, ఆరోగ్యం కోసం.. సంప్రదాయ టీ స్థానంలోకి హెర్బల్ టీలు వచ్చాయి. వాటిల్లోనూ యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే రోజ్‌హిప్ టీ తీసుకోవడం వల్ల అధిక ప్రయోజనాలు పొందొచ్చు అంటున్నారు పోషకాహార నిపుణులు.

✦. సాధారణ హెర్బల్ టీలతో పోలిస్తే ఇందులో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల మనలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

✦. రక్తంలోని ట్రైగ్లిజరాయిడ్లని అదుపుచేసి.. గుండెజబ్బులు రాకుండా చేస్తుంది. బరువుని అదుపులో ఉంచుతుంది.

✦. తుంటి, కీళ్లనొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. అంతర్గత వాపుల రాకుండా చూస్తుంది. ఈ టీని నిత్యం తాగేవారికి విటమిన్ సి, విటమిన్ ఇలు పుష్కలంగా అందుతాయి. ఈ విటమిన్లు.. చర్మంలో సాగే గుణాన్ని పెంపొందించి వయసు ఛాయలని వెనక్కి నెడతాయి. □

## చెలి చిట్కా

ముఖాన్ని ఎంతగట్టిగా రద్దితే అంత మెరుగువస్తుందని కొందరి భ్రమ. ముఖాన్ని గట్టిగా చేతులతో అదిమి రుద్దుకోనడం వల్ల అందం పెరగకపోగా చక్కటి చర్మం పాడవుతుంది. □

# సంగీతంతో మనసు ఉల్లాసం



కొన్ని పాటలు శరీరంలో పులకలు తెప్పిస్తాయి. మరికొన్ని చల్లటిగాలేదో చుట్టుముట్టిన భావనని కలిగిస్తాయి. కొన్ని వ్యక్తం చేయలేని శోకాన్నేదో కలిగిస్తే.. మరికొన్ని తెలియని ఆనందాన్ని పుట్టిస్తాయి. ఎందుకు జరుగుతోందిలా? అన్న ప్రశ్నకి సంగీతం మనసులో తెచ్చే స్పందనలే ఇందుకు కారణమని చెబుతూ వచ్చారు ఇంతకాలం. కానీ ఒక్క మనసే కాదు శరీరమూ సంగీతానికి రకరకాలుగా స్పందిస్తోందని తాజాగా తేల్చారు శాస్త్రవేత్తలు. ఇందుకోసం 528 మందితో ఓ అధ్యయనం నిర్వహించారు. వాళ్లకి వినిపించడానికి కొన్ని వాయిద్య సంగీత భాగాల్ని ఎంచుకున్నారు. వాళ్ల ముందు మానవ శరీరభాగాలతో ఉన్న టచ్‌స్క్రీన్ బొమ్మని ఉంచారు. ప్రతిసారీ సంగీతాన్నీ విన్న పది సెకన్ల తర్వాత వాళ్ల శరీరంలో ఏ భాగం స్పందిస్తోందో దాన్ని టచ్‌స్క్రీన్‌లోని బొమ్మని తాకి చెప్పమన్నారు. దాదాపు అందరూ కొన్ని పాటలతో తమ హృదయ స్పందన పెరుగుతోందనీ, మరికొన్నింటితో ఉదరభాగంలో ఏదో కదులుతున్నట్టు భావించామనీ చెప్పారట! దీన్నిబట్టి సంగీతం అన్నది మనసుపైనే కాదు శరీరంమీదా ప్రభవాన్ని చూపుతోందని తేల్చారు శాస్త్రవేత్తలు. ముఖ్యంగా పాట మొదలైనప్పటి నుంచీ చివరిదాకా సాఫీగా సాగే మెలడీ ఉదర(గట్) భాగాల్లో అవ్యక్తానుభూతికి కారణమైతే.. అక్కడక్కడా మలుపులున్న సంగీతం హృదయ స్పందనల్నీ పెంచుతోందని విశ్లేంచారు. □

# కారం గవ్వలు

ఆకుకూరలు ఆరోగ్యానికెంతో మంచిది. మరి వాటిని పిల్లలతో తినపించాలంటే కూరగా కంటే చిరుతిండి రూపంల ఇస్తే సరి. మెంతికూరతో ఇల స్నాక్స్ చేశారనుకోండి. ఇంటిల్లిపాదికీ నచ్చేస్తాయి.

**కావలసినవి..** మెంతికూర 2 కట్టలు, నెయ్యి 2 చెంచాలు, మైదా, గోధుమపిండి పావు కిలో చొప్పున, శనగపిండి 2 టేబుల్‌స్పూన్లు, నెయ్యి 3 చెంచాలు, వాము అర చెంచా, నువ్వులు 2 చెంచాలు, నూనె వేయించేందుకు సరిపడా, ఉప్పు రుచికి తగినంత, ఆమ్‌చూర్ పౌడర్ పావు చెంచా, అల్లం ముద్ద ముప్పావు చెంచా, పచ్చిమిర్చి తరుగు, మిరియాలపొడి అర చెంచా, చొప్పున తీసుకోవాలి.



**తయారీ :** మెంతికూరను శుభ్రంగా కడిగి నీళ్లు లేకుండా వడకట్టాలి. వెడల్పాటి పాత్రలో మైదా, గోధుమపిండి, శనగపిండి, నెయ్యి, వాము నువ్వులు, ఉప్పు, ఆమ్‌చూర్ పౌడర్, అలనం ముద్ద, పచ్చిమిర్చి తరుగు, మిరియాలపొడి వేసి కలపాలి. కడాయిలో మిగలిన నెయ్యి వేడిచేసి మెంతికూరను వేయించాలి. చల్లారాక.. దీన్ని కూడా జోడించి కొన్ని నీళ్లతో పిండి కలిపి.. గవ్వలు చేయొచ్చు. అది కష్టమనుంటే.. కొంచెం మందమైన చపాతీలు చేసి, చతురస్రం, త్రిభుజం.. =ఇలా ఇష్టమైన ఆకృతిలో ముక్కలుగా కట్ చేయొచ్చు. లేదా సన్నగా చీలికలుగా చేసి ఒక్కోదాన్నీ కింది నుంచి పైకి రోల్ చేసినా చూడసొంపుగా ఉంటాయి. ఇలా నచ్చినట్టు చేశాక.. కాగుతున్న నూనెలో వేయించుకుంటే.. నోరూరించే కారం గవ్వలు సిద్ధమైపోతాయి. □

# మెరిసే అందం కోసం..



అందానికీ, ఎంటర్‌టైన్మెంట్‌కీ హద్దులుండవు కదూ! అలా మనం అనుసరించే వారిలో కొరియన్లు ఒకరు. ఆ చిత్రాలకే కాదు.. వారి చర్మతత్వానికీ మన అమ్మాయిలు ఫిదా అవుతుంటారు. అంతటి నున్నటి, మెరిసే **చర్మం కావాలా..** వారి స్కిన్ కేర్ రొటీన్‌ను మీరూ అనుసరించేయండి.

డబుల్ క్లెన్సింగ్... మేకప్‌తో సంబంధం లేకుండా డబుల్ క్లెన్సింగ్‌కి ప్రాధాన్యమివ్వాలి. ముందు మిసెల్లర్ వాటర్ లేదా ఆయిల్ క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రపరచుకోవాలి. **లేదంటారా..** కొబ్బరి, ఆలివ్, బాదం నూనెల్లో నచ్చినదాన్ని తీసుకొని ముఖానికి పట్టించండి. మృదువుగా వృత్తాకారంలో ముఖమంతా రుద్దితే సరి. చర్మరంధ్రాల్లోని మురికి బయటికి రావడమే కాదు. మర్దనా జరిగి రక్తప్రసరణా మెరుగవుతుంది. తర్వాత నచ్చిన లిక్విడ్ సోప్‌తో ముఖాన్ని శుభ్రం చేస్తే సరి. టోనింగ్ తప్పని సరి.. ముఖం కడిగేటప్పుడు చర్మ రంధ్రాలు తెరుచుకుంటాయి. వాటిని తిరిగి మూయడంలో దీనిదే ప్రధాన పాత్ర. చర్మానికి తాజాదనంతో పాటు తేమనీ అందిస్తుంది. మీ అవసరాలకు తగ్గట్టు విటమిన్ సి, నియాసినమైడ్, గ్రీన్ టీ.. నచ్చిన రకాలను ఎంచుకోవచ్చు. గ్లాసీ లుక్ కావాలి అనుకుంటే సెరమైడ్స్ ఉన్నవి ఎంచుకోండి. 30 దాటితే కొల్లాజెన్‌ను పెంచేవి వాడితే మంచిది. □

# పిల్లలు సెలవుల్లో సరదాగా..



ముందు ఖాళీ బాటిళ్లను తీసుకోవాలి. క్రాఫ్ట్ స్టోర్‌లో దొరికే కలర్ ఇసుకను తీసుకొచ్చి వాటిల్లో వేయాలి. ఆ తర్వాత ఓ కర్రకు చెక్క లేదా గట్టిగా ఉండే ప్లాస్టిక్ రింగునొకదాన్ని కట్టి వేలాడదీయాలి. మరో పెద్ద రింగు మధ్యలో బాటిల్‌ను అడ్డంగా ఉంచండి. ఇప్పుడు ఆ కర్ర సాయంతో ముందుగా ఎవరైతే బాటిల్‌ను నిలువుగా నిలబెడతారో వాళ్లు గెలిచినట్టు! ఈ ఆట పిల్లల్లో ఏకాగ్రత, మెంటల్ బ్యాలెన్స్‌ను పెంచుతుంది. □

# నలుగురిలో ప్రత్యేకంగా..

ఆరునెలల్లో మనమేంటో తెలిసిపోతుంది. వ్యక్తిగత లేదా వృత్తి జీవితాల్లో నలుగురిలో ప్రత్యేకంగా ఉండాలని కోరుకోని అమ్మాయి ఉంటుందా! ఈ గుర్తింపు రావాలంటే ఈ సూత్రాలు పాటించాల్సిందే..

**ఆహార్యంతో:..** పుట్టుకతో వచ్చిన ఛాయ, రూపం.. వంటి వాటిని మార్చలేం. కానీ ఉన్నదాంట్లోనే ఉత్తమంగా కనిపించే అవకాశం మన చేతుల్లోనే ఉంది. అలాగని ఖరీదైన బ్రాండెడ్ దుస్తులు, వస్తువులు వేసుకోవాలనే కాదు. మనం ఏది ధరించినా అందులో మన వ్యక్తిత్వం ప్రస్ఫుటించాలి. హుందాతనాన్ని మరింత పెంచేలా ఉండాలి. ఎవరు ఎంత చెప్పినా సరే.. ఒక మనిషిని చూడగానే ఎదుటివారు మొదట గమనించేది మన **ఆహార్యాన్నే..** కాబట్టి దానిమీద శ్రద్ధపెట్టడం చాలా ముఖ్యం. నువ్వు నీలా ఉంటేనే.. కొందరు నలుగురు



మెప్పు పొందాలని.. లేని అలవాట్లు, పద్ధతులను అనుసరిస్తుంటారను. ఈ ధోరణి సరికాదు. ఎందుకంటే మనం ఎంత దాచిపెట్టినా మన వ్యక్తిత్వం ఎదుటి వారికి 6 నెలల్లోపే తెలిసి పోతుందట. దాన్ని ఎక్కువ రోజులు ఎవరి దగ్గరా దాచలేమనేది అందరికీ తెలిసిన సత్యమే. ముందు మనం మనలా, నిజాయితీగా ఉండాలి. మన నమ్మకాలను, విలువలను, వ్యక్తిత్వాన్ని కోల్పోకుండా ఉండాలి. అప్పుడే మనకు స్నేహితులు, బంధువులు ఎవరి వద్దయినా గౌరవం ఉంటుంది.

**వినటం నేర్చుకుంటే..** ఒక్కోసారి మన ఎదుటివారు చెప్పే విషయాలను శ్రద్ధపెట్టి వినం. అలాంటప్పుడు మనం తిరిగి సమాధానం చెప్పాల్సివస్తే ఏం చెప్పాం? అందుకే ఇతరులు చెప్పే విషయాల్ని శ్రద్ధగా విని, ఆలోచించి స్పందిస్తే వారిని మనం గౌరవించినట్లే. అప్పుడు వాళ్లూ మనల్ని తిరిగి గౌరవిస్తారు. అదే విధంగా మనం రకరకాల వ్యక్తులతో కలిసి పనిచేస్తుంటాం. ఒక్కొక్కరి ఆలోచన, అభిప్రాయాలు భిన్నంగా ఉంటాయి. తొందరపడి వాళ్లపైన మీరు ఇది అనే ముద్ర వేయకుండా చెప్పింది వినాలి. అది మన అర్థం చేసుకునే సామర్థ్యాన్ని పెంచటమే కాకుండా, వారితో మన అనుబంధాన్నీ బలపరుస్తుంది. దాంతో పాటు గౌరవాన్నీ ఇస్తుంది. □

# స్నేహ

ఆధ్యాత్మికం



మనిషి జీవితంలో అతిమధురమైనది స్నేహం. జీవితాంతం చెరిగిపోనిది స్నేహ బంధం. తల్లిదండ్రులతో, తోబుట్టువులతో, సంతానంతో, కట్టుకొన్న భార్యతో కూడా చెప్పుకోలేని కొన్ని విషయాలను ప్రాణ సమానులైన స్నేహితులతో పంచుకోడానికి సామాన్యంగా ఎవరూ వెనుకాడరు. అయితే విశ్వాస పాత్రుడూ, శ్రేయోభిలాషీ అయిన సుగుణవంతునితోనే చెలిమి చేయాలంటారు పెద్దలు. శ్రీరాముని బాధలలో పాలుపంచుకొని, సాయంచేసి, తరించారు ఆయన స్నేహితులైన గుహుడు, ఆంజనేయుడు, సుగ్రీవుడు. ప్రాణ స్నేహితునిగా, జీవిత సారథిగా, చెలికానిగా, గురువుగా అర్జునునికి తోడై నిలిచి శ్రీకృష్ణుడు అతనికి విజయాన్ని, శాశ్వత కీర్తిని కల్గించాడు. వారిది నర (అర్జునుడు) నారాయణ (శ్రీకృష్ణుడు) బంధం.

కర్ణ దుర్యోధనుల స్నేహం కూడా గాఢమైనదే. కానీ దుర్గుణ సంపన్నుడైన సుయోధనునితో స్నేహం చేసి, అధర్మం వైపున నిలిచినందు వలన కర్ణుని కీర్తి మసకబారింది. మైత్రీబంధ వినిశ్చితులైన మహనీయులు మనకు చాలా మంది పురాణేతిహాసాలలో కన్పిస్తారు. శ్రీకృష్ణ కుచేలుల మైత్రి జగతికే ఆదర్శమైంది.

"మిత్రే నివేదితే దుఃఖే/ దుఃఖినో జా యతే లఘుః / భారం భార వహస్యేన/ స్కంధయోః పరివర్తితే ". బరువులను మోసేటప్పుడు ఒకే భుజంపైననే కాక, మధ్య మధ్యలో ఆ బరువును రెండో భుజంపైకి మార్చుకొంటూ ఉంటే భారమనిపించనట్లు, మిత్రునికి బాధ చెప్పుకొంటే దుఃఖ భారం ఉపశమిస్తుందని పై సుభాషితం చెబుతుంది.

అంతేకాదు. " కరాని వ శరీరస్య , నేత్రయోరి వపక్ష్మణీ / అవిచార్య ప్రియం కుర్యాత్ తన్మిత్రం మిత్ర ఉచ్యతే " శరీరానికి చేతులలాగా, కళ్ళకు రెప్పల లాగా, స్వచ్ఛందంగా, వేరే ఆలోచనే లేకుండా సహాయపడే వాడు, మేలు చేసే వాడే స్నేహితుడనబడతాడు. అలాంటి సన్మిత్రుడు లభించినవాడు చాలా అదృష్టవంతుడు అదే స్నేహభాగ్యము.

- డా. గొల్లాపిన్ని సీతారామ శాస్త్రి

# మహిళలకు శక్తి నిచ్చే బాదం !

**ఇంటి బాధ్యతలన్నీ నెత్తి వేసుకుని అందరి గురించీ ఆలోచించే మహిళల్లో ఎక్కువమంది పోషకాహార లోపంతో** బాధపడుతు న్నారని చెబుతున్నారు పలు అధ్యయనాలు. అందుకే, రోజూ గుప్పెడు బాదం గింజల్ని తినమని సూచిస్తున్నారు. మరి దీని ప్రయోజనా లేంటో తెలుసుకుందామా !

- బాదం గింజల్లో విటమిన్ ఇ, మెగ్నీషియం, ప్రొటీన్, రైబోఫ్లేవిన్, జింక్ వంటి 15 రకాల పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యం ఉంచేందుకు దోహదపడతాయి. పోషకాల లేమిని తగ్గిస్తాయి. ఆరోగ్యకరమైన కొవ్వులతో పాటు యాంటీ ఏజింగ్ గుణాలూ బాదంలో ఎక్కువ. వీటిని తీసుకోవడం వల్ల చర్మం ముడతలు పడకుండా ఉంటుంది.
- ఇందులో ఎక్కువ దొరికే ప్రొటీన్ శక్తి నివ్వడంతో పాటు కండరాల సాంద్రతను పెంచుతుంది. అలానే ఇందులోని విటమిన్ బి2, విటమిన్ ఇ, మెగ్నీషియం, ఫాస్ఫరస్‌లు నరాల పనితీరుని పెంపొందిస్తాయి. అంతేకాకుండా బాదం తినడం వల్ల త్వరగా కడుపునిండినచ భావన కలిగి అతిగా తినే అలవాటు తగ్గుతుంది. ఎల్‌డిఎల్ కొలెస్ట్రాల్ తక్కువగా ఉండటం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.
- బాదం తినడం వల్ల రక్తంలో చక్కెరలు సమన్వయం అవుతాయి. ఇన్సులిన్ ఉత్పత్తి బాగుంటుంది. అలానే, ఇందులో అధిక మోతాదులో లభించే కాల్షియం ఎముకలు, దంతాలను దృఢంగా ఉంచుతుంది. కండరాల పనితీరుని మెరుగుపరుస్తుంది. శరీరంలో ఎర్రరక్త కణాల శాతాన్ని పెంచి రక్తహీనతను నివారించడంలో ఐరన్ పాత్ర ఎక్కువే. ఫలితంగా మహిళల్లో రక్తహీనత అదుపులోకి వస్తుంది. ఇది బాదం గింజల్లో పుష్కలంగా లభిస్తుంది. శరీరంలోని అన్ని అవయవాలకూ ఆక్సిజన్ సరఫరా సక్రమంగా ఉండేలా చూస్తుంది. మెటబాలిజాన్నీ, వ్యాధినిరోధక శక్తినీ పెంచుతుంది. □

## మహిళల టి20 వరల్డ్ కప్..
# క్వాలిఫయర్స్‌కు నేపాల్, థాయ్ అర్హత
### చివరి లీగ్ మ్యాచ్‌ల్లో ఎమిరేట్స్ ఓటమి

**న్యూఢిల్లీ:** మహిళల టీ20 వరల్డ్ కప్-2026 గ్లోబల్ క్వాలిఫయర్స్‌కు నేపాల్, థాయ్‌లాండ్ జట్లు ఆఖరి నిముషంలో అర్హత సాధించాయి. ఆసియా క్వాలిఫయర్స్‌లో అద్భుత ప్రదర్శన కనపర్చిన ఈ రెండు జట్లు వరల్డ్ కప్ బెర్త్ కోసం పోటీ పడేందుకు అర్హత సాధించాయి. తమ చివరి లీల్ మ్యాచ్‌ల్లో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌పై విజయాలు సాధించిన నేపాల్, థాయ్‌లాండ్ వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌కు అర్హత సాధించాయి. గ్లోబల్ క్వాలిఫయర్స్‌కు ఇప్పటికే స్కాట్లాండ్, బంగ్లాదేశ్ జట్లు అర్హత సాధించాయి. ఇక యూరప్, ఆఫ్రికా క్వాలిఫయర్స్ నుండి అర్హత సాధించే జట్లేవో తెలియాల్సి ఉంది. ఈరెండు టోర్నీల నుండి రెండు జట్లు వరల్డ్ కప్ క్వాలిఫయర్స్‌కు అర్హత సాధిస్తాయి. అనంతరం గ్లోబల్‌క్వాలిఫయర్స్‌లో ఆరు జట్లు పోటీ పడగా, అందులో నాలుగు జట్లు వరల్డ్ కప్‌కు అర్హత సాధిస్తాయి. కాగా2026 మహిళల టీ20 వరల్డ్ కప్ ఇంగ్లండ్ వేదికగా జరగనుంది. ఈ టోర్నీలో మొత్తం 12జట్లు రెండు గ్రూప్‌లుగా విడిపోయి పోటీ పడతాయి. ఆతిధ్య దేశ హోదాలో ఇంగ్లండ్‌తొలుత ఈ వరల్డ్‌కప్‌కు అర్హత సాధించగా, ఐసీసీ ర్యాంకింగ్స్ ఆధారంగా భారత్, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, శ్రీలంక దేశాల జట్లు ఈ మెగా టోర్నీకి నేరుగా అర్హత సాధించాయి. మిగిలిన నాలుగు బెర్త్‌లు గ్లోబల్ క్వాలిఫయర్స్ ద్వారా నిర్ణయం అవుతాయి. ఈ టోర్నీలో న్యూజిలాండ్ డిఫెండింగ్ ఛాంపియన్ హోదాలో బరిలోకి దిగనుంది.

# లాటిన్ అమెరికాతో ఛెత్రి శాశ్వత అగ్రిమెంట్
### తొలి భారత్ ఫుట్‌బాల్ ప్లేయర్‌గా రికార్డు



**న్యూఢిల్లీ:** లాటిన్ అమెరికన్ జట్టుతో భారత్ ఫుట్‌బాల్ క్రీడాకారుడు బిజయ్ ఛెత్రి శాశ్వత ఒప్పందం చేసుకున్నాడు. ఉరుగ్వే క్లబ్ కోలన్ ఎఫ్‌సితో పూర్తి సమయం ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా బిజయ్ ఛెత్రి దకిణ అమెరికా జట్టులో శాశ్వతంగా చేరిన మొదటి భారతీయ ఆటగాడిగా నిలిచాడు. మణిపూర్‌కు చెందిన ఛెత్రి, 2016లో షిల్లాంగ్ లాజోంగ్‌తో తన ఫుట్‌బాల్ కెరీర్‌ను ప్రారంభించాడు. 2018లో ఇండియన్ ఆరోస్‌తో సీనియర్‌గా అరంగేట్రం చేశాడు. అప్పటి నుండి అతను తనతొలి ఐఎస్ఎల్‌క్లబ్ అయిన చెన్నైయిన్ ఫుట్‌బాల్ క్లబ్‌లో చేరడానికి ముందు చెన్నై సిటీ, రియల్ కాశ్మీర్ మరియు శ్రీనిధి డెక్కన్ వంటి క్లబ్‌లకు ఆడాడు. అయితే, కోలన్‌లో ఛెత్రి గత సీజన్‌లో కేవలం 25 నిమిషాలు మాత్రమే ఆడాడు. ఉరుగ్వేలోని సెగుండా డివిజన్ ప్రొఫెషనల్ (రెండవ డివిజన్)లో పోటీ పడుతున్నాడు. 23 ఏళ్ల సెంటర్‌బ్యాక్ గతసీజన్‌లో చెన్నైయిన్ ఫుట్‌బాల్‌క్లబ్ తరపున పాల్గొంటున్నాడు. ఈసారి దాన్ని మరింతగా మెరుగుపరచుకోవాలనే ప్రయత్నంలో ఉన్నాడు.




### ఉమెన్ టెన్నిస్ అసోసియేషన్ ర్యాంకింగ్స్‌లో..
# అగ్రస్థానంలో సబలెంకా
### 2 నుండి 5వ ర్యాంక్‌కు పడిపోయిన స్వియాటెక్
### శ్రీవల్లికి 287, సహజకు 316 ర్యాంక్

**న్యూఢిల్లీ:** ఉమెన్ టెన్నిస్ అసోసియేషన్ (డబ్ల్యూటిఎ) ర్యాంకింగ్స్‌లో అరినా సబలెంకా అగ్రస్థానాన్ని ఆక్రమించింది. రోమ్‌లో రన్నరప్‌గా నిలిచిన తర్వాత అమెరికాకు చెందిన కోకో గాఫ్ తన కెరీర్‌లో 2వ ర్యాంకుకు తిరిగి చేరుకుంది. డబ్ల్యూటిఎ తాజాగా విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను నిలబెట్టుకునే ముందు ఇగా స్వియాటెక్ 5వ స్థానానికి పడిపోయింది. 23 ఏళ్ల స్వియాటెక్ ఈ నెల 25 నుండి జూన్ 8 వరకూ పారిస్‌లో జరగనునన రోలాండ్ గారోస్‌లో వరుసగా ఐదవ టైటిల్‌ను గెలుచుకోవాలని పట్టుదలతో ఉంది. అయితే మాజీ ప్రపంచ నంబర్ వన్ అయిన పోలిష్ క్రీడాకారిణి, 2024 ఎడిషన్ క్లే మేజర్‌లో విజయం సాధించినప్పటి నుండి స్వియాటెక్ ఇబ్బంది పడుతోంది. ఇటీవల ఆమె ఇటాలియన్ ఓపెన్‌లో 32వ రౌండ్‌లో అమెరికన్ డేనియల్ కాలిన్స్ చేతిలో ఓడిపోయింది. దీని ఫలితంగానే స్వియాటెక్ ర్యాంకింగ్స్‌లో 2 నుండి 5వ స్థానానికి పడిపోయింది. ఇక ఇటాలియన్ ఓపెన్‌ను సొంతం చేసుకున్న జాస్మిన్ పావోలిని 5వ స్థానం నుండి నాల్గవ స్థానానికి చేరుకోగా, గాఫ్ స్వదేశీయురాలుజెస్సికా పెగులా 4వ స్థానం నుండి 3వ స్థానానికి చేరుకుంది. అలాగే రోమ్‌లో జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో గాఫ్ చేతిలో ఓడిపోయిన రష్యన్ టీనేజర్ మిర్రా ఆండ్రీవా, ఆస్ట్రేలియన్ ఓపెన్ ఛాంపియన్ మాడిసన్ కీస్‌ను అధిగమించి ఆరో స్థానంలో నిలిచింది. ఇక భారత్ ప్లేయర్లకు సంబంధించి టాప్ 100లో ఎవరికీ స్థానం దొరకలేదు. ప్రార్థన తోంబరే నాలుగు స్థానాలు ఎగబాకి 148వ ర్యాంక్‌కు, అంకితా రైనా ఒక స్థానం ఎగబాకి 208వ ర్యాంక్, రుతుజా భోసలే 20 పాయింట్లు పడిపోయి 242వ స్థానానికి, ఆరు స్థానాలు పైకి ఎగబాకిన రియా భాటియా 258వ ర్యాంక్, భమిడిపాటి శ్రీవల్లి 282వ ర్యాంకుకు, ఏడు స్థానాలు ఎగబాకి 316వ ర్యాంక్‌తో యమలపల్లి సహజ, ఆరు స్థానాలు ఎగబాకిన వైదేహీ 355వ ర్యాంక్ లభించింది.

# హైదరాబాద్ విక్టరీతో ప్లే ఆఫ్స్ నుండి లక్నో ఔట్
### గుజరాత్,బెంగళూరు, పంజాబ్ కన్ఫర్మ్.. నాలుగో ప్లేస్‌కు ముంబయి, ఢిల్లీ మధ్య నేడు కీలక పోరు





**న్యూఢిల్లీ:** ఐపీఎల్ 2025, సీజన్ 18 ప్లేఆఫ్‌లకు సంబంధించిన లెక్కలు ముగింపు దశకు వస్తున్నాయి. ప్రస్తుతానికి గుజరాత్, బెంగళూరు, పంజాబ్ కింగ్స్ జట్లు మాత్రమే ప్లే ఆఫ్స్‌లో ఎంట్రీ ఇచ్చాయి. ఇక నాలుగో జట్టు గురించి మాత్రం మరో రోజు ఆగాల్సిందే. ఇందు కోసం రెండు జట్లు పోటీపడనున్నాయి. సన్‌రైజర్స్ హైదరాబాద్ చేతిలో ఓడిపోవడం ద్వారా, లక్నో సూపర్ జెయింట్స్ ప్లేఆఫ్స్ రేస్‌కు చేరుకునే ఆశలకు కూడా తెరపడింది. ఇక ఇప్పుడు ప్లేఆఫ్స్‌లో మిగిలిన స్థానం కోసం రెండు జట్లు ముంబై ఇండియన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ రేసులో మిగిలి ఉన్నాయి. ముంబై, ఢిల్లీ క్యాపిటల్స్ ప్లేఆఫ్ సమీకరణాన్ని చూస్తే పాయింట్ల పట్టికలో రెండు జట్ల స్థానాలు కీలకం కానున్నాయి. ముంబై ప్రస్తుతం పాయింట్ల పట్టికలో నాల్గవ స్థానంలో ఉంది. 12 మ్యాచ్‌ల తర్వాత ముంబై ఖాతాలో 14 పాయింట్లు ఉన్నాయి. ఢిల్లీ 12 మ్యాచ్‌లలో 13 పాయింట్లు సాధించి పట్టికలో 5వ స్థానంలో ఉంది. అంటే, గ్రూప్ దశలో రెండు జట్లకు చెరొక మ్యాచ్ మిగిలి ఉంది. దీంతో ఈ ఇరుజట్లలో ఒకరు ప్లేఆఫ్స్‌కు చేరుకోనున్నారు. ఇందుకు ఈ నెల 21 కీలకమైంది. ఈ రోజున ముంబై వర్సెస్ ఢిల్లీ ముఖాముఖిగా తలపడ్డాయి. అంటే, ఒకరి జట్టు గెలిస్తే, వారిలో ఒకరి ఓటమి ఖాయం. రెండు జట్లకు ఓడిపోవడం అంటే, ప్లే ఆఫ్స్ నుంచి బయటడడమే అని తెలుసు. ఈసారి రెండు జట్లు వాంఖడేలో ఒకదానికొకటి తలపడుతున్నాయి. కాబట్టి, ఇది ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రతీకార మ్యాచ్ అవుతుంది. ఎందుకంటే గత మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ తమ సొంత మైదానంలో ఢిల్లీ క్యాపిటల్స్‌ను ఓడించింది. ఢిల్లీ ప్రతీకారం తీర్చుకుంటే, ముంబై ఇండియన్స్ పురోగతి కథ ఇక్కడ ఆగిపోతుంది. ప్లేఆఫ్ సమీకరణం ప్రకారం ఢిల్లీ అయినా ముంబై అయినా, రెండూ తమ మిగిలిన రెండు మ్యాచ్‌లను గెలవాలి. ఇటువంటి పరిస్థితిలో, ఈ నె 21న ఈ ఇద్దరి మధ్య ఘర్షణ మరింత ముఖ్యమైనది అవుతుంది. ఒకరితో ఒకరు తలపడిన తర్వాత, రెండు జట్లు చివరి గ్రూప్ దశ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడవలసి ఉంటుంది. ఈ సీజన్‌లో ముంబై, ఢిల్లీ జట్లు తొలిసారి పంజాబ్ కింగ్స్ సవాలును ఎదుర్కోవడం ఇదే తొలిసారి. ముంబై, ఢిల్లీ రెండూ జైపూర్‌లో పంజాబ్ కింగ్స్‌తో తలపడవలసి ఉంది. జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియం రికార్డు ఢిల్లీకి అనుకూలంగా ఉంది. ముంబై కంటే ఇక్కడ ఎక్కువ మ్యాచ్‌లు ఆడడమే కాకుండా, ఎక్కువ విజయాలు కూడా సాధించింది. మునుపటి గణాంకాల ప్రకారం ప్రతిదీ అలాగే ఉంటే, ప్లేఆఫ్ రేసులో ముంబై ఇండియన్స్ ఢిల్లీ క్యాపిటల్స్ కంటే ముందుండటం కష్టమే అనిపిస్తుంది.

# టి 20లో యుఎఇ రికార్డు విజయం
### 2 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్ ఓటమి




**న్యూఢిల్లీ:** క్రికెట్‌లో పసికూన అయిన యూఏఈ రికార్డు విజయం సాధించింది. తమ చరిత్రలో తొలిసారి బంగ్లాదేశ్‌పై విజయం నమోదు చేసింది. టీ20 మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా జరిగిన రెండో మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో బంగ్లాదేశ్‌ను ఓడించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన బాంగ్లాదేశ్ నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్లు నష్టనికి 205 పరుగుల భారీ స్కోర్ చేసింది. అనంతరం బరిలోకి దిగిన యూఏఈ మరో బంతి మిగిలి ఉండగానే లక్ష్యాన్ని ఛేదించింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ టాపార్డర్ బ్యాటర్లు తంజిద్ హసన్ (59), లిటన్ దాస్ (40), నజ్ముల్ హసన్ షాంటో (27), తౌహిద్ హృదోయ్ (45), జాకిర్ అలీ (6 బంతుల్లో 18) రాణించడంతో భారీ స్కోర్ చేసింది. యూఏఈ బౌలర్లలో జవాదుల్లా 3 వికెట్లు, సాఘిర్ ఖాన్ 2 వికెట్లు తీశారు. తదుపరి భారీ లక్ష్య ఛేదనకు దిగిన యూఏఈని కెప్టెన్ మహమ్మద్ వసీం (42 బంతుల్లో 82) అద్భుత ఇన్నింగ్స్ ఆడి గెలిపించాడు. వసీం ఔటయ్యే సరికి యూఏఈ లక్ష్యానికి ఇంకా దూరంలో ఉన్నా, వచ్చిన బ్యాటర్లు వచ్చినట్లు తలో సిక్సరో, బౌండరీనో బాది జట్టు గెలుపునకు దోహదపడ్డారు. చివర్లో ధృవ్ పరాషార్ (11), హైదర్ అలీ (15 నాటౌట్) జాగ్రత్తగా ఆడి యూఏఈకి రికార్డు విజయాన్ని అందించారు. యూఏఈ 18.5 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. బంగ్లా బౌలర్లలో షోరీఫుల్, నహీద్ రాణా, రిషద్ హొసేన్ తలో రెండు వికెట్లు తీయగా, తన్వీన్ ఇస్లాం, తంజిమ్ హసన్ చెరో వికెట్ పడగొట్టారు. కాగా ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో యూఏఈ 1-1తో సమంగా నిలిచింది. ఈ సిరీస్ కోసం యూఏఈలో (షార్జా) పర్యటిస్తున్న బంగ్లాదేశ్ తొలి మ్యాచ్‌లో 27 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. నిర్ణయాత్మక మైన మూడో టీ20 ఈ నెల 21న షార్జాలో జరుగనుంది.

# భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 20:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్‌ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ సంస్థాగత మదుపర్ల విక్రయాలు సెంటిమెంట్‌ను దెబ్బతీశాయి. గరిష్ఠాల వద్ద లాభాల స్వీకరణ దీనికి తోడైంది. ఆరంభంలో లాభాల్లో కదలాడిన సూచీలు.. తర్వాత భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. సెన్సెక్స్ 800పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 24,700 దిగువకు చేరింది. నిఫ్టీ ఆటో సూచీ 2 శాతానికి పైగా నష్టపోగా, నిఫ్టీ బ్యాంక్, ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎఫ్ఎంసీజీ షేర్లు 1 శాతానికి పైగా నష్టపోయాయి. మిడ్‌క్యాప్ 100 సూచీ 1.62 శాతం, స్మాల్‌క్యాప్ సూచి 0.94 శాతం చొప్పున క్షీణించాయి. బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.3.50 లక్షలు కీణించి రూ.440.23 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 82,116.17 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 81,153.70 వద్ద కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 872.98 పాయింట్ల నష్టంతో 81,186.44 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 261.55 పాయింట్ల నష్టంతో 24,683.90 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.63గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టాటా స్టీల్, ఇన్ఫోసిస్, ఐటీసీ షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. ఎటర్నల్, మారుతీ సుజుకీ, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అమెరికా ప్రభుత్వ అప్పులపై ఆందోళన నేపథ్యంలో యూఎస్ క్రెడిట్ రేటింగ్‌ను మూడీస్ డౌన్‌గ్రేడ్ చేసింది. దీంతో అక్కడి 30 ఏళ్ల బాండ్ రాబడులు 2023 నవంబర్ తర్వాత గరిష్ఠ స్థాయి అయిన 5.03 శాతానికి చేరాయి. బాండ్ రాబడులు పెరగడంతో భారత్ వంటి వర్ధమాన దేశాల మార్కెట్లకు లిక్విడిటీ తగ్గొచ్చన్న భయాలతో మన మార్కెట్లు పడ్డాయి. గత కొన్ని రోజులుగా కొనుగోళ్లవైపు మొగ్గుచూపిన విదేశీ సంస్థా గత ఇన్వెస్టర్లు మే 19న అమ్మకాలకు దిగారు. రూ.526 కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత సైతం రూ.238 కోట్లు విలువైన షేర్లను విక్రయించారు. భారత్-పాక్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం అనంతరం స్టాక్ మార్కెట్ సూచీలు దూసుకెళ్లాయి. ఈ నేపథ్యంలో 4 శాతం మేర లాభపడ్డాయి. ఈ క్రమంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడం అమ్మకాల ఒత్తిడి కనిపించింది. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ బ్యాంక్, మారుతీ వంటి లార్జ్‌క్యాప్ స్టాక్స్‌లో అమ్మకాలు సూచీలపై ఒత్తిడి పెంచాయి. మళ్లీ కొవిడ్ కేసులు పెరుగుతుండడం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను ప్రభావితం చేసింది.



# భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై చర్చలు ముమ్మరం



**న్యూఢిల్లీ, మే 20:** భారత్, అమెరికాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బిటిఎ) మొదటి దశను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇరు దేశాలు చర్చలను ముమ్మరంచేశాయి. ఈ మేరకు కేంద్ర వాణిజ్య,పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వాణిజ్య మంత్రి హోవార్డ్ లుట్నిక్‌తో సమావేశమయ్యారు. మొదటి దశ ఒప్పందాన్ని త్వరగా పూర్తి చేసే దిశగా తమ మధ్య ఫలప్రదమైన చర్చలు జరిగాయని ఎక్స్ వేదికగా తెలిపారు. మంత్రుల స్థాయి సమావేశాల అనంతరం రెండు దేశాల ప్రధాన సంధానకర్తల మధ్య చర్చలు ఈనెల 22 వరకు నిర్వహించను న్నారు. ఈ ఏడాది సెప్టెంబరు అక్టోబరు నాటికి తొలిదశ ఒప్పం దాన్ని ఖరారు చేయాలనే లక్ష్యంతో ఉన్నారు. ఈచర్చల్లో ప్రధానంగా పరస్పర మార్కెట్ల వినియోగం.. స్థానికనిబంధనల అమలు, టారిఫ్ మినహా యింపులకు పరిమితులపై ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉంది. ఈ ఒప్పందంలో భారత్ కొన్ని కీలక రంగాల్లో సుంకాల నుంచి సడలింపు కోరుతోంది. ఇందులో టెక్స్‌టైల్స్, రత్నాలు, ఆభరణాలు, దుస్తులు, ప్లాస్టిక్స్, రసాయనాలు,రొయ్యలు, నూనె గింజలు, రసాయనాలు, ద్రాక్ష, అరటిపండ్లు వంటివి ఉన్నాయి. మరోవైపు అమెరికా కొన్ని పారిశ్రామిక వస్తువులు, ఆటోమొబైల్స్ (ముఖ్యంగా ఎలక్ట్రిక్ వాహనాలు), వైన్స్, పెట్రోకెమికల్ ఉత్పత్తులు, పాడి ఉత్పత్తులు రంగాల్లో సుంకాల సడలింపు కోరుతోంది. ఈఒప్పందం కోసం రెండు దేశాలు నిబంధనల్ని ఖరారుచేశాయి. ఇందులో సుంకాలు, వస్తువులు, సేవలు, సుంకేతర అడ్డంకులు,కస్టమ్స్ వంటి అంశాలు ఉన్నాయి. అమెరికా, భారత్‌పై విధించిన అదనపు 26 శాతం సుంకాలను జులై 9 వరకు తాత్కాలికంగా నిలిపివేసిన నేపథ్యంలో ఈ 90 రోజుల వ్యవధిని ఉపయోగించుకొని చర్చలను ముందుకు తీసుకెళ్లాలని ఇరుదేశాలు భావిస్తున్నాయి. ఇక 10 శాతం బేస్‌లైన్ సుంకం యథాతథంగా కొనసాగుతుంది. విస్తృతమైన వాణిజ్య లోటును తగ్గించేందుకు టారిఫ్ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ఏప్రిల్ 2న ప్రకటించిన విషయం తెలిసిందే.

# నిస్సాన్ ప్లాంట్ల మూసివేత వార్తలపై కంపెనీ క్లారిటీ!

**న్యూఢిల్లీ, మే 20:** దేశంలోని కొన్ని తయారీ ప్లాంట్లను మూసివేస్తారని వస్తున్న వార్తలను నిస్సాన్ మోటార్ ఇండియా అధికారికంగా తోసిపుచ్చింది. తమ కార్యకలాపాలు, డీలర్లు, భాగస్వాములు, వినియోగదారులకు సేవ చేసేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొంది. ఇండియాలో తమ సర్వీసులపట్ల ఉన్నట్లు కంపెనీ ఇటీవల ఒక ప్రకటనలో తెలిపింది. నిస్సాన్ కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా మెక్సికోలో ఫ్రాంటియర్, నవరా పికప్స్ ఉత్పత్తి ఏకీకృతం చేస్తున్నట్లు ప్రకటించడంతో ఈ పుకార్లు వెలువడ్డాయి. అయితే ఈ మార్పుల వల్ల భారత తయారీ ప్లాంట్లు ప్రభావితం కావని నిస్సాన్ స్పష్టం చేసింది. భారత దేశంలో తమ వ్యాపార వ్యూహం బలంగాఉందని, ఏ కర్మాగారంలో కార్య కలాపాలను నిలిపి వేసే అధికారిక ప్రణాళికలు లేవని వాటాదారులకు హామీ ఇచ్చింది. మార్చి 2025లో రెనాల్ట్ గ్రూప్ రెనాల్ట్ నిస్సాన్ ఆటోమోటివ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో 51శాతం వాటాను కొనుగోలు చేస్తుందని నిస్సాన్ ప్రకటించింది. ఈ చర్య రెనాల్ట్-నిస్సాన్ ప్రపంచ భాగస్వామ్యాన్ని కీలకం కానుందని కంపెనీ తెలిపింది. ఇది చెన్నై ఆధారిత ఉత్పత్తి రెనాల్ట్ పూర్తి నియంత్రణను తీసుకోవడానికి వీలు కల్పిస్తుంది. ఇదిలా ఉండగా, నిస్సాన్ భారతదేశ వ్యాపారం పూర్తిగా పనిచేస్తుందని, కస్టమర్ నిమగ్నత, డీలర్‌షిప్ విస్తరణపై నిరంతరం దృష్టిపెడతామని కంపెనీ స్పష్టం చేసింది.




# బంగ్లాదేశ్‌లో స్టార్‌లింక్ పాగా

**వాషింగ్టన్, మే 20:** ఎలాన్‌మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ యాజమాన్యంలోని శాటిలైట్ ఇంటర్నెట్ సర్వీస్ స్టార్ లింక్ బంగ్లాదేశ్‌లో అధికారికంగా సేవలు ప్రారంభించిట్లు ప్రకటించింది. ఇది దేశ డిజిటల్ కనెక్టివిటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో గణనీయమైన పురోగతిని సూచిస్తున్నట్లు నిపుణులు చెబుతున్నారు. సాంప్రదాయ బ్రాడ్‌బ్యాండ్, నెట్‌వర్క్ సమస్యలతో పోరాడుతున్న మారుమూల, వెనుకబడిన ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్‌ను అందించాలనే లక్ష్యంతో ఈ సర్వీసులు ప్రారంభిస్తున్నట్లు అధికారులు తెలిపారు. స్టార్ లింక్ విభిన్న యూజర్ అవసరాలను తీర్చడానికి బంగ్లాదేశ్‌లో వివిధ సబ్‌స్క్రిప్షన్ ప్యాకేజీలను ప్రవేశ పెట్టింది. స్టార్ లింక్ రెసిడెన్స్ ప్లాన్‌లో భాగంగా నెలకు 6వేల టాకా ధర రూ.4,200తో ప్రామాణిక గృహ వినియోగానికి ఇంటర్నెట్ అందిస్తున్నారు. రెసిడెన్సీ లైట్ ప్లాన్‌లో భాగం గా నెలకు 4,200 టాకా రూ.2,900 ధరతో నెట్ సేవలు అందిస్తున్నారు. వన్ టైమ్ సెటప్ ఫీజు కింద 47వేల టాకాలు రూ.32వేలు చెల్లించాల్సి ఉంటుంది. స్టార్ లింక్ డిష్, రౌటర్‌తో సహా పరికరాల ఖర్చులు ఇందులో కవర్ అవుతాయి.



# వాణిజ్యం

# మహదేవ్ బెట్టింగ్‌యాప్ కుంభకోణంపై 'ఇడి' దర్యాప్తు

**ముంబై, మే 20:** మహదేశ్ బెట్టింగ్‌యాప్ కుంభకోణంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా ఈజ్ మై ట్రిప్ సిఇఒ నిశాంత్ పిట్టిని విచారిస్తున్నట్లు తెలిపింది. అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలకు సంబంధించిన ఆర్థిక లావాదేవీల్లో పిట్టి ప్రమేయం ఉందని ఇడి అనుమానిస్తోంది. ఈ వ్యవహారంతో స్టాక్ మానిప్యులేషన్, మనీలాండరింగ్‌పై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. అసోసియేట్ ల్యాప్‌టాప్ నుంచి స్వాధీనం చేసుకున్న డిజిటల్ ఆధారాలు ద్వారా పిట్టిని అక్రమ బెట్టింగ్ ప్లాట్ ఫామ్ అయిన స్కై ఎక్స్ఛేంజ్‌కు ఏజెంట్‌గా గుర్తించినట్లు ఇడి వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా మహదేవ్ బెట్టింగ్‌యాప్ ఆపరేటర్లతో సంబంధం ఉన్న డొల్ల కంపెనీలకు ఈజ్ మై ట్రిప్ చెల్లింపులు చేసిందని దర్యాప్తు అధికారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ యేడాది ఏప్రిల్‌లో ఇడి పిట్టి నివాసంలో సోదాలు నిర్వహించి రూ.7 లక్షలు స్వాధీనం చేసుకుంది. స్టాక్ ధరలను తారు మారు చేయడం, చట్టవిరుద్ధమైన ఆర్థిక లావాదేవీలను సులభతరం చేయడం లక్ష్యంగా ఉన్న బిగ్ నెట్‌వర్క్‌లో భాగంగా ఈ లావాదేవీలు జరిగాయని అధికారులు భావిస్తున్నారు. నిషాంత్ పిట్టి ఈ ఆరోపణలను ఖండిస్తూ ఇడి సూచించిన వ్యక్తులు, కంపెనీల గురించి తనకు తెలియదని స్పష్టం చేశారు. 2017 నుంచి ఈజ్ మై ట్రిప్ ఏ సంస్థలకు చెల్లింపులు చేయలేదని, పారదర్శకత, చట్టబద్ధమైన కార్యకలాపాలకు తమ సంస్థ కట్టుబడి ఉందని ఆయన పేర్కొన్నారు. అధికారులకు పూర్తిగా సహకరిస్తున్నానని, అన్ని ఆర్థిక రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని తెలిపారు.




# ప్రొటీన్ ఈగవ్ షేర్లు భారీ పతనం

**ముంబై, మే 20:** ఇ-గవర్నెన్స్ సేవలు అందించే ప్రొటీన్ ఈగవ్ టెక్నాలజీ షేర్లు భారీగా పతనం అయ్యాయి. రెండు ట్రేడింగ్ సెషన్లలో ఈ స్టాక్ విలువ దాదాపు 30 శాతం మేర క్షీణించింది. సోమవారం ట్రేడింగ్ 20 శాతం మేర పతనం కాగా, మంగళవారంట్రేడింగ్ ఆరంభంలో 13 శాతం మేర నష్టాన్ని చవిచూసి తర్వాత కోలుకుంది. మధ్యాహ్నం 1.15 గంటల సమయానికి 8.76 శాతం నష్టంతో 1,043.00 వద్ద కొనసాగింది. కీలకమైన పాన్ 2.0 ప్రాజెక్టుకు ప్రొటీన్‌ఈగవ్ అర్హత సాధించకపోవడమే షేర్లు పతనానికి కారణం. పాన్‌కు కొనసాగింపుగా కేంద్ర ప్రభుత్వం పాన్ 2.0 ప్రాజెక్టును చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు సంబంధించిన డిజైన్, డెవలప్‌మెంట్, ఆపరేషన్స్, మెయింటెయినెన్స్ కోసం ఆదాయపు పన్ను శాఖ బిడ్డింగ్‌లు ఆహ్వానించగా, ప్రాజెక్టును చేజిక్కించుకోవడంలో ప్రొటీన్ ఈగవ్ విఫలమైంది. మేనేజ్డ్ సర్వీస్ ప్రొవైడర్‌గా వ్యవహరించేందుకు బిడ్డింగ్‌లో పాల్గొనగా తదుపరి రౌండ్‌కు అర్హత సాధించలేదంటూ ఐటీవిభాగం నుంచి తమకు కమ్యూనికేషన్ అందినట్లు ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో ప్రొటీన్‌ఈగవ్ తెలిపింది. ప్రస్తుతం కొనసాగుతున్న పాన్ ప్రక్రియపై పెద్దగా ప్రభావం ఉండబోదంటూ ఇన్వె స్టర్లకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేసింది. ఈ వ్యాఖ్యలేవీ మార్కెట్‌ను మెప్పించకపోవడంతో షేర్లు పతనం అవుతున్నాయి.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.